శ్రీశ్రీ సినిమా పాటలు
రూ॥180/-
పేజీలు:180

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

ఉద్యోగుల ఆందోళనలను పరిష్కరిస్తాం 07


నవంబర్ 30కల్లా నివేదిక సమర్పించాల్సిందే

ఆరావళిపై కమిటీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్

సంపుటి 09, సంచిక: 279 | మంగళవారం | 08-09-2026 | ఖమ్మం

Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar

పేజీలు: 12+8 | వెల రూ. 5.00



# తెలంగాణకు చీకటి రోజు

## స్పీకర్‌పై తాతా మధు దుర్భాషలాడడం నాలుగు కోట్ల ప్రజలకు జరిగిన అవమానం

- బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అసభ్యకరమైన భాషను ముక్తకంఠంతో ఖండించిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- తాతా మధును డిస్మిస్ చేయాలని శాసనమండలి చైర్మన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి
- కెసిఆర్ క్షమాపణ చెప్పాలని, మధుతో పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్
- స్పీకర్‌కు మద్దతు పలికిన బిజెపి, ఎంఐఎం

ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి అత్యంత హేయంగా మాట్లాడిన సంఘటన నాలుగు కోట్ల ప్రజలకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని, తెలంగాణకు ఇది ఒక చీకటి రోజుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తక్షణమే కెసిఆర్ క్షమాపణ చెప్పాలని, అసభ్యకర భాషను వాడిన తాతా ముధుతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. లేదంటే శాసనసభ ప్రాంగణంలో అసభ్యకరమైన భాషను వాడిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతామధును డిస్మిస్ చేయాలని శాసనమండలి చైర్మన్‌కు విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ ఘటన అనాలోచితంగా జరిగిన చర్య కాదని, ఒక పథకం ప్రకారమే జరిగిందని, కెసిఆర్ తమ ఎమ్మెల్యేలను ఉసిగొలిపి, పోలీసు వ్యవస్థపైన దాడి చేయించారని, స్పీకర్‌పైన అనుచిత, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయించారని సిఎం ఆరోపించారు. శాసనసభ ప్రాంగణంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపైన శాసనసభలో సోమవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల నుంచి లోక్‌సభ వరకు తాను అన్ని సభలను చూశానని, కానీ ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని, ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండబోదన్నారు. స్పీకర్ కుటుంబ సభ్యులను కూడా అవమానించారని మండిపడ్డారు. ఇది దళిత, గిరిజన తెలంగాణ సభ్య సమాజానికి జరిగిన అవమానంగా అభివర్ణించారు. ఎన్నికల్లో గెలిచేందుకు బిఆర్‌ఎస్ దళితులను ఒక ఆయుధంగా మార్చుకున్నదని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ చేస్తానని హామీనిచ్చిందని సిఎం గుర్తు చేశారు.దళిత ఉపముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారన్నారు. ఒక దళితున్ని ప్రధాన ప్రతిపక్షనేతగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే, పార్టీ ఫిరాయింపులను ప్రొత్సహించి, దళిత నాయకుడు భట్టి విక్రమార్కకు ప్రధానప్రతిపక్ష హోదాలేకుండా చేశారన్నారు. స్వాతంత్ర్య భారతంలో ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదని,ఇలాంటి వాటిని క్షమిస్తే తరువాయి 8లో

### అసెంబ్లీ స్పీకర్ కంటతడి



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కంటతడిపెట్టుకున్నారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండిస్తూ శాసన సభలో సోమవారం మంత్రి సీతక్క మాట్లాడుతూ స్పీకర్ తల్లిని అవమానించడం బాధాకరమన్నారు. ఈ సమయంలో స్పీకర్ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. మధు వ్యాఖ్యలు బాధాకరమని స్పీకర్ అన్నారు. శాసన సభ వాయిదా పడిన అనంతరం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. సభలో సీతక్క కన్నీరు పెట్టుకుంటే తనకు దుఃఖం ఆగలేదని, తాతా మధు వ్యాఖ్యలపై శాసనసభ తీర్మానం చేసి మండలికి పంపిస్తామని స్పీకర్ గడ్డం తెలిపారు.

### అనని మాటలు అన్నట్టుగా ఆపాదిస్తున్నారు : తాతా మధు 08



## బిఆర్‌ఎస్, బిజెపి నిరసనలతో అసెంబ్లీ ఎదుట ఉద్రిక్తం

- నల్ల టీ షర్టు ధరించి అసెంబ్లీకి ర్యాలీగా వచ్చిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- అడ్డుకున్న పోలీసులు
- కొనసాగిన అరెస్టుల పర్వం
- స్పీకర్‌ను అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన ఎమ్మెల్సీ తాతా మధు

**అడ్డుకునే అధికారం ఎవడిచ్చాడు..**

నల్ల టిషార్ట్‌లను ధరించి అసెంబ్లీ ప్రాంగణంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ తాతా మధు ‘తమను అడ్డుకునే అధికారం ఎవడిచ్చాడు.. స్పీకర్‌గా.. అంటూ స్పీకర్‌ను దుర్భాషలాడారు. పోలీసులపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభ ఎదుట సోమవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నల్ల టీషర్టు ధరించి అసెంబ్లీకి ర్యాలీగా చేరుకోగా, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలను డిమాండ్ చేస్తూ బిజెపి, బిజెవైఎం ఆధ్వర్యంలో ‘చలో అసెంబ్లీ’ కార్యక్రమం చేపట్టారు. ఈ రెండు పార్టీల ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఈ కొద్ది సేపు నాయకులు, పోలీసులకు మధ్య పోపులాటలు జరిగాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ పరిసరాలు ఉధృక్తంగా మారాయి. ఇరు పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తరువాయి 8లో

## అసెంబ్లీలో ‘దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్’

- పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో రూపకల్పన
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/ హైదరాబాద్



తెలంగాణ శాసనసభలో మరో కీలక అధ్యాయం ఆవిష్కృతమైంది. శాసనసభ, శాసనమండలి ఒకే భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో నూతనంగా నిర్మించిన ‘దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్’ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. శాసనసభ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం జరిగిన సెంట్రల్ హాల్ ప్రారంభోత్సవంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తరువాయి 8లో

## మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులపై దాడికి సిఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత

- రాష్ట్ర ప్రభుత్వం, సిఎం క్షమాపణ చెప్పేవరకు వదిలిపెట్టబోం
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు




ప్రజాపక్షం/హైదరాబాద్

మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులపైన జరిగిన అక్రమ దాడి, దాష్టికానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే బాధ్యత వహించాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు డిమాండ్ చేశారు. ఈ దారుణానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టబోమని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన అవమానం పట్ల సమాధానం చెప్పకుండా తమ ఎమ్మెల్సీ తాతా మధు అనని మాటలను ఆయనకు ఆపాదిస్తూ, పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా వారి చీరలను లాగడం, గొంతులు పట్టుకోవడం, జుట్టు తరువాయి 8లో

## ఆర్‌టిసి విలీన ప్రక్రియ కొనసాగుతోంది

- గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం కార్యాచరణకు వేగం
- శాసన మండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి అడిగిన ప్రశ్నకు మంత్రి పొన్నం సమాధానం





ప్రజాపక్షం/హైదరాబాద్

ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతోందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శాసన మండలి సమావేశాల్లో సోమవారం ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, తీన్మార్ మల్లన్న అడిగిన తరువాయి 8లో

రెక్కలు కట్టుకొని గగనతలానికి.. భద్రాద్రిలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ఎఎఐ సాంకేతిక పరిశీలన 03

## వారం రోజులు అసెంబ్లీ

- ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై చర్చ
- సభా వ్యవహారాల సలహా మండలి (బిఎసి) నిర్ణయం
- సమావేశాల పొడిగింపుపై మరోసారి భేటీ



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలను వారం రోజుల పాటు నిర్వహించాలని సభా వ్యవహారాల సలహా మండలి (బిఎసి) నిర్ణయించింది. సభలో విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై చర్చించాలని బిఎసి నిర్ణయం తీసుకుంది. బిఎసి సమావేశం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యతన సోమవారం ఆయన ఛాంబర్‌లో జరిగింది. సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బిజెపి పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం అహ్మద్ బిన్ బలాలా, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి పాల్గొన్నారు. సభ సమావేశాల పొడిగింపునకు సంబంధించి భవిష్యత్తులో మరోసారి బిఎసి భేటీ కావాలని తీర్మానించింది. ఇదిలా ఉండగా పలు కీలక అంశాలను సభలో చర్చించాలని బిజెపి పట్టుబట్టినట్లు సమాచారం. ముఖ్యంగా 22ఎపై సమగ్రంగా జ్యుడీషియల్ విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్ చేసింది. రాష్ట్రానికి సంబంధించిన మొత్తం 25 ప్రధాన అంశాలపై సభలో చర్చించాలని సమావేశంలో అధికార పక్షంపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.

## అక్టోబర్ 7వ తేదీ వరకు ‘సర్’ గడువు పొడిగింపు

కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ విడుదల

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్2026) ప్రక్రియకు సంబంధించిన కీలకమైన షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం పునరుద్ధరించింది. వివిధ వర్గాల విజ్ఞప్తులు, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణతో పాటు వాటి పరిష్కార గడువును పొడిగిస్తూ సవరించిన నూతన షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సిఇఒ) కార్యాలయం సోమవారం అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం, ఓటర్ల జాబితాపై దాఖలయ్యే అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించిన క్లెయిమ్‌లు స్వీకరణ గడువు భారీగా పెరిగింది. గతంలో ప్రకటించిన పాత షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు మాత్రమే అభ్యంతరాల స్వీకరణకు గడువు ఉంది. అయితే, ప్రస్తుత సవరణల అనంతరం ఈ దరఖాస్తుల స్వీకరణ కాలపరిమితిని అక్టోబర్ 7వ తేదీ వరకు పొడిగించారు. దీనివల్ల ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు చేర్పులకు పౌరులకు మరింత సమయం లభించనుంది. అదేవిధంగా దాఖలైన అభ్యంతరాలు, ఫిర్యాదులకు సంబంధించిన నోటీసుల జారీ, వాటి క్షేత్రస్థాయి విచారణ, పరిష్కారాల కాలపరిమితిలో కూడా ఎన్నికల సంఘం మార్పులు చేసింది. గతంలో ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ తరువాయి 8లో

## వ్యవసాయ సంక్షోభం తీవ్రతరం

- కేంద్ర ప్రభుత్వ విధానాలతో పెరుగుతున్న నిరుద్యోగం
- స్వాతంత్ర్య స్ఫూర్తికి భిన్నంగా మోదీ పాలన
- ఎఐటియుసి రాష్ట్ర మహాసభ ప్రతినిధుల సభలో అమర్ జీత్ కౌర్

ప్రజాపక్షం/కరీంనగర్




కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జీత్ కౌర్ ఆరోపించారు. దేశంలో రోజురోజు కూ వ్యవసాయ సంక్షోభం తీవ్రమవుతోందని, నిరుద్యోగం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐటియుసి రాష్ట్ర 4వ మహాసభల ప్రారంభ సూచిక గా ఏర్పాటు చేసిన ఎఐటియుసి జెండాను జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జీత్ కౌర్ తరువాయి 12లో

## యాదగిరిగుట్టలో నేటి నుంచి ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు

- ఏర్పాట్లు పూర్తి
- 9, 10 తేదీల్లో ప్రతినిధుల మహా సభ




సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉధృత పోరాటాలకు సమర శంఖారావం పూరించనున్న యువజన సంఘం

ప్రజాపక్షం/హైదరాబాద్ / యాదాద్రి

దేశభక్తి, లౌకిక ప్రజాతంత్ర విలువలను పెంపొందిస్తూ యువజన హక్కుల సాధనకు నిరంతరం పోరాడుతున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు ఈ నెల 8, 9, 10 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. యువజన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాబోయే తరువాయి 12లో

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

శాసనసభ సభాపతి స్థానాన్ని ఉద్దేశించి బిఆర్‌ఎస్ శాసనమండలి సభ్యులు తాతా మధు నోటి వెంట వచ్చిన నిందాపూర్వక వ్యాఖ్యలు అందరినీ విస్మయానికి గురి చేశాయి. అసెంబ్లీ వర్షాకాల సమావేశం ఆరంభం రోజున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు ముద్రించిన నల్ల టీషర్టులు ధరించిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ ప్రాంగణంలోకి అడుగు పెట్టేందుకు ప్రయత్నించారు. సభలో ప్లకార్డు ప్రదర్శనపై నిషేధమున్న నేపథ్యంలో నినాదాలున్న టీషర్టులపై అభ్యంతర పెడుతూ పోలీసులు వారిని బైటే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తోపులాట జరిగిన సమయంలో... పోలీసులపై ఎమ్మెల్సీ తాతా మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన నోటి నుంచి వెలువడిన 'నిన్ను ఆపమని చెప్పాడా స్పీకర్ గా..?'అంటూ ఏకవచనంతో కూడిన అనుచిత, అసభ్య వ్యాఖ్యల వీడియో క్లిప్పింగ్, సోషల్ మీడియా, మీడియాలో విస్తృతంగా వైరలైంది. ఎమ్మెల్సీ వ్యాఖ్యలు దిగ్భ్రాంతికి గురిచేశాయి.

భారత ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాడు లోక్‌సభ స్పీకర్ పదవి గురించి ప్రస్తావిస్తూ 'స్పీకర్ సభకు ప్రాతినిధ్యం వహిస్తారు. సభ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. కాబట్టి, స్పీకర్ సభ గౌరవానికి, స్వేచ్ఛకు కూడా ప్రతీకగా నిలుస్తారు' అని విశదీకరించారు. ఒక్క మాట లో చెప్పాలంటే కుటుంబానికి పెద్ద ఎలాగో, శాసనసభకు స్పీకర్ ఆ విధంగా ఉంటారు. అలాంటి స్పీకర్ వ్యవస్థ ప్రతిష్టను పరిరక్షించాల్సిన బాధ్యత పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క సభ్యుడిపై ఉంటుంది. గత దశాబ్దకాలంగా ప్రతిపక్ష పార్టీల నుంచి చట్టసభ సభ్యుల ఫిరాయింపులపై ఆయా సభాపతులు వ్యవహరించిన తీరుపై విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ, ప్రతిపక్షాలు ఆ అంశంపై సభాపతిపై విమర్శలు చేయటమో లేదా న్యాయస్థానాలను ఆశ్రయించటం, ఇతర అవకాశాలన్నీ వినియోగించుకోవటానికే పరిమితమయ్యాయి. కానీ, నేటి ఘటన ఆ హద్దులను, పరిమితులను చెరిపివేసింది. తొందరపాటో, లేదా ఆవేశమో కారణమేదైనప్పటికీ స్పీకర్‌పై ప్రయోగించిన భాష శాసనసభ గౌరవానికి భంగం కలిగించటమే అవుతుంది.

ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్ సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు. ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా పని చేసిన పలువురు ఉద్దండులు అధికార సభ్యులను ఉద్దేశించి కూడా కఠినంగా మాట్లాడేవారు. కానీ, ప్రసాద్ బాబు మాత్రం మృధుభాషి. శాసనసభ చర్చల సమయంలో ప్రధాన ప్రతిపక్షానికి అడిగినప్పుడల్లా మైక్, ఎక్కువ సమయం ఇవ్వటం పట్ల అప్పుడప్పుడు ట్రెజరీ బెంచ్ సభ్యుల నుంచే అసంతృప్తి స్వరాలు వినిపిస్తుంటాయి. అలాంటి స్పీకర్‌ను ఉద్దేశించి సభ వెలుపల ప్రతిపక్ష ఎమ్మెల్సీ అగౌరవంగా మాట్లాడడం అన్ని పక్షాల సభ్యులను ఆశ్చర్యం కలిగించింది. అందుకే శాసనసభ వెంటనే తీవ్రంగా స్పందించింది. అనంతరం సమావేశమైన శాసనసభలో సభ్యులంతా స్పీకర్ స్థానంపై అభ్యంతరకర వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించారు. ఆయన దళిత వర్గం నుంచి వచ్చినప్పటికీ, అంతకుమించి స్పీకర్ స్థానానికి జరిగిన అవమానంగానే సభకు హాజరైన సభ్యులు చూశారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ఘటనపై ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ క్షమాపణ చెప్పాలని, ఆ ఎమ్మెల్సీతో రాజీనామా చేయించాలని లేదంటే తక్షణమే ఆ సభ్యుడిని బర్తరఫ్ చేయాలని మండలి చైర్మన్‌ను కోరతామనే ప్రతిపాదన సభ ముందుంచారు. దీనికి సభలో బిజెపి, ఎంఐఎం పక్షాల నుంచి కూడా ఏకగ్రీవ మద్దతు వ్యక్తమైంది.

సభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆలోచించదగినవి. చట్టసభలో జరిగే చర్చల్లో వాడే భాష, ప్రజా వేదికలపై ప్రయోగిస్తున్న భాషపై సభల్లో చర్చ పెట్టి, స్వయం నియంత్రణ చేసే విధానాన్ని పెట్టుకోవాలనే మంచి సూచనను తెలంగాణ సమాజానికి, భారతదేశానికి ఒక మంచి సంకేతమివ్వాలని అనుకున్నామన్నారు.


ఇటీవల రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వాడుతున్న భాష స్థాయి దిగజారిపోతోంది. వీటికి ఆయా పార్టీల సోషల్ మీడియా బృందాలు అగ్నికి ఆజ్యం పోసేలా మరింత జుగుప్సాకర రీతిలో వ్యక్తిగత హననానికి పాల్పడే వ్యాఖ్యలు, మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలను ప్రచారంలో పెడుతున్నాయి. ఇటీవల శృతిమించి వైరి పార్టీలు ఒక నేతకు పిండ ప్రదానం చేసినట్లు, మరో నేత అర్ధనగ్నం చిత్రాన్ని ఊరేగించినట్లుగా వార్తలు వచ్చాయి. ఇవి తాత్కాలికంగా వారి పార్టీల నేతలకు, కార్యకర్తలకు సంబరం కలిగించవచ్చునేమో కానీ, మొత్తం రాజకీయ వ్యవస్థ గౌరవమే మంటగలుస్తున్న విషయాన్ని గ్రహించాలి. ఇప్పటికైనా మేలుకొని సరి చేసుకోవాల్సిన బాధ్యత రాజకీయ నాయకులు, మరీ ముఖ్యంగా చట్టసభ సభ్యుల భుజాలపైన ఉంది. ●



## కేరళంలో పిఎం–శ్రీ ని అమలు కానివ్వం

**కేరళంలో పిఎం – శ్రీ పథకాన్ని అమలు చేయబోనివ్వం. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేస్తే.. ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాకు అంగీకరించినట్లు అవుతుంది. పిఎం శ్రీ అంటే జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి)ని అమలు చేయడమే. అంటే ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రించే సిలబస్, కరిక్యులమ్‌ను అమలు చేయడం. దీనిని కేరళం ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోరు.** ●

– బినొయ్ విశ్వం, సిపిఐ కేరళం రాష్ట్ర కార్యదర్శి




## అక్షరాస్యతతో జీవన ప్రమాణాల పెంపు

అక్షరాస్యత ఒక ప్రధాన మౌలిక మానవ హక్కు. మన తలరాతను మనమే రాసుకోవడానికి అక్షర జ్ఞానం కావాలి. ప్రపంచ ప్రగతి రథానికి శక్తివంతమైన ఇంధనం విద్య మాత్రమే అని నెల్సన్ మండేలా అనడం మనకు గుర్తుంది. మనిషికి ధైర్యాన్ని, నైపుణ్య జ్ఞానాన్ని, అద్భుత గుణాన్ని, ఆకర్షణీయ వేతనాన్ని, సమాజంలో గౌరవాన్ని ఇవ్వగలిగేది, ఎవరూ దోచుకోలేని ఏకైక అదృశ్య నిధి అక్షరాస్యతతో కూడిన జ్ఞాన సంపదే. ఆలోచనాశక్తి, విశ్లేషణాత్మక యుక్తి, వ్యక్తిత్వ వికాస జ్యోతి అక్షరం నేర్పిన సుజ్ఞానమే. ప్రపంచ గుర్తింపును, ఎనలేని ఆత్మ విశ్వాసాన్ని నింపగలిగే సామర్థ్యం అక్షర జ్ఞానానికే ఉన్నది.


**అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం–2026 ఇతివృత్తం:** ప్రపంచాభివృద్ధిలో ప్రధాన అంశంగా అక్షర జ్ఞానం నిలుస్తున్నదని గుర్తించిన ఐరాస యునెస్కో 1967 నుంచి ప్రతి ఏట 08 సెప్టెంబర్ రోజున అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం (ఇంటర్నేషనల్ లిటరసీ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. అక్షరాస్యత పట్ల అవగాహన, అక్షరాస్యత అవసరం, అక్షరాస్యత అద్భుత ప్రయోజనాలను ప్రచారం చేయడానికి ఈ వేదికలు వినియోగపడుతున్నాయి. నాటి సాంప్రదాయ బోధనా పద్ధతుల నుంచి నేటి డిజిటల్ యుగపు సాంకేతికాభివృద్ధి బోధనల వరకు అనంత మార్పులు చోటుచేసుకున్నాయి. అక్షరాస్యత అంటే రాయగలగడం, చదువగలగవడం మాత్రమే కాదని, అక్షర జ్ఞానం అంటే స్వతంత్రంగా ఆలోచించగలగడం, మంచి చెడులను విశ్లేషించగలగడం, స్వయం నిర్ణయాలు తీసుకోగలగడం, సామాజిక మూఢ విశ్వాసాలను సరి చేసుకోగలగడం, వ్యక్తిగా ఎదగడం అని అర్థం చేసుకోవాలి.

**అక్షరాస్యతలో భారతం:** ప్రపంచవ్యాప్తంగా 739 మిలియన్ల యువత, వయోజనులు ఉన్నట్లు 2024 గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ అక్షరాస్యత రేటు 86 శాతంగా నమోదు అయ్యింది. ప్రతి పదిమందిలో నలుగురు పిల్లలు కనీసం రాయగలగడం లేదని, 272 మిలియన్ల పిల్లలు, కౌమార యువత బడులకు దూరంగా ఉన్నారనే కఠోర వాస్తవాలు మనసులను కలచి వేస్తున్నాయి. 2023–24 గణాంకాల ప్రకారం భారత్‌లో 80 శాతం వరకు అక్షరాస్యత రేటు నమోదు అయ్యింది. పాఠశాలలు నలుమూలలకు విస్తరించడం, మౌళిక సదుపాయాలు అందుబాటులోకి రావడం, ప్రజల్లో అవగాహన పెరగడం, మధ్యాహ్న భోజన పథకం అమలు, 14 ఏండ్ల వరకు ఉచిత నిర్బంధ విద్య చట్టం అమలు, ప్రభుత్వాలు నిధులను కేటాయించడం లాంటి అంశాలు అక్షరాస్యత రేటు పెరగడానికి ఉపయుక్తంగా ఉన్నాయి. నేడు పట్టణాలతో పోల్చితే గ్రామీణంలో అక్షరాస్యత రేటు తక్కువగా ఉండడం విచారకరం. పట్టణాల్లో పాఠశాలల అందుబాటు, చక్రాల వసతులు, సాంకేతిక మౌళిక వనరులు, ఆర్థికంగా బలపడిన కుటుంబాలు, సుశిక్షితులైన టీచర్స్ ఉండడంతో అక్షరాస్యత రేటు అధికంగా నమోదు అవుతున్నది.

నేడు సంప్రదాయ అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యతను కూడా నేర్పాల్సిన సమయం ఆసన్నం అయ్యింది, ఇదో సవాలుగా నిలువనుంది. భాషా అంతరాలను తగ్గించడం, సామాన్యప్రజను అక్షర జ్ఞానంలో శక్తివంతులుగా చేయడం, టెక్నాలజీని మనకు అనుకూలంగా మార్చుకోవడం, సామాజిక ఏకీకరణకు ప్రాధాన్యం ఇవ్వడం, అవగాహన పెంచడం, ఉద్యోగ ఉపాధులను కల్పించడం, సృజనకు పెద్ద పీట వేయడం, ఆవిష్కరణలకు పదును పెట్టడం, గ్రామీణులను జనజీవన స్రవంతిలోకి ఆహ్వానించడం లాంటివి అక్షర జ్ఞానంతో మాత్రమే సుసాధ్యం అవుతాయని తెలుసుకొని, మన వంతు బాధ్యతను నిర్వహిద్దాం.

**(08 సెప్టెంబర్ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం)**

# 'ఆత్మనిర్భర్' ఎవరి కోసం?



ఎం.ఎ. బేబీ
సిపిఐ(ఎం)ప్రధాన కార్యదర్శి

బకాయిలు ఏకంగా రూ.22,006.57 కోట్లు. పరిష్కారం కోసం చెల్లించాల్సిన మొత్తం కేవలం రూ.6.25 కోట్లు. అంటే వంద రూపాయల అప్పుకు మూడు పైసల చెల్లింపు మాత్రమే. ఎస్సెల్ గ్రూప్, 'జీ' సంస్థల వ్యవస్థాపకుడు సుభాష్ చంద్రకు సంబంధించిన రుణ పరిష్కారంపై 2026 ఆగస్టు 25న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదించిన ప్రణాళిక ఈ సంఖ్యలతోనే ఒక తీవ్రమైన ప్రశ్నను ముందుకు తెస్తోంది. ప్రస్తుతానికి ఈ ప్రణాళికను తాత్కాలికంగా నిలిపివేసినప్పటికీ, దేశంలో పెద్ద కార్పొరేట్ రుణగ్రహీతలకు దివాలా చట్టం నిజంగా బాధ్యతను నిర్ధారించే సాధనమా, లేక అప్పుల భారాన్ని ప్రజలపైకి మళ్లించే మార్గమా? అనే ప్రశ్న మాత్రం ప్రజాస్వామిక వాదులందరినీ వేధిస్తున్నది. సుభాష్ చంద్ర కేసులో చూపిన పరిష్కారంలో దాదాపు 99.97 శాతం 'హెయిర్ కట్' ఏర్పడింది. అంటే రుణదాతలు తమ క్లెయిమ్‌లో దాదాపు మొత్తం వదులుకోవాల్సి వచ్చింది. ఈ రుణదాతల్లో సాధారణ ప్రజల పొదుపులు, ప్రభుత్వరంగ ఆర్థిక సంస్థల నిధులతో పనిచేసే సంస్థలు ఉన్నాయి. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్‌కు ఉన్న రూ.1,322 కోట్ల క్లెయిమ్ చివరకు రూ.38 లక్షలకు తగ్గింది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి సంస్థలు కూడా ఈ పరిష్కార ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. ఒక వ్యక్తి లేదా ఒక కంపెనీ గురించి కాదు... పెద్ద మొత్తంలో అప్పులు తీసుకు న్న కార్పొరేట్ సంస్థలు విఫలమైనప్పుడు దాని ఖర్చును చివరికి ఎవరు భరిస్తారన్నదే అసలు ప్రశ్న. సుభాష్ చంద్ర సంపద 2017–18లో రూ.40,000–46,000 కోట్ల మధ్య ఉందని అంచనా. దివాలా ప్రక్రియ ప్రారంభమయ్యే సమయానికి అది రూ.31.79 కోట్లకు తగ్గింది. ఆస్తుల విలువలో ఇంతటి భారీ వ్యత్యాసం ఎలా ఏర్పడిందన్న దానిపై పూర్తి ఆస్తివారీ లెక్కలు ప్రజల ముందుకు రావాల్సిన అవసరం ఉంది. రుణదాతల్లో 80.81శాతం మంది ఆమోదించడంతో పరిష్కార ప్రణాళికకు మార్గం సుగమమైంది. కొన్ని ప్రధాన రుణదాతలు వ్యతిరేకించినప్పటికీ అది ఆమోదం పొందింది. 2016లో అమల్లోకి వచ్చిన దివాలా, రుణ పరిష్కా ర చట్టం (ఐబిసి) వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి ప్రమోటర్లు కంపెనీల వైఫల్యానికి బాధ్యత వహించేలా చేయడం. అయితే పెద్ద సంస్థల రుణ పరిష్కారాల్లో భారీ 'హెయిర్ కట్లు' సర్వ సాధారణమైతే, చట్టం అసలు లక్ష్యంపై ప్రశ్నలు రావడం సహజం. ఒక పెద్ద రుణగ్రహీతకు వేల కోట్ల అప్పు మాఫీ అవుతుంటే, చిన్న రుణగ్రహీత మాత్రం కొన్ని వేల రూపాయల అప్పు కోసం ఆస్తి కోల్పోయే పరిస్థితిని ఎదుర్కోవడం వ్యవస్థలోని అసమానతను స్పష్టంగా చూపుతుంది.

**పన్ను రాయితీలు ఎవరికి?**

కార్పొరేట్ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలపై కూడా ఇదే ప్రశ్న వర్తిస్తుంది. 2019లో ప్రాథమిక కార్పొరేట్ పన్ను రేటును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. కొత్త తయారీ సంస్థలకు 15 శాతం రేటును నిర్ణయించారు. దీనివల్ల తొలి ఏడాదిలోనే ప్రభుత్వ ఆదాయానికి రూ.1.45 లక్షల కోట్ల మేర నష్టం వాటిల్లుతుందని అంచనాలు ఉన్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్‌ఇ) 500 కంపెనీల వాస్తవ పన్ను రేటు 30 శాతానికి పైగా ఉండగా, 2023–24 నాటికి అది 21.2 శాతానికి పడిపోయింది. ఐదేళ్లలో కంపెనీలకు రూ.3.14 లక్షల కోట్ల మేర ప్రయోజనం లభించింది. పన్ను మినహాయింపులు, ప్రభుత్వానికి రాకుండా పోయిన ఆదాయాన్ని కలిపితే పదేళ్లలో ఈ మొత్తం రూ.8.22 లక్షల కోట్లకు చేరుతుంది. కానీ, ఈ భారీ ప్రోత్సాహకాలతో తయారీ రంగం ఆశించిన స్థాయిలో విస్తరించిందా? స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో తయారీ రంగం వాటా 2010లో సుమారు 17 శాతం ఉండగా, 2023 నాటికి దాదాపు 13 శాతానికి తగ్గిందని వ్యాసం చెబుతోంది. కంపెనీలు అదనంగా వచ్చిన నిధులను అప్పుల చెల్లింపులు, షేర్ల బైబ్యాక్లు, డివిడెండ్ల రూపంలో ఉపయోగించుకున్నాయని రచయిత అభిప్రాయపడుతున్నారు. కాగా, ప్రభుత్వ ఆదాయంలో ఏర్పడే లోటును పరోక్ష పన్నుల ద్వారా భర్తీ చేయాల్సి రావణం ఇందులోని మరో కోణం. అందులో జిఎస్‌టి ప్రధానమైనది. పన్ను భారాన్ని భరించే సామర్థ్యం తక్కువగా ఉన్న ప్రజలపై పరోక్ష పన్నుల భారం ఎక్కువగా పడుతుందన్న విమర్శకు ఈ పరిణామాలు బలం చేకూరుస్తాయి. ఖనిజ వనరుల విషయంలోనూ కేంద్ర–రాష్ట్ర సంబంధాలపై ఇదే చర్చ మొదలవుతోంది. 2024 జులైలో తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఖనిజ హక్కులపై పన్ను విధించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం మైన్స్ అండ్ మినరల్స్ చట్టంలో 'సెక్షన్ 9 డి' ద్వారా రాష్ట్రాల అధికారాన్ని పరిమితం చేసింది. అదే సమయంలో 'ఖనిజాలు ఉన్న భూమి' పరిధిని విస్తరించడం ద్వారా ఆదివాసీ ప్రాంతాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఏర్పడింది. పునరావాసం, పరిహారం వంటి అంశాలను పక్కనపెట్టి సహజ వనరుల వినియోగాన్ని వేగవంతం చేయడం అభివృద్ధి విధానమా, లేక వనరుల బదలాయింపా అన్న ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. టాటా స్టీల్, వేదాంత వంటి సంస్థలకు సంబంధించిన రూ.1.52లక్షల కోట్ల ఖనిజ బకాయిలను వెనక్కి వర్తించే నిబంధనతో రద్దు చేశారని విజిల్ బ్లోయర్లు ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఈ ఆరోపణలపై పారదర్శకమైన వివరణ అవసరం. ఎందుకంటే జార్ఖండ్, ఒడిశా వంటి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో ఖనిజ ఆదాయానికి కీలక స్థానం ఉంది.

ఇలావుంటే, బ్యాంకుల రుణాల విషయంలో అసమానత పలు కేసుల్లో మరింత స్పష్టంగా కనిపిస్తోంది. గత పన్నెండేళ్లలో పెద్ద వ్యాపార సంస్థలకు సంబంధించిన రూ.9.95లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు రద్దు చేశాయన్నది తెలిసిన విషయమే. సమాచార హక్కు చట్టం కింద వచ్చిన సమాధానం ప్రకారం, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న రుణగ్రహీతలకు రద్దు చేసిన రుణాల్లో 74 శాతం తిరిగి రాబట్టగా, పెద్ద రుణగ్రహీతల నుంచి కేవలం 15 శాతం మాత్రమే రాబట్టింది. ఈ వ్యత్యాసం కేవలం ఆర్థిక గణాంకం కాదు. ఇది వ్యవస్థలో అధికార సంబంధాలను ప్రతిబింబిస్తుంది. చిన్న రైతు లేదా చిరు వ్యాపారి రుణం చెల్లించలేకపోతే రికవరీ ఏజెంట్లు, రెవెన్యూ అధికారులు అతని తలుపు తడతారు. పెద్ద కార్పొరేట్ రుణగ్రహీత విషయంలో మాత్రం న్యాయపరమైన పునర్వ్యవస్థీకరణ, దివాలా పరిష్కారం, 'హెయిర్ కట్' వంటి ప్రక్రియలు అందుబాటులో ఉంటాయి. 2024 నవంబరులో నాగపూర్ రైతు రవీంద్ర అలోన్ తన ట్రాక్టర్‌ను ఫైనాన్స్ సంస్థ స్వాధీనం చేసుకున్న కొద్ది గంటలకే ఆత్మహత్య చేసుకున్నాడన్న చేదు నిజాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించాలి. ఈ ఏడాది జూన్ మాసంలో, నాందేడ్‌కు చెందిన గుణాజీ పవార్ అప్పుల బాధతో విషం తీసుకున్న ఘటనను మరచిపోకూడదు. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం 2024లో రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు 10,546గా నమోదయ్యాయి. ఒకవైపు రూ.22,000 కోట్ల రుణం రూ.6.25కోట్లకు పరిష్కారమవుతుంది. మరోవైపు కొన్ని వేల రూపాయల అప్పు కూడా ఒక రైతు జీవితాన్ని సంక్షోభంలోకి నెడుతుంది. ఈ రెండు వాస్తవాలను ఒకే ఆర్థిక వ్యవస్థలో ఎలా సమర్థించాలి? ఐబిసికి సంస్కరణలు అవసరమా? పెద్ద రుణ ఎగవేతదారులకు మరింత కఠినమైన బాధ్యతను నిర్ధారించాలా? చిన్న రుణగ్రహీతలకు రక్షణ కల్పించాలా? అనే చర్చ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి.



**ఆత్మనిర్భరత అంటే ప్రజలపై భారం మోపడం కాదు. ప్రజా సంపదను కాపాడటం, బాధ్యతను నిర్ధారించడం, చిన్న రుణగ్రహీతను రక్షించడం, పెద్ద రుణ ఎగవేతదారుడికి జవాబుదారీతనం విధించడం, ఉపాధిని సృష్టించడం, సహజ వనరులపై ప్రజా హక్కును కాపాడటం. ఆ ప్రమాణాలతోనే ఏ ఆర్థిక విధానాన్నయినా అంచనా వేయాలి.**

గ్రామీణ ఉపాధి విషయంలో కూడా విధాన ప్రాధాన్యతలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ స్థానంలో వచ్చిన విబిజి రామ్‌జి చట్టం వచ్చిన నేపథ్యంలో, ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్య 2025 జులైలో 1.42 కోట్ల నుంచి 2026 జులైలో 68.9 లక్షలకు పడిపోయింది. వ్యవసాయ విరామ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే విధానం వల్లే ఈ తగ్గుదల ఏర్పడుతోందనేది బహిరంగ రహస్యం. అదే సమయంలో కార్పొరేట్ రంగానికి భారీ ప్రోత్సాహక పథకాలు కొనసాగుతున్నాయి. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలకు రూ.1.97 లక్షల కోట్లు, ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలకు రూ.1.07 లక్షల కోట్లు, సెమీకండక్టర్ మిషన్‌కు రూ.1.27లక్షల కోట్లు, మొబైల్ ఫోన్ తయారీకి రూ.62,500 కోట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం కేటాయింపును రూ.40,000 కోట్లకు పెంచారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద కోటి ఇంటర్న్‌షిప్‌ల లక్ష్యాన్ని నిర్దేశించగా, 2026 జనవరి నాటికి పూర్తయినవి కేవలం 3,417మాత్రమే. యువత, నిరుద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వ ప్రదర్శిస్తున్న ఉదాశీన వైఖరికి ఇది నిదర్శనం. పెట్టుబడులకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ఆర్థిక విధానంలో అసాధారణం కాదు. సమస్య వాటి ఫలితాలను కొలిచే విధానంలో ఉంది. ఎన్ని రూపాయల సబ్సిడీ ఇచ్చారు అన్నదానికంటే, దానికి ప్రతిగా ఎన్ని శాశ్వత ఉద్యోగాలు వచ్చాయి? ఎంత ఉత్పత్తి పెరిగింది? ఎంత పన్ను ఆదాయం వచ్చింది? ఎంత సాంకేతిక సామర్థ్యం ఏర్పడింది? అనే ప్రశ్నలకు సమాధానాలు కావాలి.

ఇదే సమయంలో విద్యార్థులు, యువతలో అసంతృప్తి పెరుగుతోన్న విషయాన్ని గమనించాలి. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలను ప్రస్తావించుకోవాలి. ఈ ఏడాది ఆగస్టు 15న ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని 'దిమాగినక్సల్' అనే పదాన్ని ఉపయోగించారు. ఆ వర్గాలను గుర్తించి ఒంటరిచేయాలన్న ఉద్దేశంతోనే ప్రధాని ఈ పిలుపు నిచ్చారనడంలో అనుమానం లేదు. తర్వాత ఆర్గనైజర్‌లో వచ్చిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావించాలి. తుపాకులు పట్టుకోకుండా ప్రముఖ చరిత్రకారులు, మేధావులు వంటి గుర్తింపులతో పనిచేసేవారిని కూడా ఈ వర్గంలో చేర్చారన్న వాస్తవాన్ని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ ఆర్థిక విధానాల ను ప్రశ్నించే మేధావులు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, పౌర సమాజ సంస్థలకు స్థానం ఉండాలి. ప్రభుత్వానికి వ్యతిరేకమైన అభిప్రాయాన్ని 'శత్రుత్వం'గా నిర్వచించడం ప్రజాస్వామ్యచర్చ పరిధిని కుదించే ప్రమాదం కలిగిస్తుంది.

ఈ మొత్తం పరిణామాలను కలిపి చూస్తే, కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు, పెద్ద రుణాలకు భారీ హెయిర్ కట్లు, ఖనిజ బకాయిల రద్దు, పెట్టుబడులకు ప్రోత్సాహకాలు ఒకవైపు, గ్రామీణ ఉపాధి తగ్గుదల, చిన్న రుణగ్రహీతలపై ఒత్తిడి, పరోక్ష పన్నుల భారం మరోవైపు కేంద్ర ప్రభుత్వ విధానాలను స్పష్టం చేస్తున్నాయి. వీటిని 'ఆత్మనిర్భర్ భారత్'గా పిలవడంలో అర్థం లేదు. ప్రజల పొదుపులు, ప్రభుత్వ ఆదాయం, సహజ వనరులను ప్రైవేటుసంపదగా మార్చే ప్రక్రియగానే తాజా పరిణామాలను చూడాల్సి ఉంటుంది. లాభాలు ప్రైవేటుకు, నష్టాలు సమాజానికి అనే విధానం చివరికి అసమానతను మరింత పెంచుతుంది. ప్రతిపక్ష పార్టీలు, మేధావులు, యువత విసురుతున్న ఈ ప్రశ్నలు, చేస్తున్న వాదనలతో ఏకీభవించాలా, విభేదించాలా అన్నది వేరే విషయం. కానీ, ప్రజాధనంతో నడిచే బ్యాంకులు వేల కోట్ల రూపాయల రుణాలను వదులుకుంటే, దాని తుది భారం ఎవరు మోస్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనేది వాస్తవం. పన్ను రాయితీలతో కంపెనీలకు లభించే ప్రయోజనాలకు ప్రతిగా దేశానికి ఎంత ఉపాధి, ఉత్పత్తి, పెట్టుబడి లభించిందో లెక్క చెప్పాలి. సహజ వనరుల వినియోగం ద్వారా రాష్ట్రాలకు, స్థానిక ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూరిందో వెల్లడించాలి. అప్పు తీసుకున్న చిన్న రైతుకు ఒక న్యాయం, వేల కోట్ల అప్పు తీసుకున్న కార్పొరేట్ సంస్థకు మరో న్యాయం ఉంటే, ఆర్థిక వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. దివాలా చట్టం రుణగ్రహీతను కాపాడటానికా, రుణదాతను కాపాడటానికా, లేక ప్రజా ప్రయోజనాన్ని కాపాడటానికా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. ఆత్మనిర్భరత అంటే ప్రజలపై భారం మోపడం కాదు. ప్రజా సంపదను కాపాడటం, బాధ్యతను నిర్ధారించడం, చిన్న రుణగ్రహీతను రక్షించడం, పెద్ద రుణ ఎగవేతదారుడికి జవాబుదారీతనం విధించడం, ఉపాధిని సృష్టించడం, సహజ వనరులపై ప్రజా హక్కును కాపాడటం. ఆ ప్రమాణాలతోనే ఏ ఆర్థిక విధానాన్నయినా అంచనా వేయాలి.

*(ఐపిఎ సర్వీసెస్)*

# వేగం సరే.. స్పష్టత సంగతేంటి!

దేశ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక కీలక దశ కనిపిస్తోంది. ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పార్టీలు చర్యలు చేపడుతున్నాయి. ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో న్యాయస్థానాలు స్పందిస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య ఒక ప్రశ్న కీలకంగా నిలుస్తోంది. అధికార పరిధిలో తీసుకున్న నిర్ణయానికి కారణం ఎంత స్పష్టంగా ఉంది? ప్రక్రియ ఎంత పారదర్శకంగా సాగింది? తెలంగాణలో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన పరిణామం ఈ ప్రశ్నను మరింత ముందుకు తెచ్చింది. కాంగ్రెస్ నాయకత్వం దీనిని పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన నిర్ణయంగా వివరించింది. ఆమె మాత్రం తనపై తీసుకున్న నిర్ణయం, దాని ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎవరి వాదన సరైందో తేల్చడం కంటే, అధికారిక నిర్ణయాలకు స్పష్టమైన కారణం, నిబంధనలకు అనుగుణమైన ప్రక్రియ, సందేహాలకు సరైన వివరణ ఉండటమే ప్రజాస్వామ్య విశ్వసనీయతకు ముఖ్యమైన ప్రమాణం. అధికారానికి నిర్ణయం తీసుకునే పరిధి ఉంటుంది. దానిపై ప్రశ్నలు రావడం కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో సహజ భాగమే. కారణాలను స్పష్టంగా వివరించగలిగినప్పుడే నిర్ణయంపై ప్రజా విశ్వాసం మరింత బలపడుతుంది.

**ఓటు ఎవరిది?.. తుది మాట ఎవరిది?**

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై కొనసాగుతున్న చర్చ కూడా బాధ్యత, పారదర్శకత అవసరాన్ని గుర్తుచేస్తోంది. ఎన్నికల జాబితాను శుద్ధి చేయడం, అర్హులైన పౌరులను చేర్చడం, చట్టప్రకారం అనర్హులైన పేర్లను తొలగించడం, ఎన్నికల నిర్వహణలో భాగమే. ఎన్నికల సంఘం ఈ ప్రక్రియ ఉద్దేశాన్ని అర్హులైన ఓటరుకు అవకాశం కల్పించడం, జాబితాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంగా వివరిస్తోంది. అయితే పేరు నమోదు, తొలగింపు, అభ్యంతరం, సవరణ వంటి అంశాల్లో స్పష్టమైన విధానాలు, సులభమైన పరిష్కార మార్గాలు ఉండటం ప్రజల విశ్వాసానికి అత్యంత అవసరం. నియోజకవర్గాల పునర్విభజనపై దేశవ్యాప్తంగా రాజకీయ, రాజ్యాంగ చర్చ కొనసాగుతోంది. జనాభా, ప్రాతినిధ్యం, రాష్ట్రాల ప్రయోజనాలు, సమాఖ్య సమతుల్యత వంటి అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చర్చ కేవలం సీట్ల సంఖ్య గురించే కాదు. భారత సమాఖ్య వ్యవస్థలో భవిష్యత్ రాజకీయ ప్రాతినిధ్యం ఏ సూత్రాలపై నిర్మితమవుతుంది అన్న విస్తృత ప్రశ్న కూడా ఇందులో ఉంది. ఓటరుకు తన హక్కుపై నమ్మకం కలిగించే ప్రక్రియ మాత్రం స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలి.

**యువత రోడ్డెక్కింది.. వ్యవస్థ కదిలిందా?**

యువత రోడ్డెక్కిందా అన్నదానికంటే, యువతకు వ్యవస్థపై నమ్మకం ఎందుకు తగ్గుతోంది అన్నదే అసలు ప్రశ్న. విద్య, నియామకాలు, ఉపాధి వంటి కీలక రంగాల్లో పారదర్శకతపై సందేహాలు వ్యక్తమైనప్పుడు ప్రజా అసంతృప్తి నిరసన రూపం దాల్చే అవకాశం ఉంటుంది. జులై 20 నుంచి 25 వరకు జరిగిన విద్యార్థుల ఆందోళనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ప్రత్యేక పరిస్థితుల్లో రద్దు చేస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని 142వ అధికరణం కింద ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ పోలీసుల దరఖాస్తులో పేర్కొన్న 2,873 మందికి సంబంధించిన ఒక ఎఫ్ఐఆర్‌పై చట్టప్రకారం ముందుకు వెళ్లేందుకు అవకాశం ఇచ్చింది. ఈ నిర్ణయం ప్రత్యేక పరిస్థితుల ఆధారంగానే తీసుకున్నదని, సాధారణ పూర్వనిదర్శనంగా పరిగణించరాదని కోర్టు స్పష్టం చేసింది. అసలు ప్రశ్న న్యాయస్థానం జోక్యం చేసుకుందా అన్నది కాదు. ఇలాంటి పరిస్థితి తలెత్తేంతవరకు వ్యవస్థ ఎందుకు వేచి చూడాల్సి వచ్చింది అన్నదే. నిర్ణయాలకు ముందే స్పష్టత, ప్రక్రియలో పారదర్శకత, ఫిర్యాదులకు నమ్మదగిన పరిష్కారం, తప్పిదం నిర్ధారితమైతే చట్టప్రకారం బాధ్యత వహించే వ్యవస్థ ఉంటే ప్రజా విశ్వాసం బలపడుతుంది. న్యాయపరమైన జోక్యం ఒక సందర్భానికి పరిష్కారం చూపవచ్చు. కానీ అదే పరిస్థితి మళ్లీ తలెత్తకుండా విశ్వాసాన్ని ముందుగానే నిర్మించడమే సమర్థ పాలనకు అసలు అర్థం.

**కారణం స్పష్టమైతే.. విశ్వాసం బలపడుతుంది**

ఒక రాష్ట్రంలోని రాజకీయ నిర్ణయం నుంచి ఓటర్ల జాబితాల సవరణ వరకు, నియోజకవర్గాల పునర్విభజన నుంచి యువత ఆందోళనల వరకు కనిపించే పరిణామాలను విడివిడిగా చూడటం కంటే వాటి వెనుక ఉన్న ప్రజాస్వామ్య బాధ్యతను చూడాలి. అధికార పరిధిలో నిర్ణయం తీసుకోవడం సహజమే. కానీ దానికి కారణం స్పష్టంగా ఉందా? ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా సాగిందా? అవసరమైన చోట ప్రభావితుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారా? అభ్యంతరాలకు పరిష్కారం చూపే మార్గం అందుబాటులో ఉందా? అన్నదే ప్రజాస్వామ్య నాణ్యతను నిర్ణయిస్తుంది. కీలక నిర్ణయాలకు స్పష్టమైన కారణం, పారదర్శకమైన ప్రక్రియ, సమర్థవంతమైన పరిష్కార మార్గం, తప్పిదం నిర్ధారితమైతే చట్టప్రకారం బాధ్యత అవసరం. భిన్నాభిప్రాయాలు సహజమే. వాటిని వినడం, పరిశీలించడం, అవసరమైతే సరిదిద్దడం ద్వారా వ్యవస్థపై నమ్మకం మరింత బలపడుతుంది. అధికారం నిర్ణయం తీసుకోగలదు. ప్రజాస్వామ్యం మాత్రం దాని వెనుక ఉన్న కారణాన్ని, అనుసరించిన ప్రక్రియను, కనిపించే ఫలితాలను ప్రశ్నిస్తుంది. ప్రజలు కోరేది ఒక్కటే.. నిర్ణయం ఏదైనా కావచ్చు. కానీ కారణం స్పష్టంగా ఉండాలి, ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి, సందేహాలకు సరైన వివరణ ఉండాలి.

ఫిరోజ్ ఖాన్, 9640466464

# తొలిరోజే ఆందోళనలు, నిరసనలు


అసెంబ్లీ ప్రాంగణంలో నిరసనలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆందోళనలు నిరసనలతో శాసనసభ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభం అయ్యాయి. బిజెపి ఎమ్మెల్యేల నిరసనలతో శాసనసభలో గందరగోళ పరిస్థితి నెల కొంది. నిషేధిత భూముల 22ఎ అంశంపై చర్చ చేపట్టాలని బిజెపి సభ్యులు సభను అడ్డుకున్నారు. ప్లకార్డులతో స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని బైఠాయించిన బిజెపి ఎమ్మెల్యేలు భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. బిజెపి ఎమ్మెల్యేలు సభకు సహకరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదే పదే విజ్ఞప్తి చేశారు. బిఎసిలో నిర్ణయం తీసుకొని 22ఎపై చర్చి ద్దామని స్పీకర్ వారికి తెలిపారు. అయినప్పటికీ బిజెపి ఎమ్మెల్యేలు తమ నిరసనకు కొనసాగించారు. నిరసనపై మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సిపిఐ శాసనసభ పక్షనేత కూనం నేని సాంబశివ రావు, ఎంఐఎం సభ్యులు జాఫర్ హుస్సేన్ మేరాజ్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చిద్దామని, 22ఎ అంశంపై కూడా చర్చించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినందున బిజెపి సభ్యులు ప్రశ్నోత్తరాలకు సహ కరించాలని సూచించారు. 22ఎ అంశంపై బిఎసిలో చర్చించి, నిర్ణయం తీసుకుందామని, ప్రశ్నోత్తరాలకు సహకరించాలని స్పీకర్ కోరారు. అయిన బిజెపి సభ్యులు పోడియం వద్ద బైటాయించి, నిరసన కొనసాగిం చారు. దీంతో స్పీకర్ 15 నిమిషాల పాటు టీ విరామం ఇస్తూ సమావేశాన్ని వాయిదా వేశారు. తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు సోమ వారం ఉద యం 10.06 గంటలకు వాడీవేడీ రాజకీయ వాతావరణం మధ్య ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభానికి ముందు జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి ఆరు చరణాలను సభ్యులందరూ ఆలపించారు. అనంతరం సమావేశాలు మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. శాసనసభలో ప్లకార్డులు, నిరసన పత్రాలు ప్రద ర్శించడాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఎవరైనా ప్లకార్డులు తీసుకు వస్తే వాటిని వెంటనే మార్షల్స్‌కు అప్పగించాలని ఆదేశించారు. సభ గౌర వాన్ని కాపాడేందుకు సభ్యులందరూ సహకరించాలని కోరారు. అయితే ప్రశ్నోత్తరాలు ప్రారంభమైన వెంటనే బిజెపి ఎమ్మెల్యేలు తమ స్థానాల నుంచి లేచి 22ఎ నిషేధిత భూముల అంశంపై వెంటనే చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై వాయిదా తీర్మానం ఇచ్చిన ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ బాబు, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి సభలో నిరసన వ్యక్తం చేశారు. ప్రజల భూములు, ఇండ్లను 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడంతో వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

**చర్చకు సిద్ధమే : మంత్రి శ్రీధర్ బాబు**

బిజెపి సభ్యుల ఆందోళనపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందిస్తూ 22ఎ అంశంపై ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బిజెపి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని నియమావళి ప్రకారం పరిశీలిస్తామని, బిఎసి సమావేశంలో ఈ అంశాన్ని తొలి ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలి పారు. అవసరమైతే స్వల్పకాలిక చర్చ నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని బిజెపి సభ్యులకు ఆయన చెప్పారు. సభ సజావుగా సాగేం దుకు సహకరించాలని బిజెపి సభ్యులను కోరారు. అయినప్పటికీ బిజెపి సభ్యులు నిరసన కొనసాగించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పలు మార్లు విజ్ఞప్తి చేసినా పోడియం వద్దే బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో ప్లకార్డులను వెంటనే మార్షల్స్‌కు అప్పగించాలని స్పీకర్ ఆదేశిం చారు. బిఎసిలో నిర్ణయం తీసుకున్న తర్వాతే 22ఎ అంశంపై సభలో చర్చ జరుగుతుందని మరోసారి స్పష్టం చేశారు.

**బిజెపి సభ్యులపై కోమటిరెడ్డి విమర్శలు**

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏ అంశంపైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉందని, అయితే బిజెపి ప్రతి అంశంలో రాజకీయమే కనిపిస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజె క్టులో భారీ అవినీతి జరిగిందని, దానిపై సిబిఐ విచారణ కోరుతూ ఏడాది క్రితమే లేఖ రాసినా కేంద్రం స్పందించలేదన్నారు. బిఆర్ఎస్‌తో లోపాయి కారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బిజెపి నాయకులు అడ్డుపడుతు న్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా అడ్డుపడుతు న్నారని ఆరోపించారు. కాళేశ్వరం వ్యవహారంపై సిబిఐ విచారణ ఎందుకు జరగడం లేదో బిజెపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ● అసెంబ్లీ మీడియా పాయింట్

### బిఆర్ఎస్, బిజెపిది చీకటి ఒప్పందం



● అసెంబ్లీని అడ్డుకునేందుకే నల్లచొక్కాలతో వచ్చారు: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

ప్రజాపక్షం/హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలను బిఆర్ఎస్, బిజెపి సభ్యులు కావాలనే అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, ఆది శ్రీనివాస్, విజయరమణారావు, రాందాదర్ నాయక్, మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉందని, 22 ఎ, భూ భారతి, ధరణి, ఆర్ఆర్ఆర్ తదితర అంశాలపై చర్చించేందుకు అవకాశం ఇస్తున్నా ప్రతిపక్షాలు సభను అడ్డు కుంటున్నాయని పేర్కొన్నారు. పోలీసులపై బిఆర్ఎస్ నేతలు దాడి చేసి దురుసుగా ప్రవర్తించారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దమ్ము, ధైర్యం ఉంటే కెసిఆర్ సహా బిఆర్ఎస్ నేతలు సభకు వచ్చి చర్చించాలని సవాల్ చేశారు.

**తాతా మధు వ్యాఖ్యలపై కెసిఆర్ క్షమాపణలు చెప్పాలి**

● ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు సభ్యత లేని భాషను స్పీకర్ పట్ల వాడారని ఎమ్మెల్సీ, విప్ అద్దంకి దయాకర్ అన్నారు. కెసిఆర్.. ఇదేనా మీరు, మీ నాయకులకు నేర్పించింది అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ దళిత సమాజంపై గౌరవం ఉంటే కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు బేష రతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్‌కు అసలు నాయకుడే లేదని, ఆ పార్టీ బూతు రాష్ట్ర సమితి అని విమర్శించారు. ఇంట్లో కూర్చొని కెసిఆర్ కుట్రలు పన్నుతున్నారని మండిప డ్డారు. ఎమ్మెల్సీ తాతా మధుపై శాసనమండలి చైర్మన్ చర్యలు తీసుకోవా లని ఆయన కోరారు.

**ఎమ్మెల్సీని సభ నుంచి సస్పెండ్ చేయాలి**

● ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



స్పీకర్‌ను దూషించిన ఎమ్మెల్సీ తాతా మధును సభ నుంచి సస్పెండ్ చేయాలని విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నర్సింగ్ రావు డిమాండ్ చేశారు. తక్షణమే ఆయనపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయా లని కోరారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలకు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేదంటే కెసిఆర్ కావాలనే ఇలా మాట్లా డించారని అనుకోవాల్సి వస్తుందన్నారు. మొన్న కెసిఆర్ సమావేశం పెట్టి నేర్పించింది ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన అసభ్య పదజాలం వారి నేతలు వారసత్వంగా కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తాతా మధు క్షమాపణ చెప్పకపోతే జరిగే పరిణామాలకు కెసిఆర్, కెటిఆర్ బాధ్యత వహించాలని వెంకట్ పేర్కొన్నారు.

**ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో ఎలా పెడతారు?**

● ఎమ్మెల్యే పాయల్ శంకర్



వ్యక్తిగత ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో ఎలా పెడతారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ ధరణిలో లక్షల ఎకరాలు మాయమయ్యాయని వాటిపై చర్యలు తీసుకోకపోగా, వేల ఎకరాలకుపైగా భూములను 22ఎ నిషేధిత జాబితాలో పెట్టడమేమిటని ప్రశ్నించారు. దీంతో 50 లక్షల మందికిపైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడం దురదృష్టకరమన్నారు.

అనంతరం ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ 22ఎ జాబితాలోని ఉన్న భూములను తొలగించాలని కోరారు. 22ఎపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫీజురీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని పేర్కొన్నారు.

**అసెంబ్లీలో బూతుల పర్వం**

● బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

అసెంబ్లీలో బూతుల పర్వం నడుస్తున్నదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే అసెంబ్లీలో మైకులు కట్ చేస్తు న్నారని మండిపడ్డారు. తమ చుట్టూ మార్షల్స్‌ను ఎందుకు పెడుతున్నారో అర్థం కావడంలేదన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిం చాలని స్పీకర్‌ను కోరుతామన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఎక్కువ సమయం మాట్లాడానికి అవకాశం ఇవ్వాలన్నారు. రైతులకు తొమ్మిది గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం నీళ్లు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. యూరియా కొరత ఎందుకు వచ్చిందో చెప్పాలన్నారు. భూములు కొందరు నాయకుల జేబులో వేసుకో వడానికే కోటి ఎకరాలను 22ఎ జాబితాలో పెట్టారని ఆరోపించారు. ప్రభుత్వ రెవెన్యూ ఎందుకు పెంచలేకపోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నేరాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు.



## స్పీకర్‌పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు.. వీడియో ఫుటేజ్‌లను పరిశీలించిన సిఎం


● మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్ : అసెంబ్లీ గేటు వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడం, ఇదే సమయంలో అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలోని అందుబాటులో ఉన్న మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసరంగా తన ఛాంబర్‌లో భేటీ అయ్యారు. ఆందోళ నల సమయంలో స్పీకర్‌ను, పోలీసు యంత్రాంగాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడిన వీడియో ఫుటేజ్‌ను సిఎం స్వయంగా పరిశీలించి, అధికారు లను ఆరా తీశారు. అసెంబ్లీ గేట్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిర సన, జరిగిన సంఘటనలపై పోలీసు ఉన్నతాధికారులతో సిఎం సమావేశం నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత పట్ల అహంకారపూరితంగా వ్యవహరిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు ఇందుకు బాధ్యులైన బిఆర్ఎస్ సభ్యులం దరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్‌సి ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని కోరారు. సిఎంతో భేటీ అనంతరం దళిత ఎమ్మెల్యేలు మాట్లా డుతూ బిఆర్ఎస్‌కు దళితులంటే ఆదినుంచీ చిన్నచూపేనని తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. దళిత స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని, సభ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తాతా మధు చేసిన వ్యాఖ్యల వీడియోను సిఎం కార్యాలయం విడుదల చేసింది. ఇదిలా ఉండగా, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు పైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు.

## సింగరేణి 'మారుపేర్ల' సమస్యకు మానవీయ పరిష్కారం!

● కమిటీ సిఫార్సుల ఆధారంగా నిర్ణయం..

● 128 మంది కార్మికుల సమస్యపై శాసనమండలిలో భట్టి విక్రమార్క వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్: సింగరేణి కాలరీస్‌లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 'మారుపేర్ల' సమస్యకు మానవీయ కోణం లో పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోం దని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలి పారు. ఈ సమస్యపై ఇప్పటికే ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందని, కమిటీ సమ ర్పించే నివేదిక, సిఫార్సుల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. శాస నమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. సింగరేణిలో కొనసాగుతున్న ఈ సమస్య ఇటీవల ఏర్పడింది కాదని, 1997 నుంచి ఉన్న పాత సమ స్యగా భట్టి విక్రమార్క వివరించారు. అధికారిక రికార్డుల్లో ఒకరి పేరు ఉండగా, వారి స్థానంలో మరొకరు విధులు నిర్వ హించే పరిస్థితులు గతంలో ఉన్నాయని తెలిపారు. చట్టప్రకారం ఒకరి పేరుతో మరొకరు ఉద్యోగం చేయడం నేర పూరితమైన అంశమే అయినప్పటికీ, కార్మికుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గతంలో సింగరేణి యాజమాన్యం మాన వీయ కోణంలో సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించిం దన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వ్యవహారంలో అప్పట్లో 45 మంది అధికారులతో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలి పారు. దీంతో ప్రస్తుతం అధికారులు ఈ సమస్య పరిష్కారానికి ముందుకు రావడానికి చట్టపరమైన చిక్కులపై ఆందోళన చెందుతున్నారని చెప్పారు. సింగరేణిలో ప్రస్తుతం దాదాపు 90 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, మారు పేర్ల సమస్యను ఎదుర్కొంటున్న వారు కేవలం 128 మంది మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంఖ్యాపరంగా ఇది పెద్ద సమస్య కాకపోయినా, నిబంధనలు, చట్టపరమైన అంశాలతో ముడిపడి ఉండటంతో పరి ష్కారం విషయంలో జాగ్రత్తగా వ్యవహరిం చాల్సి వస్తోందన్నారు.ఒకవైపు భవిష్యత్తులో నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి చర్యలు ఎదురవుతాయన్న అధికారుల భయం, మరోవైపు సమస్యను పరిష్కరించాలంటూ స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న విజ్ఞప్తులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుం దని భట్టి విక్రమార్క తెలిపారు. ఏళ్ల తరబడి సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఏ ఒక్క అధి కారిపైనా భారం పడకుండా కమిటీ ద్వారా సమగ్రంగా పరిశీ లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కమిటీ నివేదిక అందిన వెంటనే 128 మంది కార్మికులకు సంబంధించిన మారుపేర్ల సమస్యపై తగిన నిర్ణయం తీసుకుని శాశ్వత పరి ష్కారం చూపే దిశగా చర్యలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## మైనారిటీ సంక్షేమానికి రూ.2,893 కోట్లు

● విద్య, సామాజిక- ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట

● శాసనమండలిలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మైనారిటీ వర్గాల విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మైనారిటీ సంక్షే మ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు. మైనారిటీ సంక్షేమ పథ కాల అమలును మరింత బలోపేతం చేసేందుకు బడ్జెట్ కేటాయింపులను గణనీయంగా పెంచా మని చెప్పారు. మైనారిటీ సంక్షేమానికి సంబంధిం చిన నిధుల కేటాయింపు, విడుదల, వ్యయంపై శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ సంక్షేమానికి రూ.2, 256 కోట్లు కేటాయించగా.. రూ.2,122.74 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. విడుద లైన నిధుల్లో రూ.961.54 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.2,844 కోట్లు కేటాయించగా.. రూ.2,317. 65 కోట్లు విడుదలయ్యాయని, ఇప్పటివరకు రూ.1,010.63 కోట్లు వ్యయం చేసినట్లు వెల్లడిం చారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి మైనా రిటీ సంక్షేమ పథకాల కోసం రూ.2,893.26 కోట్లను కేటాయించినట్లు అజారుద్దీన్ తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే మైనారిటీ సంక్షేమానికి పథకాల పరంగా అత్యధిక బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొ న్నారు. పెంచిన నిధులతో విద్య, సామాజిక భద్రత, ఆర్థిక సాధికారత, ఇతర సంక్షేమ కార్యక్ర మాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభాలో మైనారిటీలు 14.27 శాతం ఉన్నారని మంత్రి తెలిపారు. అయితే కేవలం జనాభా శాతాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని మైనా రిటీ సంక్షేమ నిధులను కేటాయించడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో అందుబాటులో ఉన్న నిధులు, మైనారిటీ వర్గాల అవసరాలు, సంక్షేమ పథకాల అమలు, వాటి పరిధి తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని పథకం వారీగా నిధులు కేటాయిస్తున్నామని వివ రించారు. మైనారిటీలకు మెరుగైన విద్యా అవకా శాలు కల్పించడంతో పాటు సామాజిక భద్రత, ఆర్థిక సాధికారతను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. కేటాయించిన నిధు లను సమర్థవంతంగా వినియోగిస్తూ మైనారిటీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని శాసనమండలిలో అజారుద్దీన్ హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లలో పేదలకు న్యాయం చేయాలి

● గుండ్లసింగారం గుడిసె బాధితులను ఆదుకోవాలి

● శాసనమండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్



ప్రజాపక్షం/హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథ కంలో అర్హులైన పేదలందరికీ న్యాయం జరి గేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. హన్మకొండలోని గుండ్ల సింగారంలో ఎన్నోఏం డ్లుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదల ఇండ్లను అర్ధరాత్రి కూల్చివేయడం దారుణమని అన్నారు. గుండ్ల సింగారం గుడిసె బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. శాసన మండలిలో సోమవారం ప్రశ్నోత్తరాల సంద ర్భంగా సభ్యులు అఇడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదల ఇళ్ల సమస్యలను ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఇళ్ల మంజూరు జాబితాలో చోటు దక్కని కుటుంబాలను మరో సారి పరిశీలించి, వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణా నికి సంబంధించి స్థలం, మంజూరు, నిర్మాణ వ్యయాలు, బిల్లుల చెల్లింపుల్లో పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బంది లను ప్రభుత్వం పరిష్కరించాలని సత్యం సూచించారు. ఇల్లు మంజూరైన తర్వాత నిర్మాణం చేపట్టే ఆర్థిక స్థోమత లేని కుటుంబా లకు ప్రభుత్వ సహకారం మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం ఇళ్ల మంజూరుకే పరిమితం కాకుండా, పేద కుటుంబాలకు నిజమైన గృహ భద్రత కల్పించే కార్యక్రమంగా అమలు కావాలని ఆయన కోరారు. లబ్ధిదారుల ఎంపికలో పారద ర్శకత పాటించాలని, రాజకీయ జోక్యానికి తావులేకుండా అర్హత ఆధారంగా ఇళ్లు మంజూరు చేయాలని సూచిం చారు. ఇళ్ల నిర్మాణానికి సంబం ధించిన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల నిర్మా ణాలు మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొం దించాలని సత్యం డిమాండ చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇంది రమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యంగా ఉండాలని, అర్హత ఉన్న ఒక్క కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని ఆయన సూచించారు.

## రెక్కలు కట్టుకొని గగనతలానికి..

● భద్రాద్రిలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ఎఎఐ సాంకేతిక పరిశీలన ● ఆరు ప్రతిపాదిత ప్రాంతాల్లో సర్వే..

● రన్‌వే, అప్రోచ్ తదితర అంశాలపై అధ్యయనం



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పా టుపై సాంకేతిక ప్రక్రియ ప్రారంభమైంది. ప్రతిపాదిత స్థలాల సాధ్యాసాధ్యా లను అంచనా వేసేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం సోమవారం జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. భూమి లభ్యత, రన్‌వే నిర్మాణానికి అనుకూలత, అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్, భద్రతా ప్రమాణాలతోపాటు సమీపంలోని రైల్వే లైన్‌ను పరి శీలిస్తోంది. ఎఎఐ సభ్యులు భరత్‌రెడ్డి, ఎండి ఏవియేషన్ నేతృత్వంలోని బృందం సుజాతనగర్ మండలంలోని సీతంపేట, సుజాతనగర్, దమ్ము గూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాల్లో ప్రతిపాదిత స్థలాలను పరిశీలిస్తోంది. ఎటిఆర్72తో పాటు ఎయిర్‌బస్ ఎ320, ఎ321 వంటి పెద్ద విమానాల రాక పోకలకు అనుగుణంగా సుమారు 2500–2700 మీటర్ల రన్‌వే ఏర్పాటుకు ఉన్న అవకాశాలపైనా అధ్యయనం చేస్తోంది. ప్రతిపాదిత ప్రాంతానికి సమీ పంలోని విద్యుదీకరించిన బొగ్గు రవాణా రైల్వే లైన్ విమానాల అప్రోచ్ ఫన్నె ల్‌కు అవరోధంగా మారే అవకాశాలను కూడా బృందం పరిశీలిస్తోంది. అవ సరమైతే షీల్డింగ్ ద్వారా పరిష్కరించే అవకాశాలతోపాటు రైల్వే శాఖ నుంచి ఎన్‌ఓసీ పొందే అంశాన్ని పరిశీలించనున్నారు. సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, కలెక్టర్ అంకిత్‌తో ఏఎఐ బృందం సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుపై చర్చించింది. విమానా శ్రయం ఏర్పాటుతో పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు ఊతం లభి స్తుందని ఎంపీ తెలిపారు. ఎఎఐ పరిశీలనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహ కారం అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రెండు రోజుల పరిశీలన అనం తరం ఎఎఐ బృందం టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించి నివేదికను ప్రభు త్వానికి సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టను న్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో బృందం సభ్యులతోపాటు జిల్లాలోని పలు శాఖల అధికారులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా, కొత్త గూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ తదితరులు ఉన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, డివిజన్-30, జిహెచ్ఎంసి.**

NIT No. 23/E.E.30/GHMC/2026-27 తేదీ: 05.09.2026

పని పేరు: జిహెచ్ఎంసి, కెజెడ్, డివిజన్-30 క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు, అంచనా విలువ: రూ.7.45లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేదీ: బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 06.09.2026 ఉ.11.00గం.ల నుండి మరియు బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం: 09.09.2026 ఉ.11.00గం.ల వరకు, అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-30, జిహెచ్ఎంసి, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-30, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 9388-PP/CL/ADVT/2026-27, Date: 07-09-2026

**షాద్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా.**

Lr. No. E1/1307/2025 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేదీ: 07.09.2026

షాద్‌నగర్ మున్సిపాలిటీలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు (04 పనులు) కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం (వెబ్‌సైట్: tender.telangana.gov.in) ద్వారా టెండర్లను ఆహ్వానించడమైనది. టెండర్ షెడ్యూల్: 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 07.09.2026 మ.03.00గం.లకు, 2. బిడ్ సమర్పణకు ఆఖరి తేదీ: 08.09.2026 సా.04.00గం.ల వరకు, 3. బిడ్ తెరచే తేదీ: 08.09.2026 సా.04.01 గం.లకు. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ (వెబ్‌సైట్: tender.telangana.gov.in)ను సంప్రదించవచ్చు.

సం/- మున్సిపల్ కమిషనర్, షాద్‌నగర్ మున్సిపాలిటీ.

DIPR R.O. No. : 9459-PP/CL/ADVT/2026-27, Date: 07-09-2026

దేవాదాయ – ధర్మాదాయశాఖ
**శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము**
శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ -500073.

లేఖ.నెం. 02/SVST/2026 సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలం ప్రకటన తేది: 07-09-2026

ఇందుములముగా తెలియజేయడం ఏమనగా సదరు దేవాలయం నందు భక్తులు సమర్పించిన చీరలు, ధోతిలు పోగు చేసుకునే హక్కు కొరకు గాను తేది:20-09-2026 నుండి 19-09-2027 వరకు సీల్డ్ టెండర్ల బహిరంగ వేలము ద్వారా తేది: 15-09-2026 రోజున ఉదయం 12:00 గంటలకు జరుగును. ఆసక్తి గలవారు వేలము సమయములో రూ.10,000/- ధరావత్తు డి.డి ద్వారా చెల్లించి వేలం నందు పాల్గొనగలరు. ఇట్టి టెండర్ షెడ్యూలు ఫారములు తేది: 08-09-2026 నుండి జారీ చేయబడును. ఆసక్తి గలవారు వేలము షరతుల గురించి దేవాలయ కార్యాలయములో సంప్రదించగలరు. ఇతర వివరములకు ఫోన్.నెం: 9494252843 మరియు 9951275652.

సం/- కార్యనిర్వహణాధికారు

DIPR R.O. No. : 9439-PP/CL/ADVT/2026-27, Date: 07-09-2026

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ : సికింద్రాబాద్ జోన్**

| NIT No. | పని పేరు | అంచనా విలువ (రూ.లక్షలలో) | బిడ్స్ సమర్పణకు ప్రారంభ తేది & సమయం / బిడ్స్ సమర్పణకు ఆఖరి తేదీ & సమయం | ఇఇ పేరు & చిరునామా, సెల్ నెం. |
|---|---|---|---|---|
| టెండర్ నోటీసు నెం. 13/ EE-II/Cir-43/SBZ/ GHMC/2026-27, తేది: 07.09.2026కు సవరణ | ఎలక్ట్రికల్ పని : 1 నెం. | రూ. 4.82730 | 08.09.2026 మ.2.30 గం.ల నుండి, 11.09.2026 మ.2.30 గం.ల వరకు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - II, సర్కిల్-43, తార్నాక. సెల్ నెం. 9704405076 |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, తార్నాక, ఎస్‌బిజెడ్, జిహెచ్ఎంసి

DIPR R.O. No. : 9415-PP/CL/ADVT/2026-27, Date: 07-09-2026

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మాదాపూర్ సర్కిల్-50**

Lr.No.22/EE/CIR-50/KPZ/CMC/2026-27 Date: 07.09.2026

| NIT No. | పని పేరు | అంచనా విలువ | బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేదీ & సమయం | ఇఇ పేరు & చిరునామా, సెల్ నెం. |
|---|---|---|---|---|
| 22/EE/CIR-50/KPZ/ CMC/2026-27, Date: 07.09.2026 | సిఎంసి, మాదాపూర్ సర్కిల్-50లో గణేష్ నిమజ్జన పనులు | రూ. 18.24 లక్షలు | 08.09.2026 ఉ.10.30 గం.ల నుండి, 11.09.2026 ఉ.10.30 గం.ల వరకు | శ్రీమతి సిహెచ్.శ్రీకాంతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సిఎంసి, మాదాపూర్ సర్కిల్-50. సెల్ నెం. 7995009113 |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మాదాపూర్ సర్కిల్-50, సిఎంసి.

DIPR R.O. No. : 9453-PP/CL/ADVT/2026-27, Date: 07-09-2026

# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలి

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలు వద్దు
మట్టి విగ్రహాలే ముద్దు..
కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే వాల్ పోస్టర్లు, మట్టి గణపతుల ఉచిత పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఉత్సవాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 2 వేల మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగం వల్ల విగ్రహాల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రసాయనాలు, రంగులు నీటిలో కలవడం వల్ల జలచరాలు చనిపోవడంతో నీటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి అనుకూలమని, వాటిని ఉపయోగించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. చెరువులు, కుంటలు, నదులు తదితర నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ఏర్పాటుపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ శ్రీకాంత్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/ధర్మ సాగర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ మండలం నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను కేటాయించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ మండలం నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను సుమారు 10 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేయడంతో పాటు ఈ పబ్లిక్ స్కూల్ ద్వారా ప్రీప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అధికంగా ఉన్న పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఆధునిక మౌలిక వసతులతో కూడిన చదువు, నాణ్యమైన విద్యను అందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా అన్ని రకాల ఆధునిక సదుపాయాలతో చదువుకునే అవకాశం లభిస్తుందని, ఇది నియోజకవర్గ విద్యా రంగంలో ఒక విప్లవాత్మక మార్పు అని కొనియాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంపై ఇంత ప్రేమతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయించడం పట్ల నియోజకవర్గ ప్రజల తరఫున, విద్యార్థుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## లక్నవరం నుంచి సాగునీటి విడుదల

రైతుల పంటలను కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** వర్షాబావ పరిస్థితులతో లక్నవరం జలాశయం కింద ఇప్పటికే వరినల్లు వేసుకున్న రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం మంత్రి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో మాట్లాడి లక్నవరం జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేయించారని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు మంత్రి సీతక్క ఆదేశాలు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ సూచనల మేరకు అధికారులతో కలిసి రైతులతో అందుబాటులో ఉన్న నీటిని రైతులందరికీ సమన్యాయంగా అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతు పంట ఎండిపోతుంటే చూస్తూ ఊరుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదని రైతు సమస్యను తమ సమస్యగా భావించి వెంటనే స్పందించి పరిష్కరించడమే ప్రభుత్వ విధానమని అన్నారు. అధికారులు లక్నవరం జలాశయానికి చేరేకుని తూముల వద్ద గేట్లను ఎత్తి సాగునీటిని విడుదల చేయడంతో రైతుల హర్షం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రైతు పంటకు సాగునీరు అందించడమే తమ ప్రాధన్యతని రైతు కన్నీరు పెట్టకుండా కాపాడటమే తమ బాద్యతని పాలడుగు వెంకటకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ డీఈఈ పి . రవీందర్ రెడ్డి వ్యవసాయ అధికారి కె జితేందర్ రెడ్డి పసర ఎస్ఐ తాజుద్దీన్ ఏఈఈ బి. గోవర్ధన్‌తో పాటు గోవిందరావుపేట మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## పేదరికానికి బాల్య వివాహాలే కారణం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** చిన్న వయసులో పెండ్లి చేసుకున్న వారిలోనే గృహహింస అధికమని స్థూలంగా పరిశీలిస్తే తరాల మధ్య పేదరికం అదేవిధంగా కొనసాగింపు ఉండేందుకు, తద్వారా సమాజంలో మహిళలను అట్టడుగు స్థాయిలో ఉంచేందుకు బాల్య వివాహాలు దోహదం చేస్తున్నాయని కుడా చైర్మన్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం రామన్నపేటలోని క్యాంప్ కార్యాలయంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సామాజిక చైతన్య సదస్సులు సుధారాణి పాల్గొని బాల్య వివాహాల నివారణకై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ఎంతటి వారినైనా శిక్షించే హక్కు చట్టాలకు ఉందని హెచ్చరించారు. ఈ విషయమై తమ తమ కుటుంబాలలో, సంబంధించిన కుల సంఘాలలో అవగాహన కల్పించాలని కోరారు. చిన్న వయసులో గర్భధారణ, కుటుంబంలో ప్రధాన పాత్ర పోషించాల్సి రావడం, వ్యక్తిగతంగా సమాజపరంగా స్త్రీలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలలోనే అధికంగ అవుతున్నట్లు తమ పరిశీలనలో తేలిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంఘం నాయకురాలు శుభ, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రజావాణిలో అర్జిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, గణేష్‌లు అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు కె కిషోర్ కుమార్, వైవి గణేష్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణికి మొత్తం 160 దరఖాస్తులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 54, జీడబ్ల్యూఎంసి కి 40 , హౌసింగ్ శాఖకు 12, డిఆర్డివో 11, ఇతర శాఖలకు సంబంధించిన 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసి, డిఆర్డివో పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిశీలించి, పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డిఆర్డీవో నాగ పద్మజ , జడ్పీ సీఈవో వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుడ్ల సరఫరా 'ఇ టెండర్' ప్రక్రియను పారదర్శకతతో నిర్వహించాలి



**ప్రజాపక్షం/జనగామ:** 2026–27 ఆర్థిక సంవత్సరానికి వివిధ సంక్షేమ శాఖలకు గుడ్ల సరఫరా కోసం చేపట్టనున్న ఈ టెండర్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రభుత్వ నిబంధనలకు అనుగునంగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జేసి బెన్షాలోమ్‌తో కలిసి కలెక్టర్ జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాతూ జిల్లాలో 2026 27 సంవత్సరానికి మొత్తం 1,17,94,130 గుడ్ల డిమాండ్ నమోదైందని తెలిపారు. ఈ అవసరానికి అనుగుణంగా గుడ్ల సరఫరా కోసం ఈ టెండర్ విధానంలోనే ఆన్‌లైన్ బిడ్లు చేపట్టాలని చెప్పారు. టెండర్ ప్రక్రియలో పారదర్శకత, పోటీతత్వం, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ గుడ్ల సరఫరా ఎంపిక ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మైనార్టి సంక్షేమ అధికారి మురళీధర్ రావు, వివిధ శాఖల అధికారులు నరసింహారావు, విక్రమ్, హాసీనా బేగం, గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్ళ వివరాలను రైతులు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగురు) :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయశాఖ ప్రకటించిన 7 సన్నరకాలు ( బీపిటి5204, ఆర్ఎన్ఆర్15048, కెఎన్ఎమ్1638, కెఎన్ఎమ్7715, హెచ్ఎమ్‌టీ సోనా, సిద్ధి, జై శ్రీరామ్) కోనుగోలు చేసిన రైతులు ఏ డీలర్ వద్దనైతే కోనుగోలు చేశారో వారి వద్దే ఆన్‌లైన్ చేపించుకోవాల్సందిగా మండల వ్యవసాయ అధికారి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి చివరి తేదీ సెప్టెంబర్ 10 కాగా పట్టా లేని రైతులు వారు కోనుగోలు చేసిన వివరాలు సంబంధిత వ్యవసాయ అధికారికి అందజేయవల్సిందిగా కోరారు. అన్‌లైన్ చేసిన వారికి మాత్రమే ప్రభుత్వం అందించె బోనస్ అందుతుందని, చేయనివారు వెంటనే చేసుకోవాలని ఇదే వా రికి చివరి అవకాశంగా మండల వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు.


## మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ములుగు:** వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో వినాయక చవితి పండగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతిలను అందించి పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలను తొలగించడానికి చెరువులో స్వచ్ఛత కాపాడడానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించారని మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్, టిజిపిసిబి నోడల్ ఆఫీసర్ ములుగు అరుణ దేవి, డిపిఆర్ఓ రఫిక్, తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## విస్తృతంగా ఎన్సిడీ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించాలి

వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రము అమలులో
జిల్లాను ముందంజలో నిలబెట్టాలి
కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉండే గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించడంపై వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలుతీరు, గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ కేసులు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవల్లో జిల్లా ముందంజలో నిలవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది మాతా శిశు సంరక్షణ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాలపై దృష్టి సారించి ఆడిట్ నిర్వహించాలన్నారు. సిజేరియన్ కేసులు ఎక్కువ జరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులను తరచుగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ఇమ్యునైజేషన్ పటిష్టంగా జరగాలన్నారు. ఎన్సిడీ స్క్రీనింగ్ పటిష్టంగా జరిగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో క్షేత్రస్థాయిలో విస్తృత స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్య శిబిరాలను ఎక్కువగా నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఐవో డాక్టర్ కృష్ణారావు, అడిషనల్ డీఎంహెచ్ వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎన్సీడీ అధికారి డాక్టర్ మురళి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ రజిత, డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఐడీఎస్పీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర 4వ మహా సభకు భారీగా తరలిన శ్రేణులు

మహా సభలో పాల్గొన్న
సిపిఐ, ఎఐటియుసి జిల్లా ప్రతినిధులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కరీంనగర్ జిల్లాలో జరిగే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభల్లో జయశంకర్ జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక ప్రతినిధులు హాజరవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యా తరాజు సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6, 7, 8 తేదీల్లో రాష్ట్ర మహాసభలు నిర్వహణలో భాగంగా 6న జరిగిన బహిరంగ సభలో భూపాలపల్లి జిల్లా నుండి సుమారు 200 మంది బహిరంగ సభకు హాజరవ్వడం జరిగింది. అదే విధంగా ప్రతినిధుల మహాసభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి సింగరేణి విభాగం నుండి సింగరేణి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ జి.శ్రీనివాస్, అసిఫ్ పాషా, సింగరేణి కాంటాక్ట్ విభాగం నుండి నూకల చంద్రమౌళి, కెటిపిపి నుండి కోల శ్యామ్, ధర్మారావు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ నుండి కోరిమి సుగుణ బిల్డింగ్ రంగం నుండి వెంకటేష్, హాజరయ్యారని తెలిపారు. ఈ మహాసభల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న కార్మికుల యొక్క సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ఈ మహాసభల్లో ఈ రెండు రోజులపాటు తీర్మానాలను ప్రవేశపెట్టి తదనంతరం కార్యక్రమాల రూపకల్పన చేసుకుని పోరాటాలకు సిద్ధం అవ్వడానికి ఈ మహాసభ ఎంత దోహదపడుతుందన్నారు. ఈ మహాసభల విజయవంతం కోసం కృషిచేసిన జయశంకర్ భూపాలపల్లి జి ల్లా కార్మిక వర్గానికి విప్లవ ధన్యవాదాలు తెలిపారు.

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు తరలిరావాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసి(టిజిఈజేఏసి) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్..మహా ధర్నాను విజయవంతం చేయాలని జేఏసి చైర్మన్ గాజే వేణుగోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఈ సమస్యలు వ్యక్తిగతమైనవి కాదని..లక్షలాది కుటుంబాలకు సంబంధించినవని పేర్కొన్నారు. మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జివో జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం, కోశాధికారి అంచ కిరణ్‌కుమార్, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్, కార్యదర్శి సుజన్ ప్రసాద్, ఎస్‌టియూ జిల్లా అధ్యక్షుడు మధు లేమియా, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్, టిఆర్‌టిఎఫ్ తాళ్ల పల్లి రాజు, పంచాయతీ కార్యదర్శులు ఫోరం నాయకులు, పాల్గొన్నారు.

## దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బిఆర్ఎస్ ఎంఎల్‌సి తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నెక్కొండ ప్రధాన కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ దళిత నాయకుడు స్పీకర్ స్థానంలో ఉండటాన్ని ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు సభా మర్యాదలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలకు తాతా మధు, బిఆర్ఎస్ అధిష్టానం తెలంగాణ ప్రజలకు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, సొసైటీ చైర్మన్లు మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, నాయకులు కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, గరికపాటి హన్మంత్ రావు, రావుల తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలకై టిఆర్ఎస్ ఆందోళన

హనుమకొండలో విద్యార్థులతో
కలిసి కవిత భారీ ర్యాలీ



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు.కలెక్టరేట్ కు చేరుకున్న అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందించేందుకు అనుమతించాలని కోరుతూ కల్వకుంట్ల కవిత రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసుల అనుమతితో విద్యార్థులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందించి, వారి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఒకసారి ఇంటర్మీడియట్ విద్యా విధానాన్ని తొలగిస్తామని, మరోసారి పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తామని ప్రకటిస్తున్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అందకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు డిగ్రీలు, ప్రొఫెషనల్ డిగ్రీలు పూర్తి చేసినప్పటికీ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం కవిత హనుమకొండ జిల్లా తరాల పల్లి లో టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.

## గణేష్ మండపాల నిర్వాహకులతో శాంతి కమిటి సమావేశం: సిఐ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లతో పాలకుర్తి పోలీసులు శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. సీఐలు భరత్, సుమన్ , ఎస్ఐలు పవన్ కుమార్, రాజుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సుమారు 50 మంది పాల్గొన్నారు. మండపాలకు తప్పనిసరిగా అనుమతులు, రిజిస్ట్రేషన్ పొందాలని, నిమజ్జనం వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఊరేగింపులో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని, విద్యుత్, అగ్నిమాపక భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మత విద్వేశాలకు దారితీసే నినాదాలు, కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు.

## దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు పంపిణీ




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం రోటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది దివ్యాంగులకు జైపూర్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కృత్రిమ కాళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. అమెరికాలోని ఏకం స్వచ్ఛంద సంస్థ అందజేసిన రూ. 4.85 లక్షల విరాళంతో రోటరీ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రమాదాలు, మధుమేహం తదితర కారాణాల వల్ల కాళ్లు కోల్పోయిన బాధితుల కోసం స్థానికంగానే వీటిని తయారు చేసి అందించడం అభినందనీయమని వక్తలు తెలిపారు. సమాజ సేవలో ముందుంటున్న ఏకం సంస్థ సహాయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రస్ట్ ఛైర్మన్ మల్లాది వాసుదేవ్, కార్యదర్శి దొడ్డపునేని సాంబశివరావు, కోశాధికారి వంగాల జగన్నాథం, సర్వీస్ కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు హరి శ్రీనివాస్, కార్యదర్శి ప్రసాద్, రామకృష్ణ, నల్లమోతు రవీంద్రనాథ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ‘కృష్ణవేణి’ డైరెక్టర్‌కు ‘శిక్షారత్న’ అవార్డు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్త-గూడెం :** విద్యారంగంలో దశాబ్ద కాలంగా విశిష్ట సేవలు అందిస్తున్న కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వర రావుకు ‘శిక్షారత్న’ అవార్డు 2026 లభించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో హరి యూని వర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఎం.నర్సి రెడ్డి అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్యపై మార్గదర్శనం చేయడంలో కోటేశ్వరరావు చేస్తున్న కృషిని వక్తలు కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో కృష్ణవేణి విద్యాసంస్థల ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు. ఈ అవార్డు తన వ్యక్తిగత గౌరవం కాదని, కృష్ణవేణి విద్యాసంస్థల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని కోటేశ్వరరావు అన్నారు. విద్యార్థుల విజయాలే తమకు అసలైన అవార్డులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గొల్లపూడి జగదీశ్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి తదితరులు అభినందించారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డా॥ పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మధిర మండలం నిదానపురం గ్రామానికి చెందిన ఏ. నాగిరెడ్డి తమ పిల్లలకు షుగర్, కిడ్నీ వ్యాధి సమస్యలు ఉన్నాయని దీనికి అవసరమైన మందులు సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని దరఖాస్తు చేశారు. తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన రైతులు తమకు ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి ఎరువులను నేరుగా అందించాలని, భక్తరామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు నింపాలని, మార్క్‌ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలని దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఒ దీక్షారైనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమతుల ఆహారంపై విస్తృత అవగాహన కల్పించాలి

డిఎంహెచ్ఒ డా॥ తుకారామ్ రాథోడ్



**ప్రజాపక్షం/రుంపులపల్లి:** ప్రజలు సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని, ప్రతి కుటుంబంలో పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఒ) డా॥ తుకారామ్ రాథోడ్ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం రామవరం యుపిహెచ్‌సిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. పోషకాహార వారోత్సవం సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు తదితర పోషక పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నేత్రదాన అవగాహన పక్షోత్సవంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ టాక్‌లో డిఎంహెచ్ఓ డా॥ తుకారామ్ రాథోడ్ పాల్గొన్నారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా కార్నియా సమస్యల కారణంగా చూపు కోల్పోయిన ఇద్దరికి చూపు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. నేత్రదానం గొప్ప సామాజిక సేవ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/దండుగొండ:** ఎన్నికల హామీలను టీఆర్ఎస్ప్రభుత్వం అమలు చేయాలని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎన్నికల హామీలు అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో ఎంపిడిఓ. అశోక్‌కు వినతి సమర్పించారు. ఈసందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 420హామీలు ఇవ్వడం జరిగిందని, వాటి అమలులో ఏ ఒక్క దానిపై చిత్తశుద్ది లేకపోవడంవలనలో అలసత్వం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జల్లిపల్లి మోతు వెంకటనారాయణ, మేడ మోహనరావు, సర్పంచ్‌లు కోడం కృష్ణ వేణి, ప్రవీణ్ ప్రకాష్, భూపతి రమేష్, భూపతి శ్రీనివాసరావు, నాగరాజు, శ్రావణ్, కేలోత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుతో సమగ్ర ప్రగతి

జిల్లా ప్రజల చిరకాల స్వప్నం సాకారం దిశగా అడుగులు

నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని, వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) మల్టీడిసిప్లినరీ బృందం సోమవారం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లోని పలు ప్రాంతాల్లో విమానాశ్రయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాలను అధికారుల బృందం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించింది. ఎఎఐ బృందంతో కలిసి కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా ప్రతిపాదిత భూములు, సరిహద్దులు, రవాణా సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు, తొలుత పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. పరిశీలన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించిందని అందులో భాగంగానే జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు దిశగా కేంద్ర సాంకేతిక బృందం రాక కీలకమైన అడుగని పేర్కొన్నారు. విమానాశ్రయ రాకతో మారుమూల ఏజెన్సీ, పారిశ్రామిక ప్రాంతానికి మెరుగైన కనెక్టివిటీ లభించడమే కాకుండా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రెవెన్యూ, సర్వే అధికారులు సమగ్ర భూ వివరాలు, నివేదికలను ఏఏఐ బృందానికి పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం సాకారమయ్యేందుకు అవసరమైన అన్ని రకాల సాంకేతిక, పరిపాలనా అనుమతులను వేగవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, దుర్గయ్య, దాసరి శ్రీనివాస్, నాయకులు ఎండి యూసుఫ్, గడ్డం సతీష్‌కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిఒ 97 రద్దు చేయాలి

రాహుల్ గాంధీకి ఎఐఎస్ఎఫ్ పోస్ట్‌కార్డుల వినతి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో జిఒ నెంబర్ 97ను రద్దు చేయాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం రాహుల్ గాంధీకి పోస్ట్‌కార్డుల ద్వారా వినతి తెలిపారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మనిక్యాల విజయ్ మాట్లాడుతూ ఎస్‌బిటిఇటి బోర్డును యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేయడం వల్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్య కార్పొరేటీకరణకు దారితీసే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య దూరమయ్యే అవకాశం ఉందన్నారు. పాలిటెక్నిక్ డిప్లొమా విద్యకు ఉద్యోగాల్లో ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని జిఒ 97ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని రాహుల్ గాంధీని కోరారు. ముఖ్యంగా సింగరేణి తదితర సంస్థల్లో సబ్ ఇంజనీర్ పోస్టులకు డిప్లొమా విద్యార్థులకు ఉన్న అర్హతలను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొరిమి సంజయ్, పాలిటెక్నిక్ కమిటీ సభ్యులు సలిగంటి జయదీప్, యశ్వంత్, ప్రియాన్షి, సాయి చరణ్ పాల్గొన్నారు.

## అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలి

నోటీసు అందుకున్న ప్రతి ఓటరూ విచారణకు హాజరు కావాలి

జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీదేవ సేన తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవసేన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతీ పౌరుడి ఓటును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతీ అధికారికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి ప్రధాన సమస్యలు గుర్తించలేదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా తెలుసుకోవడమే ఎన్నికల సంఘ ఉద్దేశమన్నారు. అర్హత లేని ఓటర్లను తొలగించడంతో పాటు అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో అవసరమైన ధృవపత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందన్నారు. వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులో, పేర్లలో అక్షర దోషాలు, ఇతర చిన్నపాటి తప్పిదాలను స్వీయ ప్రకటన ద్వారా సరి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఓటర్లకు అవసరమయ్యే ధృవపత్రాలపై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కలూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్‌డిఒ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగ పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి

ఎరువుల బుకింగ్ ఇబ్బందులను తొలగించాలి

కలెక్టర్‌కు రాష్ట్ర రైతు సంఘం వినతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖరీఫ్ పెసర పంటను ప్రభుత్వం మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా తక్షణమే కొనుగోలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ దివాకర టిఎస్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ మాట్లాడుతూ ఎరువుల ఆన్‌లైన్ యాప్ బుకింగ్ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎరువుల కోసం రైతులు తమ వ్యవసాయ పనులను సైతం వదులుకుని దుకాణాలు, సొసైటీల చుట్టూ తిరుగుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక పరిజ్ఞానం, ఇంటర్‌నెట్ సౌకర్యం, ఆన్‌లైన్ విధానంపై రైతులకు అవగాహన లేదన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతులకు కావాల్సిన ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాభావ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల ప్రణాళిక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలన్నారు. భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లోని చెరువులను నింపి తాగునీటి ఇబ్బందులను తొలగించాలన్నారు. పెసర పంట కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసేలా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, యర్రా శ్రీనివాసరావు, చింతల ఆదినారాయణ పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల ఖండన

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్పీకర్ గడ్డం ప్రసాదరావుపై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం సరైంది కాదన్నారు. స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం వ్యక్తిని అవమానించడం కాదని రాజ్యాంగ వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమేనన్నారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఆయనను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు.

## నేపాల్ వరద బాధితులకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నేపాల్‌లో ఇటీవల వచ్చిన వరదల వల్ల నష్టపోయిన బాధితులకు ఖమ్మం నగరానికి చెందిన ఆర్. ప్రశంస, ఆర్. జన్విత రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ దివాకర టిఎస్‌కు అందజేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి రూ. 10వేల చెక్కును ప్రశంస, జన్విత లు అందజేశారు. తమ పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండి నేపాల్ వరద బాధితుల సహాయార్థం రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ ద్వారా అందిస్తున్నట్లు వారు తెలిపారు.

## ఎస్‌బిఐటిలో ‘టెస్ట్ ఇంజనీర్’ శిక్షణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో టెస్ట్ ఇంజనీర్ శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభించారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్ వారి కాగ్నిజెంట్ ఫౌండేషన్, ఐసిటి అకాడమీ సంయుక్తంగా 18 రోజుల పాటు నిర్వహించనున్న టెస్ట్ ఇంజనీర్ శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి (సిఎస్ఆర్)లో భాగంగా తమ కళాశాలలో ఎంపిక చేసిన విద్యార్థినిలకు టెస్ట్ ఇంజనీర్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి.ధాత్రి మాట్లాడుతూ టెస్ట్ ఇంజనీర్ శిక్షణలో విద్యార్థినిలకు ఆటోమెటెడ్ టెస్టింగ్, మ్యానువల్ టెస్టింగ్, సెలినియం వంటి ఆధునిక అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. టెక్ ఫర్ ఆల్ ఫేజ్ 3లో భాగంగా తమ కళాశాలను ఎంపిక చేసి తమ విద్యార్థినిలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్న ఐసిటి అకాడమికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ ఎంపిక చేసిన 65 మంది విద్యార్థినిలు ఈ శిక్షణలో పాల్గొంటారని తెలిపారు. శిక్షణ అనంతరం కాగ్నిజెంట్ ఫౌండేషన్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో అకాడమిక్స్‌తో పాటు ఉద్యోగాలకు సిద్ధం చేసే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రాడ్యుయేషన్ అనంతరం ఉద్యోగానికి అన్ని విధాల తమ విద్యార్థినిలు అవకాశాలు అందిపుచ్చుకునేలా తయారు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిటి డిజిఎం ఎన్. అమర్‌నాథ్, ఫీల్డ్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బూర దినేష్, అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, టిపివో ఎన్. సవిత, జి. ప్రభావకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల ప్రవర్తన దుశ్శాసన పర్వమే

మాజీ ఎమ్మెల్యే చంద్రావతి




**ప్రజాపక్షం/వైరా:** అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర అవమానకరమని వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను దుశ్శాసన పర్వంగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పోలీసుల ప్రవర్తనను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష మహిళా ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం తప్పా? ప్రజల పక్షాన మాట్లాడటమే వారు చేసిన పాపమా? అని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా పోలీసులు జుట్టు పట్టుకొని లాగడం, తోసేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఈ క్రమంలో వారు అసెంబ్లీ గ్రిల్స్‌పై పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ఘటన కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన అవమానం కాదని, రాష్ట్రంలోని మహిళలందరికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షానికి ఉన్న హక్కులను కాలరాస్తూ, ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు, ప్రజా సమస్యలు బయటకు రాకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రశ్నించే వారిని అడ్డుకోడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని అన్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ 15వ వార్డులోని అయ్యప్ప గుడి నుంచి వేద పాఠశాల వరకు సిసిరోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కాపా చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశలవారీగా అన్ని వార్డుల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ శ్రీమణ్య, కాంట్రాక్టర్, జగన్మోహన్, స్థానికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ ఆధ్వర్యంలో తాతా మధు దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాదరావుపై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్ డిమాండ్ చేశారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కొప్పుల అశోక్ ఆధ్వర్యంలో తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాదరావు రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్నారని ఆ పదవిని కించ పరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. స్పీకర్‌ను అవమానించేలా మరోసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్, చుంచు కోటయ్య, నాగేశ్వరరావు, రవికుమార్, లింగయ్య, సాగర్, మహేష్, కిషన్‌రావు, సర్పంచ్‌లు భిక్షం, అనిల్‌రెడ్డి, వీరదాసు, వినోద, సుజాత, నర్సింహారావు, ఉప సర్పంచ్ విజయ్‌చంద్రు, నాయకులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తులు

**ప్రజాపక్షం/మధిర:** మధిర ప్రభుత డిగ్రీ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి గణితశాస్త్రంలో అతిథి అధ్యాపక నియామకానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో 8వ తేదీ నుంచి 9వ తేదీ సాయంత్రం 4గంటలలోపు తమ దరఖాస్తులు కళాశాలలో అందజేయాలని వివరించారు. పిహెచ్‌డి, నెట్, సెట్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, బోధన అనుభవానికి వెయిటేజ్ ఇస్తామని వివరించారు. 11న ఖమ్మం ఐడి కాలేజ్ అయిన ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్‌లో ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు.

## పాఠశాలలో మద్యం కలకలం

విచారణ చేపట్టిన ఎంఇఒ




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని బాలాజీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలు మద్యం సేవించారన్న ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై సోమవారం ఖమ్మం అర్బన్ ఎంఇఒ శైలజలక్ష్మి, ఎస్ఐ గౌతమిలు విచారణ చేపట్టారు. టీచర్స్ డే సందర్భంగా ఈనెల ఐదున పాఠశాలలో ఎనిమిది, పదవ తరగతి చదివే ఐదుగురు విద్యార్థినిలు వాటర్ బాటిల్‌లో మద్యం కలుపుకుని సేవించారన్న ఆరోపణలు వచ్చాయి. ఓ ఉపాధ్యాయురాలు ఇట్టి విషయం తెలుసుకుని హెచ్‌ఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇట్టి విషయంపై విద్యార్థినిల తల్లిదండ్రులు హెచ్‌ఎంను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు సమాచారం. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు ఎంఇఒ శైలజ లక్ష్మి, ఎస్ఐ గౌతమి పాఠశాలను సందర్శించి విచారణ జరిపారు. విద్యార్థినిలను వేరువేరుగా విచారించారు. పాఠశాలలో ప్రాంగణంలోకి మద్యం ఎలా వచ్చింది. బాటిల్ ఎవరు తెచ్చారు. అనే విషయంపై ఆరా తీశారు. విద్యార్థినిలు తాము కూల్‌డ్రింక్స్ తాగామని మద్యం కలిపిన వాటర్ బాటిల్‌ను తాము ముట్టుకోలేదన్నారు. వాటర్ బాటిల్‌లో ఎవరు మద్యం కలిపారో తమకు తెలియదని ఎంఇఒ దృష్టికి విద్యార్థినిలు తీసుకెళ్లారు. దీనికి సంబంధించి ఎంఇఒను వివరణ కోరగా పాఠశాలలో విచారణ జరిపామని విద్యార్థినిలు మద్యం సేవించ లేదన్నారు. కానీ ఆరోజు వాటర్ బాటిల్‌లో మద్యం కలిపారన్న విషయం గుర్తించామన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని వారి ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో మద్యం కలకలం బయటకు రావడంతో పాఠశాల వద్ద తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. హెచ్‌ఎం శ్రీనివాస్ పర్యవేక్షణ లోపం వల్లే ఇలా జరుగుతుందని తల్లిదండ్రులు ఆరోపించారు. తమ పిల్లలకు మద్యం సేవించే అలవాటు లేదన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుని పాఠశాలను పరిరక్షించాలని కోరుతున్నారు.

# సమ్మె నోటీసు వల్లే కార్మికుల సమస్యలపై ఒప్పందం కుదిరింది



ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఎఐటియుసి యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వడం వల్లే 24 డిమాండ్లపై ఒప్పందం కుదిరిందని, ఇలాంటి చారిత్రాత్మక ఒ ప్పందంపై పలు కార్మిక సంఘాలు అవగాహన లేకుండా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎ ఐటియుసి ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రంలు పేర్కొన్నారు. సోమవా రం సింగరేణి ఆర్జీ1 ఏరియాలోని జిడికె1 ఇంక్లైన్ , ఒసిపి5 గనుల వద్ద జరిగినఎఐటియుసి గేట్ మీటింగ్‌లలో వారు పాల్గొని మాట్లాడారు. జూ న్ 8న 31 డిమాండ్లతో గుర్తింపు సంఘం ఎఐటియుసి హోదా లో సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం ఆర్ఎల్సీ సమక్షంలో పలు మార్లు చర్చలు జరిగాయని,ఈ చర్చల ద్వారా అనేక డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు సా ధించామని తెలిపారు. ఇదంతా సమ్మె నోటీసు వల్లే సాధ్యమైందని,సమ్మె లేకుండానే డిమాండ్లను ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎఐటియుసిఆర్జీ1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, నా యకులు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు,పెర్క మహేందర్, కలవేణి రాజేశ్, తిరుపతి,పాల్గొన్నారు.

# శాసనసభ సెంట్రల్ హాల్‌కు దుద్దిళ్ల శ్రీపాద రావు పేరు

ప్రజాపక్షం/ముత్తారం : తెలంగాణ రాష్ట్ర శాసనసభలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ హాల్‌కు మాజీ స్పీకర్,స్వర్గీయ శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు పేరును ఖరారు చేస్తూ నామకరణం చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి,రాష్ట్ర క్యాబినెట్ మంత్రులందరికీ,శాసనసభ స్పీకర్‌కి, అలాగే శాసనమండలి చైర్మన్‌కి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీలు ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వర్గీయ శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



ప్రజాపక్షం /జగిత్యాల : విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘం, బిసి –ఎస్‌సి–ఎస్‌టి జెఎసి ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారని ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగాబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రభు త్వం వెంటనే బకాయిలు విడుదల చేసి, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రీయింబర్స్‌మెంట్‌కు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్,బందెల మల్లయ్య,బొమ్మిడి నరేష్ కుమార్,గుంటి గంగారాం,హృషికేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య తీర్చాలని సెల్ టవర్ ఎక్కిన బాధితుడు



ప్రజాపక్షం / గన్నేరువరం : తనకు చెందిన భూ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చాకలివానిపల్లే (కూనవానిపల్లె) గ్రామానికి చెందిన కూన స తీష్ అనే వ్యక్తి సోమవారం గన్నేరువరం మండల కేంద్రంలోని సెల్ టవ ర్ ఎక్కి నిరసన తెలిపాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుడు కూన సతీష్ తెలిపిన వివరాల ప్రకారం తనకు చెందిన పట్టా స్థలంలో ఇల్లు నిర్మాణం చేపడుతున్న క్రమంలో పక్కన కూన మల్లయ్య అనే వ్యక్తి అడ్డుపడుతున్నాడని ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఏలాంటి పరిష్కారం లభించలేదని సతీష్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఎస్ఐ, తహసీల్దార్, ఎంపిడిఓ అధికారుల చుట్టూ రెండు నెలల నుంచి తిరిగినా ఫలితం లేదన్నారు. తనకు న్యాయం జరిగే వరకు సెల్ టవర్ దిగేది లేదని స్పష్టం చేశాడు. సమాచారం అందుకున్న పోలీస్‌లు, రెవెన్యూ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సతీష్‌తో ఫోన్‌లో మాట్లాడి భూ సమస్యను తక్షణమే పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో సతీష్ సెల్ టవర్ దిగడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

ప్రజాపక్షం / గన్నేరువరం : అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని గన్నేరువరం పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం సోమవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను సిద్దిపేటకు తరలిస్తున్న బొలెరో పికప్ వాహనాన్ని పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని, ఉన్నత స్థానాలకు చేరాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కింద జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు మొత్తం 150 మంచాలు, బెడ్స్ ఇవ్వగా, సిరిసిల్లలోని కెజిబివి విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని విద్యాలయాల్లో వసతులు, భోజనం పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని, తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు.జిల్లా విద్యాధికారి మొండయ్య, జిసిడిఒపద్మజ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కే రాజీవ్ కుమార్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ వినోద్ కుమార్ ఉన్నారు.

# పురాతన ఆలయాల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం

- గోదావరి పుష్కరాలను అద్భుతంగా నిర్వహిస్తాం
- ధర్మపురిలో రూ. 200 కోట్లతో పుష్కరాల అభివృద్ధి పనులు
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





ప్రజాపక్షం/ధర్మపురి : తెలంగాణ రాష్ట్రంలోని పురాతన ఆలయాల సంరక్షణకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి లోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలోని అనుబంధ దేవాలయం శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులకు సోమవారం తెల్లవారుజామున రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావులతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మంత్రులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయంలో ఉపముఖ్యమంత్రితో పాటు మంత్రి లక్ష్మ ణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నామని అన్నారు. 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుండి భద్రాచలం వరకు ఉన్న ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పుష్కరాల పనులు నిర్వహించడానికి బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధికి రూ. 200కోట్లు కేటాయించినట్లు భట్టి పేర్కొన్నారు. అద్భుత కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. వచ్చే పుష్కరాలు నాటికి ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని భట్టి వివరించారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన:** ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 10 కోట్ల కేటాయించగా పనుల ప్రారంభానికి ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 2.48 కోట్లతో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. 2027 గోదావరి పుష్కరాలకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ధర్మపురి వద్ద గోదావరిలో పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ. 22. 16 కోట్లతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. ధర్మపురి, కోటి లింగాలలో రూ. 58.55 కోట్లతో తొమ్మిది రోడ్ల నిర్మాణ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన జరిపారు.

**ధర్మపురికి రూ. 80కోట్లు మంజూరు :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి నియోజకవర్గంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు మరో 80 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని ప్రకటించారు. గోదావరి పుష్కరాలకు ఇప్పటికే ధర్మపురి నియోజకవర్గానికి 117 కోట్లు విడుదల గాక ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ. 80కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో ధర్మపురి నియోజకవర్గానికి గోదావరి పుష్కరాల నిధులు సుమారుగా 200 కోట్లకు చేరింది.

**లక్ష్మీ నరసింహ స్వామి దయతో ముందుకు:** ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దయతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరా వు,జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పి అశోక్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగల క్ష్మి ,గ్రంథాలయ చైర్మన్ ఎస్.దినేష్,ఆలయ ఇఒ ఎస్. శ్రీ నివాస్, దేవస్థాన పాలకమండలి మాజీ చైర్మన్ జక్కు ర వీందర్,నాయకులు వేముల రాజేష్,చిలుముల లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా



ప్రజాపక్షం /రాయికల్ : బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా రాయికల్ మండల,పట్టణ బిఆర్ఎస్ నేతలు రాయికల్ పట్టణ కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేశారని అక్రమ అరెస్టులతో ప్రజలను మమ్మ ల్ని ఆపలేరని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోయే రోజు ల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని అన్నారు .ప్రభుత్వంపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పోలీసులు అక్కడకు చేరుకోని బిఆర్ఎస్ నాయకులను ఆరెస్టు చేసారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల ,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డ,నాయకులు మహేశ్వర్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరిష్ రావు, కన్నక మహేందర్,రాజేందర్ గౌడ్,రమాపతిరావు,మండ రమే ష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్ రావు, కోలరాజు,కునుమల్ల రాజం, తిరుపతి రావు,ముంజాజ్,రాంప్రసాద్,తలారి రమేష్, సుతారి తిరుపతి,సాగర్,గంగారెడ్డి,గంగమల్లయ్య, సత్యనారాయణ, భుక్యలక్ష్మి , బుజ్జక్క, సోహైల్,రాజేంధర్ రెడ్డి,నవీన్,జగతిరెడ్డి, లక్ష్మ ణ్,చిన్నా,రవి గౌడ్,నారాయణ,రాజేందర్ రెడ్డి, శ్రీను నాయక్,వినోద్, మహేష్, అస్లాం,బట్టు రంజిత్,కంది రంజిత్, రాజు,మంగిలాల్,రంజిత్,ముజాహిత్,గంగాధర్ ,బి ఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు ఏరీ?

## ముత్తారం ప్రజావాణిలో వెలవెలబోయిన సదస్సు

ప్రజాపక్షం/ముత్తారం :ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజావాణి' కార్యక్రమం మండల కేంద్రంలో వెలవెలబోతోంది. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో, దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు ఎవరూ ముందుకు రావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.అయితే ఈ సమావేశానికి ముఖ్యమైన శాఖల ఉన్నతాధికారులు గైర్హాజరయ్యారు. కేవలం మండల వ్యవసాయ అధికారి అనూష,తహసీల్దార్ కార్యాలయం నుండి ఆర్ఐ రాజబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న,ఇరిగేషన్ శాఖ నుండి ఎఇలు,ఎక్సైజ్ శాఖ నుండి ఒక కానిస్టేబుల్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,ఎపిఎం, ఆరోగ్య శాఖ నుండి మెట్టు శ్రీనివాస్ మాత్రమే హాజరయ్యారు. ముఖ్య అధికారులు రాకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మండల ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు.దీంతో సోమవారం నాటి కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదు.అర్జీలు రాకపోవడంతో కార్యక్రమానికి హాజరైన కొద్దిపాటి అధికారులు కూడా తమ సెల్ ఫోన్‌లు చూస్తూ సమయాన్ని గడిపేయడం గమనార్హం.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పోలీసుల తీరుపై ఆగ్రహం హోంమంత్రి దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం /మల్లాపూర్ : అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చి న బిఆర్ఎస్ పార్టీ మహి ళా ఎమ్మెల్యేలపై పోలీసు లు ప్రవర్తించిన తీరు సరై ంది కాదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నా రు.అసెంబ్లీ గేటు ముందర మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మి రెడ్డి సబిత ఇంద్రారెడ్డి లపై విచక్షణ కోల్పోయి అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల తీరును బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని మండల కేంద్రంలోని భరత మాత కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ని రసన చేపట్టారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన హోంమంత్రి నేతృత్వంలోని పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడంపై నిరసిస్తూ బాధ్యులైన హోం మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హామీలను నెరవేర్చాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీ కాంత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల ల క్ష్మ ణ్,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి గౌరు నగే ష్,నాయకులు తోట రాజారెడ్డి, ముద్దం శరత్,జవహర్లాల్, తీట్ల రాజేష్, వివిధ గ్రా మాలసర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# గడువులోగా సిఎంఆర్ బియ్యం డెలివరీ పూర్తి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష...డిఫాల్ట్ రైస్ మిల్లర్లు బకాయిలు చెల్లించకుంటే ఆస్తులపై చర్యలు



ప్రజాపక్షం/పెద్దపల్లి : 2025–26 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్,రబీ పంటల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీని రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి రైస్ మిల్లర్లతో సిఎంఆర్ డెలివరీ,డిఫాల్ట్ రైస్ మిల్లర్లు, బకాయిల చెల్లింపులు, గోదాముల లభ్యత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025–26 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన సిఎంఆర్ బియ్యం డెలివరీలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేసేలా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు తమ బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం ఆస్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.బకాయిలను పూర్తిగా చెల్లించిన రైస్ మిల్లర్లకు తదుపరి సీజన్‌లో ధాన్యం అలాట్‌మెంట్ చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మిల్లర్లు తమ బకాయిలను సకాలంలో చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.వానాకాలం ధాన్యం కొనుగోళ్లను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల అనంతరం నిల్వకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ గోదాములను అనుమతి లేకుండా ఎవరికీ కేటాయించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గోదాముల లభ్యత, నిల్వ సామర్థ్యం, వినియోగానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప ర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.సి ఎంఆర్ డెలివరీ, ధాన్యం నిల్వ,గోదాముల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకాంత్,సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వంపై సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ సమరశంఖం పూరించింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బిఆర్ఎస్ నేతలు పాల సాయిరాం, మచ్చవేణుగోపాల్ రెడ్డి అన్నారు. అరెస్టులను నిరసిస్తూ పొన్నాల ఫ్లైఓవర్ వద్ద బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు ఆందోళనను విరమింపజేసే క్రమంలో స్వల్ప తోపులాట జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను ప్రజా సమస్యలపై శాసనసభలో చర్చించడానికి వస్తుంటే, పాల్గొనకుండా అడ్డుకోవడం సరి కాదని, మహిళ ఎమ్మెల్యేల పట్ల పోలీసులతో కాంగ్రెస్ సర్కారు గుండాల్లా వ్యవహరిస్తున్నారని, ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇపటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశా రు.మహిళలకు 2500 ఫింఛన్, ఆడపిల్లలకు స్కూటీ లు, కల్యాణలక్ష్మితో పాటు తులంబంగారం.,కెసిఆర్ కిట్ ఇ లా అన్ని పథకాలను బందు చేసి అన్నివర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ డిక్లరేషన్ హామీలు వెంటనే అమలు చేయాలి



ప్రజాపక్షం/గజ్వేల్: వేలాది మంది విద్యార్థులతో యూత్ డిక్లరేషన్ హామీలను, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్‌లో బిఆర్ఎస్‌విఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, నిర్వహించారు. ఈ ర్యాలీకి గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నాయకత్వం వహించగా, రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని, ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువత, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే జిఓ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు బిఆర్ఎస్, బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాభాయి నరసింగరావు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మేరా తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు

## అంతర్ జిల్లా దొంగ అరెస్ట్



ప్రజాపక్షం / గంగాధర : జల్సాలు, వ్యసనాలకు బానిసై తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగను గంగాధర పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి చోరీ చేసిన బంగారు ఆభరణాలతోపాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గంగాధర ఎస్ఐబి.వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన కొండ శశికాంత్ (24) ప్రస్తుతం కరీంనగర్‌లోని కమాన్ సమీపంలో నివాసముంటున్నాడు. గతంలో చిట్‌ఫండ్ ఏజెంట్‌గా, అనంతరం రేకుర్తిలోని హీరో షోరూంలో సేల్స్‌మ్యాన్‌గా పని చేశాడు. మద్యపానం, గంజాయి వంటి దురలవాట్లకు బానిసై అప్పులు తీర్చుకునేందుకు తన స్నేహితులైన సిహెచ్ సంతోష్ (గోవిందరావుపేట), గనవెల్లి వంశీ (కిసాన్‌నగర్, కరీంనగర్) తోకలిసిముఠాగాఏర్పడిచోరీలకుపాల్పడినట్లుతెలిపారు.

**నిందితుల చోరీల వివరాలు..**

ఆగస్టు 28 రోజున ముగ్గురూ కలిసి టిఎస్ 37 1211 నంబర్ గల స్కూటీపై గంగాధరకు చేరుకొని ఓ ఇంట్లోని పై పోర్షన్‌లో తాళం వేసిన ప్లాట్‌డోర్‌ను పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అక్కడి నుంచి బంగారు కమ్మలు, మెట్టెలు, పట్టీలు తదితర ఆభరణాలను అపహరించారు. మరో రెండు చోరీలు కురిక్యాల, మధురానగర్ గ్రామాలలో ఇంట్లోకి చొరబడి దొంగతనం చేసినట్లుగా తెలిపాడు.

**అరెస్ట్.. ఆభరణాల స్వాధీనం...**

సోమవారం నాడు నిందితుడు కొండ శశికాంత్ చోరీ చేసిన బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టేందుకు తన ద్విచక్ర వాహనంపై మధురానగర్ పరిసరాల్లో తిరుగుతుండగా పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గతంలో చేసిన చోరీలకు సంబంధించి నేరాలను అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి చోరీ చేసిన 2 బంగారు చెవుల మాటీలు సుమారు 5 గ్రాములు, 2 బంగారు చెవుల కమ్మలు సుమారు 4 గ్రాములు, సుమారు 6 తులాల 2 వెండి పట్టీలు నేరానికి ఉపయోగించిన టిఎస్ 37 1211 అను నెంబర్ గల స్కూటీని పో లీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు సిహెచ్ సంతోష్, గనవెల్లి వంశీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్ఐ బి.వంశీ కృష్ణ తెలిపారు.

**ప్రజలకు పోలీసుల సూచన**

ఇండ్లకు తాళం వేసి బయట ప్రాంతాలకు వెళ్లే సమయ ంలో స్థానిక పోలీసులకు లేదా స్థానిక నిఘా వ్యవస్థకు స మాచారం అందించాలని పోలీసులు సూచించారు. అనుమానస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించినప్పుడు వెం టనే పోలీసులకు సమాచారం అందించి నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు.

ఢిల్లీలోని సత్య నికేతన్‌లో భవనం కూలిపోయిన ఘటనలో మృతుల సంఖ్య సోమవారం నాటికి ఏడుకు పెరిగింది. రెండు రోజుల నుంచి గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. శిథిలాల నుంచి 12 మందిని రక్షించగా, భవన యజమాని హరిరామ్‌ను రాజస్థాన్‌లోని భివాడిలో ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి రేఖా గుప్తా రెండవ రోజున ఘటనా స్థలాన్ని మళ్లీ సందర్శించారు.

# ఉద్యోగుల ఆందోళనలను పరిష్కరిస్తాం


## ఇస్రో ప్రైవేటీకరణపై సంస్థ చైర్మన్ నారాయణ్ స్పష్టీకరణ



**బెంగళూరు:** ఇస్రో ప్రైవేటీకరణపై ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనకు ఆ సంస్థ చైర్మన్ వి. నారాయణ్ తెరదించారు. ఇస్రోను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదన్నారు. తమ సంస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రైవేటీకరణపై వస్తున్న ఆందోళనలను తోసిపుచ్చారు. భారతదేశ అంతరిక్ష వ్యవస్థను విస్తరించేందుకు తాము ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. తమ తయారీ, నిర్వహణ కార్యకలాపాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే ప్రతిపాదనపై అధికారిక వివరణ కోరుతూ ఇస్రోలోని తొమ్మిది ఉద్యోగుల సంఘాలు సెప్టెంబర్ 4న చైర్మన్‌కు లేఖ రాసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు స్పేస్ ఎక్స్‌పో (పిఎస్‌ఎక్స్) తొమ్మిదవ ఎడిషన్ ప్రారంభోత్సవం తర్వాత విలేకరులతో మాట్లాడిన నారాయణన్, భారత దేశ అంతరిక్ష కార్యక్రమం సుమారు 64–65 ఏళ్ల నాటిదని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని సామాన్యులకు సేవలందిస్తున్న 56 అంతరిక్ష ఆస్తులు (ఉపగ్రహాలు వంటివి) అంతరిక్షంలో ఉన్నప్పటికీ, ఇంకా భారీ సంఖ్యలో వీటి అవసరం ఉందని ఆయన చెప్పారు. ఆరేళ్ల క్రితం అంతరిక్ష రంగ సంస్కరణలు ప్రారంభమైన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ సంస్కరణల ప్రకారం 'ప్రైవేట్ రంగానికి, స్టార్టప్ కంపెనీలకు చేయూతనిస్తూ, అంతరిక్ష వ్యవస్థను వృద్ధి చేయాల్సిన బాధ్యత మాపై ఉంది' అని ఆయన అన్నారు. 'వాస్తవానికి, పిఎస్‌ఎల్‌వి లేదా జిఎస్‌ఎల్‌వి ప్రయోగం జరిగినప్పుడల్లా, అందులో దాదాపు 80 శాతం బడ్జెట్ భారతీయ పరిశ్రమలలోనే పెట్టుబడిగా పెట్టబడుతుంది. మొత్తం 450 పరిశ్రమలు మా కోసం పనిచేస్తున్నాయి' అని ఆయన తెలిపారు. ఉద్యోగుల సంఘాలు వ్యక్తం చేసిన ఆందోళనలపై నారాయణన్ స్పందిస్తూ 'నా సహచరులకు ఉన్న ఆందోళనలు కచ్చితంగా సమంజసమైనవే. వాటిపై స్పష్టత ఇవ్వడం మా బాధ్యత. భారతదేశం పెరుగుతున్న అంతరిక్ష ఆశయాలకు అనుగుణంగా ప్రయోగాల సంఖ్యను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉంది' అని అన్నారు. దేశానికి ఏడాదికి సుమారు 50 లాంచ్ వెహికల్స్ (ప్రయోగ వాహనాలు) అవసరం ఉందని, ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఇస్రో ప్రైవేటీకరణకు గురికాలేదని, అది ప్రభుత్వ సంస్థగానే కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. 'ఇది ప్రభుత్వ పెట్టుబడితో నడిచే సంస్థ, మేము ఇక్కడే పనిచేస్తున్నాము. అయితే ఇప్పుడు మా కార్యకలాపాలు చాలా పెరిగాయి. దేశంలో అంతరిక్ష వ్యవస్థ, అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది' అని ఆయన అన్నారు. ఇస్రోలో భిన్నాభిప్రాయాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయన్న ప్రశ్నకు స్పందిస్తూ, 'మేము ఉద్యోగులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేస్తాము' అని నారాయణన్ చెప్పారు. ఏడాదికి 50 ప్రయోగాలు చేపట్టాలనే లక్ష్యం సాధ్యమేనా అన్న అంశంపై మాట్లాడుతూ, తాను 43 ఏళ్ల క్రితం ఇస్రోలో చేరినప్పుడు మూడేళ్లకు ఒకసారి మాత్రమే ప్రయోగం జరిగేదని ఆయన గుర్తుచేశారు. 'అనేక కార్యకలాపాలు జరుగుతున్నాయి. బహుశా బయటి ప్రపంచానికి ఒకటి లేదా రెండు విషయాలు మాత్రమే తెలిసి ఉండవచ్చు, కానీ వాటన్నింటినీ ఇస్రో స్థాయిలో ముందుకు తీసుకువెళ్లడం మా బాధ్యత. ఏడాదికి యాభై ప్రయోగాలు చేయడం అనేది వాస్తవ రూపం దాల్చబోతోంది' అని ఆయన అన్నారు; అంతేకాకుండా, ఈ లక్ష్యాన్ని భారతీయులే భారతదేశంలో సాధిస్తారని ఆయన పేర్కొన్నారు.

# వెంటిలేటర్‌పై పార్లమెంట్ సమావేశాలు

- డీలిమిటేషన్ బిల్లుల ఆమోదానికి పాకులాడుతున్న అమిత్ షా
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మండిపాటు



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ప్రొరోగ్ చేయడంలో జాప్యంపై కాంగ్రెస్ మండిపడింది. డీలిమిటేషన్ బిల్లులను ఆమోదింపజేసుకోవడానికి, హోం మంత్రి మూడింట రెండు వంతుల మెజారిటీ కోసం ఇంకా పాకులాడుతున్నారా అని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. పార్లమెంటును నిరవధికంగా వాయిదా వేసి నేటికి సరిగ్గా 25 రోజులు అయినా, దానిని ఇంకా ప్రొరోగ్ చేయలేదు అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు. సాధారణంగా నిరవధిక వాయిదా వేసిన 3–4 రోజుల తర్వాత ప్రొరోగేషన్ జరుగుతుంది. కాగా, 'డీలిమిటేషన్ బిల్లులను ఆమోదింపజేయడానికి హోం మంత్రి ఇప్పటికీ లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ కోసం నానా తంటాలు పడుతుండటంతో 2026 వర్షాకాల సమావేశాలు వెంటిలేటర్‌పై ఉంచబడ్డాయి' అని అన్నారు. తన బెదిరింపులు, భయపెట్టే రాజకీయాలు హద్దులు దాటాయన్న వాస్తవాన్ని ఆయన అంగీకరించడానికి ఇంకెంత కాలం పడుతుందిని నిలదీశారు. ఆగస్టు 13న లోక్‌సభ, రాజ్యసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఏప్రిల్ 17న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అమలు కోసం నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో ఓడిపోవడంతో మోదీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. లోక్‌సభలో 528 మంది ఎంపిలలో, 298 మంది అనుకూలంగా ఓటు వేయగా, 230 మంది వ్యతిరేకించారు. మూడింట రెండు వంతుల మెజారిటీకి ఈ బిల్లుకు 352 ఓట్లు అవసరం.


# మహిళలపట్ల దుర్భాషలాడితే సహించేది లేదు: సిఎం విజయ్



**చెన్నై :** తమిళనాడులో ప్రతిపక్ష డిఎంకెకు పరోక్షంగా ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ గట్టి హెచ్చరిక చేశారు. మహిళలను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత దాడులు, ద్వంద్వార్థ దూషణలు, అవమానకరమైన భాషను ఉపయోగించడం వంటి వాటిపై తక్షణమే, రాజీలేని చట్టపరమైన పరిణామాలు ఉంటాయన్నారు. సోమవారం ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి జె. జయలలిత ఎదుర్కొన్నట్లు ఆరోపించబడిన అవమానాన్ని గుర్తుచేసుకున్నారు. మహిళా ప్రముఖులకు సంబంధించిన వివాదాల మధ్య జరుగుతున్న వ్యక్తిగత దాడులను ఖండించారు. హోంశాఖకు నిధుల కేటాయింపుపై తాను నిర్వహించిన అసెంబ్లీ చర్చను విజయ్ ముగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజా మర్యాద, రాజకీయ నైతికతపై తన వైఖరిని నొక్కిచెప్పడానికి ఇద్దరు ప్రముఖ మహిళా నాయకులను దివంగత ముఖ్యమంత్రి జె. జయలలిత, నటి త్రిషలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రస్తావించారు. ఇటీవలే డిఎంకె త్రిషను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. 1989లో డిఎంకె అధికారంలో ఉన్నప్పుడు, దివంగత జయలలిత అసెంబ్లీ లోపల ఎదుర్కొన్నట్లు ఆరోపించబడిన దూషణలు, శారీరక అవమానాలను సభ్యులకు గుర్తుచేస్తూ ఆమెను నేరుగా ప్రస్తావించారు. ఇలాంటి అవమానకరమైన రాజకీయ ఉదాహరణలు మళ్లీ పునరావృతం కాకూడదని పేర్కొంటూ గత పద్ధతులను ఉటంకిస్తూ విషపూరితమైన శాసనపరమైన ప్రవర్తనను సమర్థించలేమని ఆయన ప్రకటించారు.

# నవంబర్ 30కల్లా నివేదిక సమర్పించాల్సిందే

## ఆరావళిపై కమిటీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్



**న్యూఢిల్లీ:** ఆరావళి పర్వత శ్రేణి పరిధి, నిర్వచనం, పరిరక్షణకు సంబంధించిన తుది నివేదికపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నివేదిక సమర్పించేందుకు మరో ఆరు నెలల గడువు కావాలని హైపవర్ కమిటీ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. నవంబర్ 30లోగా తుది నివేదికను సమర్పించాలని డెడ్‌లైన్ విధించింది. గడువులోగా నివేదిక ఇవ్వడంలో విఫలమైతే మొత్తం కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ ఏర్పాటు చేస్తామని హెచ్చరించింది. ఆరావళి పర్వత శ్రేణి నిర్వచనం, దాని పరిధి, పర్యావరణ పరిరక్షణ, ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు కొన్ని నెలల క్రితం కమిటీని ఏర్పాటు చేసింది. ఆరావళి ప్రాంతాన్ని ఏ విధంగా గుర్తించాలి? ఏ ప్రాంతాలను రక్షణ పరిధిలోకి తీసుకురావాలి? మైనింగ్‌పై ఎలాంటి నియంత్రణలు ఉండాలి? అనే అంశాలపై కమిటీ ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది. తుది నివేదిక సమర్పించేందుకు కమిటీకి గతంలో ఇచ్చిన గడువు ఆగస్టు 31తో ముగిసింది. అయితే ఆ అంశంపై సమగ్రంగా, భవిష్యత్తులో కూడా సమర్థించగలిగే విధంగా నివేదిక సిద్ధం చేయాలంటే మరింత సమయం అవసరమని కమిటీ పేర్కొంది. అందులో భాగంగా మరో ఆరు నెలల గడువు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరింది. అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. అయితే ఆ అభ్యర్థనపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం ఆ వ్యవహారాన్ని విచారించింది. కమిటీ కోరిన ఆరు నెలల గడువును ఇవ్వడానికి నిరాకరించింది. ఆరావళి అంశాన్ని మరింత కాలం వాయిదా వేయడం సరికాదని స్పష్టం చేసింది. కమిటీ అవసరమైతే రాత్రింబవళ్లు పనిచేసి నివేదిక సిద్ధం చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నవంబర్ 30వ తేదీలోగా తుది నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రెండు నెలల సమయంలో నివేదిక ఇవ్వలేకపోతే ప్రస్తుత కమిటీని పూర్తిగా రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ఆరావళి అంశం ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవహారాన్ని ఇకపై పెండింగ్‌లో ఉంచలేమన్న సంకేతాన్ని కోర్టు ఇచ్చింది. విచారణ సందర్భంగా కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. ఇప్పటికే ఒక మధ్యంతర నివేదిక సిద్ధమైందని కోర్టుకు తెలిపారు. అయితే దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి, మధ్యంతర నివేదిక కాకుండా తుది నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. ఆరావళి ప్రాంతంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను పూర్తిస్థాయిలో తెలుసుకోవాల్సి ఉందని వివరించారు. ముఖ్యంగా ప్రభావిత వర్గాలకు తగినంత సమయం ఇచ్చి వారి అభిప్రాయాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందని, మరింత సమయం అవసరమవుతుందని కోర్టుకు చెప్పారు.గిరిజనుల అభిప్రాయాలు తీసుకోవాలి అయితే రాజస్థాన్, గుజరాత్‌లలోని గిరిజన సమాజాలతో పాటు ఆరావళి ప్రాంతానికి సంబంధించిన అన్ని వర్గాల అభిప్రాయాలను కమిటీ తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. అవసరమైతే అత్యవసర అంశాలపై విడివిడిగా మధ్యంతర నివేదికలను కూడా సమర్పించవచ్చని తెలిపింది. తద్వారా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలపై కోర్టు విడిగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

# డివైడర్‌ను ఢీకొట్టి పికప్ వాహనం బోల్తా

## 12 మంది దుర్మరణం, యుపిలోని భాగ్‌పట్ జిల్లాలో ఘటన



**భాగ్‌పట్ :** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. భాగ్‌పట్ జిల్లాలో రాజస్థాన్ నుండి బుదౌన్‌కు ప్రయాణికులతో వెళ్తున్న ఒక పికప్ వాహనం రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 12 మంది మరణించారు. డజనుకు పైగా వ్యక్తులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలను నిర్ధారించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సిఎంఒ) డాక్టర్ తీరథ్ లాల్ పిటిఐకి తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో ఖేక్రా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ వాహనం బోల్తా పడిందని పోలీసులు తెలిపారు. 32 మంది ప్రయాణికులతో వెళ్తున్న వాహనం బోల్తా పడిందన్న సమాచారం అందిన వెంటనే 'డయల్ 112' కు చెందిన నాలుగు పోలీస్ రెస్పాన్స్ వాహనాలు, అంబులెన్స్ సేవలు, ఖేక్రా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సూరజ్ రాయ్ తెలిపారు. గాయపడిన వారిని ఖేక్రా, భాగ్‌పట్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన ప్రయాణికుడు కున్వర్ పాల్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులలో చాలామంది నిద్రిస్తున్నారు. అకస్మాత్తుగా పెద్ద శబ్దం వచ్చి వాహనం బోల్తా పడింది, ఆ తర్వాత అక్కడి నుండి ఆర్తనాదాలు వినిపించాయి అని పాల్ చెప్పారు. వెనుక నుండి మరో వాహనం ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెప్పినట్లు ఎస్‌పి రాయ్ తెలిపారు. అయితే, ప్రమాదానికి అసలు కారణం ఏమిటనే దానిపై పోలీసులు ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మరణించిన, గాయపడిన వారి కుటుంబ సభ్యులను సంప్రదించడానికి, వారికి అవసరమైన సహాయం అందించడానికి కూడా కృషి చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

# మహిళలకు చట్టసభల్లో భారీగా పెరగనున్న ప్రాతినిధ్యం

## మహిళలు ఎల్లప్పుడూ మార్పును తీసుకువచ్చే శక్తిగా నిలిచారని కొనియాడిన లోక్‌సభ స్పీకర్ ఓమ్‌బిర్లా




**న్యూఢిల్లీ :** రానున్న కాలంలో మహిళలకు చట్టసభల్లో భారీ ప్రాతినిధ్యం వహిస్తుందని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా చెప్పుకొచ్చారు. రాష్ట్ర శాసనసభలు, లోక్‌సభలో మహిళలకు కల్పించనున్న 33 శాతం రిజర్వేషన్ కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వారికి లభిస్తుందన్న విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. ఫరీదాబాద్‌లో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధుల కోసం నిర్వహించిన రెండు రోజుల సామర్థ్య పెంపు వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి దేశ నిర్మాణం వరకు, రాజ్యాంగ రచన నుండి దేశాన్ని ముందుకు నడిపించడం వరకు— భారతదేశ చరిత్ర, వారసత్వంలో మహిళలు ఎల్లప్పుడూ మార్పును తీసుకువచ్చే శక్తిగా నిలిచారని బిర్లా పేర్కొన్నారు. 'ఇప్పటికే 33 శాతం రిజర్వేషన్ ఉంది, కానీ రాబోయే కాలంలో రాష్ట్రాలు, శాసనసభలు, లోక్‌సభలో మహిళలు ఆ శాతం కంటే మించి నాయకత్వం వహిస్తారు' అని బిర్లా అన్నారు. సామాజిక, రాజకీయ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళల నాయకత్వం ఇప్పుడు కనిపిస్తోందని ఆయన చెప్పారు. మహిళలు నాయకత్వం వహించని రంగం దాదాపు ఏదీ లేదని, సామాజిక సేవ, ప్రభుత్వ సేవలు, ప్రైవేట్ కంపెనీలు, సామాజిక నాయకత్వం లేదా రాజకీయ నాయకత్వం... ఇలా ప్రతి రంగంలోనూ మహిళలు ముందున్నారని బిర్లా అన్నారు.'భారతదేశ రాష్ట్రపతి కూడా ఒక మహిళే. సమాజంలో అట్టడుగున ఉన్నవారితో సహా ప్రజలకు సేవ చేయడానికి ఆమె తన జీవితాన్ని అంకితం చేశారు. నేడు ఆమె కేవలం మహిళా సమాజానికే కాకుండా, దేశం మొత్తానికి నాయకత్వం వహిస్తున్నారు' అని ఆయన పేర్కొన్నారు.

# భారత్ జోడో యాత్రకు నాలుగేళ్లు

- 'మన్ కీ బాత్' ఉపన్యాసం ఇవ్వడానికి కాదు..
- 'జనతా కీ చింత'ను వినడానికి ఉద్దేశించింది : కాంగ్రెస్


ఫైల్ ఫొటో

**న్యూఢిల్లీ:** కాంగ్రెస అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలోని నిర్వహించిన 'భారత్ జోడో యాత్ర'కు సోమవారంతో నాలుగేళ్లు పూర్తయ్యాయి. ఈ యాత్ర కొత్త ఆశలను నింపిన ఒక 'నిర్ణయాత్మక మలుపు'గా కాంగ్రెస్ ప్రశంసించింది. ఇది 'మన్ కీ బాత్' ఉపన్యాసం ఇవ్వడానికి కాదని, 'జనతా కీ చింత'ను వినడానికి ఉద్దేశించినదని పేర్కొంది. దాదాపు 120 మంది ఇతర భారత్ యాత్రికులతో కలిసి ఈ 'మహా యాత్ర'ను ప్రారంభించే ముందు కన్యాకుమారిలోని వివేకానంద స్మారక చిహ్నాన్ని రాహుల్‌గాంధీ సందర్శించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ తెలిపారు. 'కన్యాకుమారిలో ప్రారంభమై, 145 రోజుల పాటు 12 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల గుండా 4080 కిలోమీటర్లు ప్రయాణించి, శ్రీనగర్‌లో జరిగిన ఉద్వేగభరితమైన ర్యాలీతో ముగిసిన ఈ పాదయాత్ర, సమకాలీన భారత రాజకీయాలలో ఒక పరివర్తనాత్మక ఘట్టం' అని రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, అధికమవుతున్న సామాజిక ధ్రువీకరణ,, బలపడుతున్న రాజకీయ నిరంకుశత్వం పట్ల ఆందోళన చెందుతున్న లక్షలాది మంది భారతీయుల మద్దతును, అండను ఈ యాత్ర పొందిందని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగ సూత్రాలు, నిబంధనలు, ఆచరణలు, విధానాలపై ఆర్‌ఎస్‌ఎస్/బిజెపి చేస్తున్న వ్యవస్థాగత దాడికి సైద్ధాంతిక సవాలు విసరడమే ఈ పాదయాత్ర ప్రాథమిక ఉద్దేశ్యమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్నారు. కొత్త ఆశను నింపి, కొత్త శక్తిని ప్రసాదించి, కొత్త సంకల్పాన్ని ప్రేరేపించిన ఆ నిర్ణయాత్మక మలుపును ఈ రోజు మనం స్మరించుకుంటున్నామన్నారు. భారత జోడో యాత్ర సమాజంలో ఒక విప్లవాన్ని రగిలించిందని కాంగ్రెస్ మరో ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రశంసించారు. 'చారిత్రాత్మక భారత్ జోడో యాత్ర 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కోట్లాది మంది భారతీయులతో నేను కలుస్తున్నాను. మూడు మహాసముద్రాల సంగమస్థానంలో ప్రారంభమైన ఈ యాత్ర, కోట్లాది మంది భారతీయుల కలయికతో ముగిసింది' అని ఆయన ఎక్స్ ఛానెల్‌లో అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో జరిగిన ఈ యాత్ర మోదీ ప్రభుత్వపు అబద్ధపు ప్రచారాన్ని బట్టబయలు చేసిందని, ప్రేమ, లౌకికవాదం, సమానత్వం, రాజ్యాంగ విలువల సందేశాన్ని భారతదేశంలోని ప్రతి మూలకు తీసుకెళ్లే ఏకైక పార్టీ తమదేనని ప్రజలకు అర్థమయ్యేలా చేసిందని ఆయన అన్నారు. అన్యాయం, ద్వేషానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో ప్రజలను ఏకం చేయగల నాయకుడు ఒక్కరే ఉన్నారన్న విషయం స్పష్టమైందని వేణుగోపాల్ పేర్కొన్నారు. తమ కలలు సాకారమయ్యే క్షణం కోసం, తాము ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఒక సానుభూతిపరులైన, నైతిక విలువలు కలిగిన ప్రభుత్వం పరిష్కరించే సమయం కోసం భారతదేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది అని వేణుగోపాల్ చెప్పారు.


తెలంగాణా ప్రభుత్వము

భూ సేకరణ అధికారి మరియు సబ్- కలెక్టర్, కల్లూరు వారి రూఢీ ప్రకటన

ఫారం - 7

(చూడుము సబ్ రూల్ 1 రూల్ - 25, సెక్షన్ - 19(1) చట్టము - 30/2013)

జిల్లా గెజిట్ నెం. A3/76/2026 — తేది: 02.09.2026
కలెక్టర్ ఫైల్ నెం. జి1/76169/2024 — తేది: 01.09.2026
భూ.సే. అధికారి ఫైల్ నెం. A/1201/2025 — తేది: 29.08.2026

తెలంగాణా ప్రభుత్వం ఖమ్మం గారు దిగువ నిర్దిష్ట పరిచిన ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి, జిల్లా కలెక్టర్ / మండలములోని బయ్యన్నగూడెం గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము ఎ.12.11 1/4 గుం. నిమిత్తం అనగా SRLIP (సీతారామ లిఫ్ట్ నీటిపారుదల ప్రాజెక్టు) కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నందున భావించనైనది.

కావున ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలములోని బయ్యన్నగూడెం గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము ఎ.12.11 1/4 గుం., గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి, జారి చేయనైనది (డిక్లరేషన్) రూఢీ ప్రకటన, భూసేకరణ నిమిత్తం

షెడ్యూలు

గ్రామం : బయ్యన్నగూడెం — మండలం : పెనుబల్లి — జిల్లా : ఖమ్మం

| క్ర.సం. | సర్వే నం. | భూమి రకం | భూమి స్థితి | సేకరించవలసిన విస్తీర్ణం ఎ.గుం. | అనుభవదారు / పట్టేదారు యొక్క పేరు మరియు చిరునామా | హద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు కట్టడములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 126/2 | పట్టా | మెట్ట | 0-14 | గుగులోతు కృష్ణ తండ్రి: ధర్మయ్య గుగులోతు వెంకటేశ్వరరావు తండ్రి: ధర్మయ్య | 126 | 126 | 126 | 126 | మామిడి చెట్లు -1, యూకలిప్టస్ చెట్లు - 17, ఓపెన్ బావి - 1 |
| 2 | 126/2 | పట్టా | మెట్ట | 1-08 | గుగులోతు బుద్ధయ్య తండ్రి: థావ్ | 126 | 126 | 126 | 126 | పామ్ ఆయిల్ చెట్లు - 6 |
| 3 | 126/2 | పట్టా | మెట్ట | 0-02 1/2 | ఆలగోజు నరసింహారావు తండ్రి పెద్ద స్వామి | 126 | 126 | 126 | 126 | మామిడి చెట్లు - 4, పైప్ లైన్, డ్రిప్ వ్యవస్థ |
| 4 | 126/3 | పట్టా | మెట్ట | 1-21 | ఆలగోజు నరసింహారావు తండ్రి పెద్ద స్వామి | 126 | 126 | 126 | 126 | మామిడి చెట్లు - 120, పైప్ లైన్, డ్రిప్ వ్యవస్థ, కంచె, బోరు, పైపులు |
| 5 | 126/3 | పట్టా | మెట్ట | 0-03 | శ్రీధరాల మౌనిక భర్త: నాగరాజు | 126 | 126 | 126 | 126 | పామ్ ఆయిల్ చెట్లు - 5, పైపై లైన్, డ్రిప్ వ్యవస్థ, బోరు, కంచె |
| 6 | 126/4 | పట్టా | మెట్ట | 0-07 1/2 | శ్రీధరాల మౌనిక భర్త: నాగరాజు | 126 | 126 | 126 | 126 | పామ్ చెట్లు - 12, పైపైన్, కంచె, డ్రిప్ వ్యవస్థ |
| 7 | 126/4 | పట్టా | మెట్ట | 0-00 1/2 | డొంక | 126 | 126 | 126 | 126 | |
| 8 | 126/4 | పట్టా | మెట్ట | 0-10 | ఆలగోజు చిన్న స్వామి తండ్రి: రాములు | 126 | 126 | 126 | 126 | పామ్ చెట్లు - 8, పైపైన్, కంచె, ఇనుప గేట్ |
| 9 | 126/4 | పట్టా | మెట్ట | 1-09 | అలవాల వెంకటరెడ్డి తండ్రి: రాఘవ రెడ్డి | 126 | 126 | 126 | 126 | మామిడి చెట్లు - 60, అకా పామ్ చెట్లు - 1000, కొబ్బరి చెట్లు - 160, పైప్లైన్, నీటి కుంట, తాగునీటి కుంట |
| 10 | 126/5 | పట్టా | మెట్ట | 0-18 | అలవాల వెంకటరెడ్డి తండ్రి: రాఘవ రెడ్డి | 126 | 126 | 126 | 126 | కొబ్బరి చెట్లు - 40, మామిడి చెట్లు - 20, అరెకా పామ్ చెట్లు - 500 |
| 11 | 126/5 | పట్టా | మెట్ట | 0-12 | దెందుకూరి ముత్తయ్య తండ్రి: రామచంద్రయ్య | 126 | 126 | 126 | 126 | పామ్ చెట్లు - 33, డ్రిప్ లైన్, కరెంట్ స్తంభాలు - 2, ట్రాన్స్ఫార్మర్ - 1 |
| 12 | 126/5 | పట్టా | మెట్ట | 0-12 | దెందుకూరి నాగేశ్వర రావు తండ్రి: రామచంద్రయ్య | 126 | 126 | 126 | 126 | టీక్ చెట్లు 15, పామ్ ఆయిల్ చెట్లు - 13, పైపై లైన్ డ్రిప్ సిస్టం - 1 |
| 13 | 126/5 | పట్టా | మెట్ట | 0-35 | రావి హనుమంతరావు తండ్రి: గోపాల్ రావు | 126 | 126 | 126 | 126 | మామిడి చెట్లు - 15, డ్రిప్ సిస్టం పైప్‌లైన్ - 1 |
| 14 | 108/2 | పట్టా | మెట్ట | 0-06 | రావి హనుమంతరావు తండ్రి: గోపాల్ రావు | 126 | 126 | 126 | 107 | టీక్ చెట్లు - 8, నిమ్మ చెట్లు - 15, డ్రిప్ సిస్టం - 1 |
| 15 | 108/2 | పట్టా | మెట్ట | 0-19 | నెల్లూరి శ్రీదేవి భర్త: రాజేంద్ర ప్రసాద్ | 126 | 126 | 126 | 107 | మామిడి చెట్లు - 15 |
| 16 | 107/2 | పట్టా | మెట్ట | 0-00 1/4 | నెల్లూరి శ్రీదేవి భర్త: రాజేంద్ర ప్రసాద్ | | | | | మామిడి చెట్లు - 2 |
| 17 | 126/6 | పట్టా | మెట్ట | 0-08 1/2 | నెల్లూరి శ్రీదేవి భర్త: రాజేంద్ర ప్రసాద్ | 126 | 126 | 126 | 126 | మామిడి చెట్లు - 4 |
| 18 | 106/2 | పట్టా | మెట్ట | 0-14 | నెల్లూరి శ్రీదేవి భర్త: రాజేంద్ర ప్రసాద్ | 107 | 105 | 126 | 126 | మామిడి చెట్లు - 10 |
| 19 | 105/2 | పట్టా | మెట్ట | 0-05 1/4 | నెల్లూరి శ్రీదేవి భర్త: రాజేంద్ర ప్రసాద్ | 106 | 104 | 109 | 126 | మామిడి చెట్లు - 3 |
| 20 | 105/2 | పట్టా | మెట్ట | 0-09 3/4 | పులివర్తి సత్యం తండ్రి: ఆదయ్య | 106 | 104 | 109 | 126 | పామ్ ఆయిల్ చెట్లు - 15, డ్రిప్ సిస్టం పైపైన్ - 1 |
| 21 | 104/2 | పట్టా | మెట్ట | 0-10 3/4 | పులివర్తి సత్యం తండ్రి: ఆదయ్య | 105 | 84 | 103, 109 | 126 | పామ్ ఆయిల్ చెట్లు - 20, డ్రిప్ పైపై లైన్ సిస్టం - 1 |
| 22 | 104/2 | పట్టా | మెట్ట | 0-00 1/2 | కొమటి సాధ్విక్ వెనహరి తండ్రి: రవి | 105 | 84 | 103, 109 | 126 | మామిడి -4 టేకు -18 18 మారేడు - 1 సిన్డుగు -1 |
| 23 | 104/2 | పట్టా | మెట్ట | 0-24 3/4 | కొమ్మినేని కీర్తి కిరణ్ తండ్రి: సంతోష్ | 105 | 84 | 103, 109 | 126 | టీక్ చెట్లు - 12, పామ్ ఆయిల్ చెట్లు - 32, బోర్వెల్ డ్రిప్ సిస్టం - 1 |
| 24 | 126/7 | పట్టా | మెట్ట | 0-23 1/2 | కొమ్మినేని కీర్తి కిరణ్ తండ్రి: సంతోష్ | 126 | 126 | 126 | 126 | మామిడి చెట్లు - 3, పామ్ ఆయిల్ చెట్లు - 28, డ్రిప్ సిస్టం పైప్‌లైన్ - 1 |
| 25 | 133/2 | పట్టా | మెట్ట | 0-08 | కొమ్మినేని కీర్తి కిరణ్ తండ్రి: సంతోష్ | 126 | 134 | 126 | 132 | చింత చెట్టు - 1, పామ్ ఆయిల్ చెట్లు - 14 |
| 26 | 133/2 | పట్టా | మెట్ట | 0-00 1/2 | డొంక | 126 | 134 | 126 | 132 | - |
| 27 | 133/2 | పట్టా | మెట్ట | 0-03 | వేనుగులేటి మురళి తండ్రి: పార్థసారథి | 126 | 134 | 126 | 132 | మామిడి చెట్లు - 3 |
| 28 | 133/2 | పట్టా | మెట్ట | 0-14 1/2 | కన్నపోగు శ్రీను తండ్రి: మల్లయ్య | 126 | 134 | 126 | 132 | యూకలిప్టస్-20 |
| 29 | 133 /2/2 | పట్టా | మెట్ట | 0-06 | కన్నపోగు శ్రీను తండ్రి: మల్లయ్య | 126 | 137 | 131 | 138 129 | యూకలిప్టస్-10 |
| 30 | 133 /2/2 | పట్టా | మెట్ట | 0-15 | వోగ్గు పాకీరారెడ్డి తండ్రి: బసివి రెడ్డి | 126 | 137 | 131 | 138 129 | యూకలిప్టస్- 1000 |
| 31 | 135 /2 | పట్టా | మెట్ట | 0-05 1/2 | వోగ్గు పాకీరారెడ్డి తండ్రి: బసివి రెడ్డి | 131 | 134 | 132 | 130 | యూకలిప్టస్- 200 |
| 32 | 135 /2 | పట్టా | మెట్ట | 0-18 | ముత్తం అనిత భర్త: విష్ణు | 131 | 134 | 132 | 130 | పామ్ ఆయిల్ చెట్లు - 28, డ్రిప్ సిస్టం పైపైన్ -1 |
| 33 | 130 /2 | పట్టా | మెట్ట | 0-00 1/2 | ముత్తం అనిత భర్త: విష్ణు | 126 | 137 | 131 | 138 129 | - |
| 34 | 130 /2 | పట్టా | మెట్ట | 0-00 1/2 | అల్లా రామకోటయ్య తండ్రి: చిన్న నరసయ్య | 126 | 137 | 131 | 138 129 | - |
| 35 | 130 /2 | పట్టా | మెట్ట | 0-08 | వాకదాని గోవిందు తండ్రి: శ్రీరాములు | 126 | 137 | 131 | 138 129 | - |
| 36 | 137 /2 | పట్టా | మెట్ట | 0-00 1/2 | వాకదాని గోవిందు తండ్రి: శ్రీరాములు | 130 | 136 | 131 135 | 138 | - |
| 37 | 137 /2 | పట్టా | మెట్ట | 0-16 1/4 | గోదా శ్రీనివాస రావు తండ్రి: నారాయణ స్వామి | 130 | 136 | 131 135 | 138 | మామిడి చెట్లు - 20 |
| 38 | 137 /2 | పట్టా | మెట్ట | 0-00 1/4 | దేవరపల్లి నరసింహ రావు తండ్రి: రామరావు | 130 | 136 | 131 135 | 138 | మొక్కజొన్న పంట |
| | మొత్తం : 12.11 1/4 | | | | | | | | | |

భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుదదరణ చట్టం 2013 (నెం.30/2013)లోని 15 ప్రకారం పై భూ సేకరణ పై ఎటువంటి అభ్యంతరములు నమోదు కాలేదు. కావున రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. భూసేకరణ కారణంగా ఎవరూ నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు స్లేట్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా, ఇనుము, కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయపు పని వేళలో కలెక్టరు& జిల్లా మేజిస్ట్రేట్ /ఖమ్మం మరియు భూ సేకరణ అధికారి, సబ్, కలెక్టర్-కల్లూరు వారి కార్యాలయములో పరిశీలించుకోను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- సబ్-కలెక్టర్, కల్లూరు
సం/- అదనపు కలెక్టర్, ఖమ్మం
సం/- జిల్లా కలెక్టర్, ఖమ్మం

DIPR RO NO. 816 /LA/PP/Advt/Pub/2026-27



## డాక్యుమెంట్లు పోయినవి

ఇందుమూలంగా తెలియ జేయునది ఏమనగా! **శ్రీ జటావత్ రాజేందర్ నాయక్ తండ్రి రెడ్యానాయక్,** నివాసం: ఇ.నెం. 2-100069/ఎ/1, మునగనూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, నేను ఆగస్టు 25వ తారీకున హయత్‌నగర్ నుండి లక్డీకాపూల్ ఆర్టిసి సిటీ బస్సులో ప్రయాణం చేస్తుండగా నా వద్దనున్న ప్లాట్ మరియు భూమి డాక్యుమెంట్లు గల బ్యాగ్ పోయినది. అట్టి బ్యాగ్‌లో డాక్యుమెంట్లు 1) Doc. 5124/2021, 2) Doc. 8964/2022, సబ్ రిజిస్ట్రార్ మునగనూర్, రంగారెడ్డి జిల్లా డాక్యుమెంట్లు మిస్ కావడం జరిగింది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబరు తెలియజేయగలరు.

ఇట్లు
**జటావత్ రాజేందర్ నాయక్**
**తండ్రి రెడ్యానాయక్,**
**కేతావత్ సరస్వతి**
**భర్త రాజేందర్ నాయక్.**
**సెల్ : 9182834773**



## PUBLIC NOTICE

**(FOR PURCHASE OF Villa (Plot NO- 72), in Sy Nos. 372/Part, 377/Part, 372/E1, 372/E2, 372/E3, 372/E4, 372/F2 & 372/T, in "GOOD TIME'S LAKE SIDE ENCLAVE" of ISNAPUR Municipality, PATANCHERU Mandal, SANGAREDDY District, Telangana.)**


General public is here by informed that my client **SRI. MANDAPURAM HARISH, S/o. SRI. MANDAPURAM GOVIND RAO,** R/o. Taranagar, Serilingampally, R.R. district, Telangana, has entered into an agreement of sale, for purchase of Villa (Plot-72) in Sy.Nos. 372/Part, 377/Part, 372/E1, 372/E2, 372/E3, 372/E4, 372/F2 & 372/T, total admeasuring **167.00 Sq.yrds** with built up area **979 Sft** Situated at "GOOD TIME'S LAKE SIDE ENCLAVE" of ISNAPUR Municipality, PATANCHERU Mandal, SANGA REDDY District, Telangana State Pincode - 502307. Any person(s) or institution(s) have any objection / claim / rights over the property for the saidtransaction may approach undersigned with in (10 days) with all relevant papers from the date of this publication. No claim will be entertained thereafter and my client shall proceed for registration.

Sd/-
**M Venkatesham**
**Advocate**

Office: # Plot 39, H.No. 5-122/39, R.R Homes, Ameenpur, Sangareddy District, Hyderabad- 502032, Telangana.
**Ph: 9032335965, 9603656676.**

# 81 ఏళ్ళ చరిత్రలో జర్మనీ మితవాదుల ఘన విజయం

- అధికారానికి ఆమడదూరంలో ఆగిపోయిన ఎఎఫ్‌డి
- అధికారం వస్తే వలస ప్రజలను బహిష్కరిస్తాం
- ఎఎఫ్‌డి నాయకుల ప్రకటన
- ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌కు ఎదురుదెబ్బ






**బెర్లిన్:** జర్మనీలోని అతిపెద్ద రాష్ట్రాలలో ఒకటైన సాక్సోనీ–అన్హాల్ట్‌లో జరిగిన ఎన్నికలలో పచ్చిమిత వాద ఎ.ఎఫ్.డి (ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ)పార్టీ దేశంలో అధికారపార్టీని వెనక్కునెట్టి, జాత్యాహంకార మితవాద చరిత్రను తిరగరాసింది. హిట్లర్ కాలం తర్వాత మళ్ళీ 81 ఏళ్ళ చరిత్రలో మితవాదులు ఘన విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి వారికి మూడుస్థానాల బలం తగ్గింది. అధికార పీఠానికి ఆమడ దూరంలో నిలబడిపోయినప్పటికీ ఎ.ఎఫ్.డి బీరాలు పలుకుతోంది. ఇతరుల మద్దతు కోరుతోంది.కానీ దేశంలో ప్రధాన పార్టీలు ఎ.ఎఫ్.డితో కలిసి పనిచేసేందుకు నిరాకరిస్తున్నాయి.83 స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో ఆ పార్టీకి 39 స్థానాలే వచ్చాయి.
రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీలో మితవాదులు ఏ రాష్ట్రంలోనూ అధికారం చేపట్టలేదు. ఇన్నాళ్ళకు గెలిచినాగానీ అధికారానికి దగ్గరగా వచ్చి ఆగిపోయారు.ఎ.ఎఫ్.డి పార్లమెంటరీపార్టీ ఉపనాయకురాలు బీట్రిక్ వాన్‌స్టోర్చ్ మాట్లాడుతూ, ఒకవేళ ఎవ్వరూ మద్దతు ఇవ్వకపోతే మళ్ళీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. సాక్సోనీ–అన్హాల్ట్‌లో ప్రధాన నాయకుడు ఉల్రిచ్ సిగ్మండ్ ఆమె మాటలను సమర్థించారు. అందరితో చర్చలు జరిపి సహాయం అడుగుతామన్నారు.
మితవాదుల విజయంతో జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆయన పెదవి విప్పి మాట్లాడలేదు. బెర్లిన్‌కు పశ్చిమాన ఉన్న ఈ రాష్ట్రంలో 21 లక్షలమంది జనాభా ఉన్నారు. ఐదేళ్ళక్రితం ఈ ప్రాంతంలో ఎ.ఎఫ్.డికి వచ్చిన ఓటింగ్ కంటే రెట్టింపుస్థాయిలో 43.8 శాతం ఓటింగ్‌ను ఈసారి సాధించింది.అధికారంలో ఉన్న ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌కి చెందిన క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ పార్టీకి 17.2 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. కేవలం 15 సీట్లు మాత్రమే గెలుచుకుని ఆ పార్టీ సగానికి సగం ప్రజల మద్దతు కోల్పోయింది.ఇక సెంటర్ లెఫ్ట్ సోషల్ డెమోక్రాట్స్‌కు 9.3 శాతం ఓట్లు, గ్రీన్స్‌పార్టీకి 8.9 శాతం ఓట్లు, వామపక్షాలకు 8.6 శాతం ఓట్లు లభించాయి.క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఫ్రాంజిస్కో హోపర్‌మాన్ క్లుప్తంగా మాట్లాడుతూ, ''ఇది మాకు సంక్లిష్టమైన ఫలితం'' అన్నారు. ఎ.ఎఫ్.డి హనాయకులు ఉల్రిచ్ సిగ్మండ్,ఆలిస్ వీడెల్ ఈ ఫలితాలపై స్పందిస్తూ, ప్రజలు తమకు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. ప్రభుత్వ బాధ్యతలు తీసుకున్న వెంటనే రాష్ట్రంలో అనవసరమైన ఖర్చులన్నీ నిలిపివేస్తామని, దేశం విడిచి వెళ్ళాల్సిన వలస ప్రజలను, నేరస్థులను బహిష్కరిస్తామని ప్రకటించారు.
జర్మనీ పార్లమెంటుకు ముందస్తు ఎన్నికలు వస్తాయని, క్రిస్మస్ వేడుకలలోపు ఫ్రెడరిక్ మెర్జ్‌స్థానంలో కొత్త ఛాన్సలర్ వస్తారని వీడెల్ జోస్యం చెప్పారు.ఉల్రిచ్ సిగ్మండ్ స్పందిస్తూ, ఈ ఎన్నికల్లో ఎఎఫ్‌డి విజయానికి ఫ్రెడరిక్ మెర్జ్ తమకు ప్రధాన ప్రచారకర్తగా పనిచేశారని హేళన చేశారు.ఆయన పదవిలో గడిపే ప్రతిరోజు చాలా ఎక్కువ అన్నారు.
రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మొదటిసారి ఎ.ఎఫ్.డి.పార్టీ సాధించిన ఈ విజయాన్ని దేశంలోని ప్రగతిశీలపార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రెండు రోజుల క్రితం జరిగిన పోలింగ్ సందర్భంగా ఎ.ఎఫ్.డి.పార్టీకి వ్యతిరేకంగా సాక్సోనీ–అన్హాల్ట్ రాష్ట్రంలో తీవ్ర నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఈ పార్టీని అధికారంలోకి రానివ్వకూడదని ప్రదర్శకులు కోరారు. కానీ ముందస్తు సర్వేల అంచనాల ప్రకారం ఎ.ఎఫ్.డి. ఘన విజయం సాధిస్తుందని ముందుగానే అందరికీ తేటతెల్లమైంది.

**దేశద్రోహులే సంతోషిస్తారు:పోలెండ్ ప్రధాని**

ఎ.ఎఫ్.డి. విజయంతో యూరప్‌లో మితవాద వర్గాలు సంబురాలు చేసుకుంటుండగా,పోలెండ్ ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్ ఈ విజయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.''ఎ.ఎఫ్.డి. విజయాన్ని చూసి మూర్ఖులు,దేశద్రోహులు మాత్రమే సంతోషిస్తారు'' అని ఎక్స్ వేదికగా ఘాటు విమర్శలు చేశారు.
ఎ.ఎఫ్.డి. ఘన విజయంతో యూరప్ ఖండవ్యాప్తంగా తీవ్రమైన చర్చకు తెరలేచింది.భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యూరప్‌లో మధ్యేవాద వర్గానికీ,జర్మనీలో పెరుగుతున్న మితవాద, జాత్యాంహంకార ధోరణికి మధ్య చీలిక ఈ ఎన్నికల ద్వారా బహిర్గతమైంది. ఈ పార్టీ కార్యకర్తలు గతంలో హిట్లర్ టోపీలు ధరించి భారీ ప్రదర్శన చేయడం తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది.ఐతే యూరప్‌లో ఉన్న మితవాద పార్టీలు తామే గెలిచినంతగా సంతోషించాయి. ఇక తమ దేశాలలో తమ విజయాలు సాధ్యమని పేర్కొన్నాయి. మరొక తరహా యూరప్ ఏర్పాటు సాధ్యమేనని ఇటలీ ఉప ప్రధానమంత్రి మాటియో సల్వినీ వ్యాఖ్యానించారు.పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంద్రే వెంటూరా దీనిని చారిత్రక విజయంగా అభివర్ణించారు.
13 సంవత్సరాల క్రితం క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ నుండి విడిపోయి ఎ.ఎఫ్.డి ఆవిర్భవించింది.జాతీయ సంప్రదాయవాదాన్ని,పచ్చిమితవాదాన్ని పుణికిపుచ్చుకున్న ఈ పార్టీ ముస్లిం మతాన్ని, వలస ప్రజలను తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.ఎ.ఎఫ్.డి.పార్టీకి జర్మనీ పార్లమెంటు (బుందెస్టాగ్)లో 151 మంది ఎంపీలు ఉండగా, యూరోపియన్ పార్లమెంటులో 15 మంది ప్రతినిధులు ఉన్నారు. జాత్యాహంకారపార్టీగా ముద్రపడినప్పటికీ ఆ పార్టీ నాయకులు ఈ వాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నారు. కానీ దేశంలోని ప్రగతిశీలపార్టీలు,కమ్యూనిస్టులు ఎ.ఎఫ్.డి.ని వెలివేశారు. పార్లమెంటు వేదికపై వీరితో ఎలాంటి కూటమి అనుబంధాలను ప్రగతిశీలపార్టీలు నిర్వహించడంలేదు. 2025 ఫెడరల్ ఎన్నికల తర్వాత జర్మనీ పార్లమెంటులో ఎ.ఎఫ్.డి రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించింది.

# యుద్ధం వాళ్ళు మొదలుపెట్టి ఇరాన్‌పై నిందలా?

**ఇస్మాయిల్ బఖాయి**

**టెహ్రాన్:** అకారణంగా అమెరికా ప్రారంభించిన యుద్ధానికి యావత్ ప్రపంచం మూల్యం చెల్లిస్తోందని ఇరాన్ విదేశీమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయి విమర్శించారు. యుద్ధాన్ని అమెరికాప్రారంభించి ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న కష్టాలకు నింద ఇరాన్‌పై మోపుతోందని విమర్శించారు. యుద్ధం ప్రారంభించిన అమెరికా యావత్ ప్రపంచం మూల్యం చెల్లించాలని కోరుకుంటోందని విమర్శించారు. ఎవరు చేసిన తప్పుకు వారే మూల్యం చెల్లించాలన్నారు.ఎక్స్‌వేదికగా సోమవారం ఆయన ఈ మేరకు పోస్టింగ్ పెట్టారు.ఫిబ్రవరి 28వ తేదీ వరకూ హోర్ముజ్ జలసంధి తెరిచే ఉందని, బ్రహ్మాండంగా రోజుకు 140 వాణిజ్య నౌకలు రాకపోకలు సాగించేవని,కానీ ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత జలసంధి పూర్తిగా మూసుకుపోయిందని, నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడం వల్ల ప్రపంచదేశాలకు తీవ్ర ఆర్థికనష్టాలు వాటిల్లాయని బఖాయి అన్నారు. తాను స్వయంగా సృష్టించుకున్న గందరగోళానికి ట్రంప్ ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారని, తన ఓటమిని సమర్థించుకుంటున్నారని విమర్శించారు. ''రాన్‌తో యుద్ధం చేయడం అమెరికాకు చాలా చిన్న విషయం''అని ట్రంప్ రెండు రోజులక్రితం చేసిన వ్యాఖ్యలపై బఖాయి పైవిధంగా స్పందించారు. యావత్ ప్రపంచం యుద్ధానికి మూల్యం చెల్లిస్తుంటే దీనిని చిన్నవిషయంగా చిత్రీకరించారని బఖాయి చెబుతున్నారు. అమెరికా చాలా అసంబద్ధమైన వాదనలు చేస్తోందని, యుద్ధ దాడుల ద్వారా, ఆర్థిక ఆంక్షలు విధించడంద్వారా, అలవికాని ఆదేశాలను ఇతరదేశాలు పాటించాలని చెప్పడం ద్వారా అంతర్జాతీయ చట్టాలను అమెరికా ఉల్లంఘిస్తోందని విమర్శించారు.



**పర్షియన్ గల్ఫ్‌లో జోక్యం వద్దు దక్షిణ కొరియాకు హెచ్చరిక**

పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో సైనికంగా ఎలాంటి జోక్యం చేసుకోవద్దని దక్షిణ కొరియాకు ఇరాన్ విదేశీమంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయి హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధిలో, పర్షియన్ గల్ఫ్‌లో ఎలాంటి సైనిక భాగస్వామ్యానికైనా ప్రయత్నం చేస్తే అది దురాక్రమణదారుడికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని, కోరి కష్టాలు తెచ్చుకున్నట్టే కాగలదన్నారు. దక్షిణ కొరియాకు, ఇరాన్‌కు మధ్య 64 సంవత్సరాలుగా స్నేహ సంబంధాలున్నాయని, పరస్పర గౌరవం ఆధారంగా ఇరుదేశాలమధ్యా ఉన్న సంబంధాలకు ఇరాన్ ఎంతో విలువ ఇస్తోందని ఎక్స్ వేదికగా బఖాయి పేర్కొన్నారు.ఇరాన్ పౌరులపై అమెరికా దురాక్రమణ చర్యలకు పాల్పడుతోందని, దేశాన్ని, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్న సమయంలో హోర్ముజ్ జలసంధిలో ఎలాంటి సైనిక భాగస్వామానికి తలపడినా,సైనిక ఉనికి ప్రదర్శించినా అమెరికాకు ప్రత్యక్ష మద్దతు ఇవ్వడమే కాగలదన్నారు.బాధ్యతాయుతమైన ఏ సార్వభౌమాధికార దేశమూ అమెరికా ఒత్తిడికి తలవొగ్గకూడదన్నారు.

# శ్రీలంక ప్రతిపక్షనేత రాజపక్సకు రిమాండ్

**జైలులో ప్రత్యేక ఏర్పాట్లు**



**కొలంబో:** శ్రీలంక పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు,పోడు జన పెరమున(ఎస్ఎల్‌పిపి) పార్టీ నేత నమల్ రాజపక్స (40)కు అవినీతి కేసులో న్యాయస్థానం సెప్టెంబరు 18వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. నమల్ రాజపక్స తండ్రి మహింద రాజపక్స దేశాధ్యక్షుడుగా ఉండగా ఆయనపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో నమల్‌ను లంచం,అవినీతిపై ఐదు గంటలు విచారణ జరిపిన తర్వాత సెప్టెంబరు నాలుగో తేదీన సంబంధిత ఉన్నతాధికారులు అరెస్టు చేశారు. కోర్టు ఆయనకు 14 రోజులు రిమాండ్ విధించింది. ఈ కాలంలో ఇంటి భోజనం తినేందుకు అనుమతి ఇచ్చారు. జైలుగదిలో ఆయన కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీలంక ఎయిర్‌లైన్స్‌కోసం భారీ ఎయిర్‌బస్సులను కొనుగోలు చేయడానికి సంబంధించి 8,00,000 డాలర్ల అవినీతి కేసులో నమల్ రాజపక్ష ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సోమవారంనాడు నమల్ తండ్రి మహింద రాజపక్స,తల్లి షిరంతి రాజపక్సలు జైలులో ఆయనను పరామర్శించారు. దేశ పూర్వాధ్యక్షుడి కుటుంబానికి చెందిన ఒక నాయకుణ్ణి అరెస్టు చేయడం ఇదే మొదటిసారి. రాజపక్సను పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనేందుకు అనుమతించాలని స్పీకర్ జగత్ విక్రమసింఘేను ఎస్ఎల్‌పిపి కోరింది. సెప్టెంబరు 8వ తేదీ నుండి శ్రీలంక పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతాయి.

# పాలస్తీనాలో గాజా శాశ్వత అంతర్భాగమే

**ఎనిమిది ఇస్లామిక్ దేశాల ప్రకటన**

**టెహ్రాన్:** పాలస్తీనా భూభాగాలలో గాజా స్ట్రిప్ శాశ్వతమైన అంతర్భాగమని ఎనిమిది ఇస్లామిక్ దేశాలు ప్రకటించాయి. సౌదీఅరేబియా,జోర్డాన్,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,ఇండోనేసియా,పాకిస్థాన్,టర్కీ,ఖతార్,ఈజిప్టు దేశాలు ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన చేశాయి. గాజా స్ట్రిప్ నుండి పాలస్తీనియన్లను తరిమికొట్టి వారిని వలస ప్రజలుగా మార్చిన ఇజ్రాయెల్ అధికారులు వైఖరిని ఈ ఎనిమిది దేశాలు తీవ్రంగా ఖండించాయి. వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనా భూభాగాల అస్తిత్వాన్ని,సమగ్రతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను కూడా నొక్కి చెప్పాయి. పాలస్తీనాపై ఇజ్రాయెలీ అధికారుల ప్రకటనలు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే,మానవతా చట్టాలను,సూత్రాలను ఉల్లంఘించడమే, పాలస్తీనియన్లకు ఉన్న విడదీయరాని హక్కులకు ప్రమాదం కలిగించడమేనని ఆ దేశాలు తమ ప్రకటనలో పేర్కొన్నాయి. పాలస్తీనియన్లను వారి ఇళ్ళనుండి వెళ్ళగొట్టి వారిని స్థానభ్రంశం చేసేందుకు ఇజ్రాయెల్ ఇచ్చిన పిలుపు,ను ఒక అధికారిక,ఆచరణాత్మక చర్యగా మార్చడంపై కలిగే ప్రమాదకర పరిణామాలపై తీవ్ర హెచ్చరిక చేశాయి.ఆక్రమిత పాలస్తీనా భూభాగాలలో సరికొత్తగా జనవాసాలను సృష్టించడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని అంతర్జాతీయ సమాజానికి,ముఖ్యంగా భద్రతామండలికి ఈ ఎనిమిది దేశాలు పిలుపు ఇచ్చాయి.
వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనియన్ల నివాసాలను దిగ్బంధనం చేసి వారిని ఇళ్ళనుండి రానివ్వకుండా ఆహారం,నీరు లేకుండా ఇజ్రాయెలీ సెటిలర్స్ చేస్తున్న హింసాత్మక దుశ్చర్యలు,గాజాలో ఆహారం సరఫరా చేయనీయకుండా ఐడిఎఫ్ చేస్తున్న దురాగతాల నేపథ్యంలో ఈ ఎనిమిది ఇస్లామిక్ దేశాలూ ఈ ప్రకటన చేశాయి.


# 12 మందికి ఉరిశిక్ష



**కైరో:** మాదక ద్రవ్యాల కేసులో ఈజిప్టు టెలివిజన్ వ్యాఖ్యాత సారా ఖలీఫా (39) సహా 12 మందికి ఉరిశిక్ష విధించారు. వీరంతా ఒక నేర ముఠాలో సభ్యులుగా ఉన్నారు. మాదక ద్రవ్యాలను తయారు చేయడానికి కావాల్సిన ముడి పదార్థాలను దిగుమతి చేసుకుని, వాటిని విక్రయించడానికి వీరంతా నేరముఠాలో చేరారు. వారివద్ద ఉన్న చట్టవిరుద్ధమైన తుపాకులతోపాటు పేలుడు పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అమె ఒక టెలివిజన్ వ్యాఖ్యాతగా నేర సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేది. దీనికి సంబంధించిన 'మిషన్ ఇంపాజిబుల్' అనే టీవీ కార్యక్రమం ద్వారా ఆమె ఎంతో ప్రసిద్ధి చెందారు. ఐతే ఇవన్నీ కేవలం ఆరోపణలు మాత్రమేని, తనకు ఏమీ తెలియదని ఆమె వాదించారు. తనపై మోపిన ఆరోపణలను ఖండించారు. మరణశిక్ష విధించే ముందుగా ఈజిప్టుకు చెందిన గ్రాండ్ ముఫ్తీ నుండి సలహా తీసుకుని నెలరోజుల తర్వాత ఆమెకు ఉరిశిక్ష విధించారు. విచారణ సందర్భంగా 750 కిలోగ్రాముల మాదక ద్రవ్యాలు, వాటిని తయారు చేయడానికి దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ప్రాసిక్యూషన్ కోర్టుకు తెలియజేసింది.

# చీకటి రోజు

(మొదటి పేజీ తరువాయి)



చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండబోదన్నారు.

**బిఆర్ఎస్ అపవాదను బిజెపి ఎందుకు మోస్తుంది..?**

బిఆర్ఎస్ నాయకుల అపవాదును బిజెపి ఎమ్మెల్యేలు ఎందుకు మోస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 22ఎ అంశంలో చర్చ జరగకుండానే విచారణకు బిజెపి డిమాండ్ చేయడం, చీకటి మిత్రులను కాపాడాలనే ప్రయత్నంలో భాగమేనని అన్నారు. ఇదే సభలో కాళేశ్వరం, విద్యుత్ లాంటి అంశాలపైన చర్చించి విచారణకు ఆదేశించామని, సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శాసనసభ ప్రాంగణంలో స్పీకర్‌పైన తాతా మధు చేసిన వ్యాఖ్యలపైన సభలో చర్చ జరుగుతుండగా, '22ఏ'పై చర్చించాలని బిజెపి సభ్యులు పట్టుపట్టారు. శాసనసభ వెల్‌లో కుర్చున్నారు. దీనిపైన సిఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఏ చట్టసభల్లోనూ ఇలాంటి దుర్మార్గమైన,హేయమైన సంఘటన జరగలేదని, దీనిపైన రాజకీయాలకతీతంగా ప్రతి సభ్యుడు మాట్లాడాల్సిన అవసరం ఉన్నదని, స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడటం అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నామని, ఇలాంటి పోకడలను నియంత్రించాలన్నారు. స్పీకర్‌పైన జరిగిన అవమానంపై చర్చకు బిజెపి సభ్యులు సహకరించాలని కోరారు. 22ఎ అంశంపైన చర్చలో బిఎసి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుందామని సూచించారు.

**తాతామధు, కౌశిక్ రెడ్డిపైనా చర్యలు తీసుకోండి : కాంగ్రెస్**

స్పీకర్‌పైన అసభ్యకరంగా వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని, అలాగే బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిపైన కూడా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యులు బీర్ల ఐలయ్య, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, గడ్డం వినోద్ కోరారు. ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ దళితులపైన కెసిఆర్‌కు నిజమైన ప్రేమలేదని, ఎప్పుడూ ప్రేమతో అవకాశాలు ఇవ్వలేదన్నారు.

**చదువు ఉంటే సరిపోదు.. సంస్కారం ఉండాలె**

చదవుకుంటే సరిపోదని సంస్కారం ఉండాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కెసిఆర్ దళిత వ్యతిరేకి అని అన్నారు.
మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ వి దళిత వ్యతిరేక ఆలోచనలు అని ఆరోపించారు. స్పీకర్ పైన వ్యాఖ్యలు చేసిన ఘటనలో కెసిఆర్ పరోక్షంగా ఉన్నారన్నారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ స్పీకర్ పైన జరిగిన అసభ్యరమైన వ్యాఖ్యల ఘటనను డైవర్షన్ చేసేందుకే బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిఆర్ఎస్ ఆడిస్తేనే బిజెపి ఆడుతోందని మండిపడ్డారు.
ప్రభుత్వ విప్ వేముల వీరేశం మాట్లాడుతూ స్పీకర్ పైన అసభ్యకరంగా వ్యాఖ్యలు చేసే కుట్రకు బాధ్యులేవరో తేలాలన్నారు. స్పీకర్‌నే అవమానిస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.

**కంటతడి పెట్టిన మంత్రి సీతక్క...**

స్పీకర్ తల్లిని బిఆర్ఎస్ సభ్యులు దూషించినందుకు ఆ తల్లి ఆత్మ ఎంత క్షోభిస్తుందోనంటూ మంత్రి దనసరి అనసూయ సీతక్క భావోద్వేగానికి గురయ్యారు. స్పీకర్‌ను కనడమే ఆ తల్లి చేసిన నేరమా? అని అన్నారు. అణగారిన వర్గాలు అత్యున్నత పదవుల్లో కూర్చుంటే చూస్తూ ఊరుకోలేరా అని బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. తల్లి గురించి అవమానకరంగా మాట్లాడిన తాత మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలని, కెసిఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అత్యంత హేయమైన భాష వినియోగించిన సభ్యులపైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తాతా మధుతో పాటు మరో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా అసభ్యర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.

**సభ నుంచి బిజెపి వాకౌట్**

రాష్ట్ర ప్రభుత్వం 22ఎ అంశంపై విచారణకు, చర్చకు ప్రభుత్వం స్పందించకపోడాన్ని నిరసిస్తూ బిజెఎల్‌పి శాసనసభ నుంచి వాకౌట్ చేసింది. అంతకుముందు బిజెపి సభ్యులు 22ఎ అంశంపై విచారణ చేపట్టాలని బిజెపి సభ్యులు వెల్‌లోనే భైఠాయించారు. దీనిపైన మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ '22 ఏ' అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. సభకు సజావుగా సాగేందుకు సహకరించాలని ఆ పార్టీ సభ్యులను ఆయన కోరారు. కాగా మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చెప్పినప్పటికీ బిజెపి సభ్యులు 22ఏ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. అనంతరం వారు సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. కాగా శాసనసభను మంగళవారం వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడించారు.

**కఠిన చర్యలు తీసుకోవాలి: అహ్మద్‌బిన్ బలాల**



స్పీకర్‌పైన అసభ్యరమైన వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఐఎం సభ్యులు అహ్మద్‌బిన్ బలాల అన్నారు. శాసనసభను జరగనివ్వకుండా హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దీనిపైన మాజీ సిఎం సమాధానం చెప్పాలన్నారు.

**తాతామధును డిస్మిస్ చేయండి: మహేశ్వర్ రెడ్డి**



స్పీకర్‌పైన వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలని బిజెఎల్‌పి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తాతామధు వ్యాఖ్యలకు బాధ్యతగా కెసిఆర్ శాసనసభకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాయల్ శంకర్ మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గతం ప్రభుత్వంలో కంటే హుందాతనంగా వ్యవహరిస్తున్నారన్నారు.

# రైతు, కౌలు రైతుల సమస్యలపై 9న రాష్ట్ర సదస్సు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న హైదరాబాద్ మగ్దూం భవన్‌లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ,కౌలు రైతుల సంఘం అధ్యక్షుడు నెట్టెం నారాయణ, ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణలు తెలిపారు. సదస్సును రైతులు, కౌలు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. భూ భారతి 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూములను తొలగించాలని, 9 లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రైతు భరోసా, బ్యాంకు రుణాలు, పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరారు. ఎకరాకు రూ.8 వేల సాయం అందించాలని డిమాండ్ చేశారు.

# 'దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్'

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు పాల్గొన్నారు. నూతన హాల్‌ను సిఎం పరిశీలించిన అనంతరం అసెంబ్లీ, శాసనమండలిలోని పార్టీల ప్రతినిధులతో ముచ్చటించారు.

**శ్రీపాదరావు సేవలకు గుర్తింపుగా**

కీ.శే. మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరును సెంట్రల్ హాల్‌కు పెట్టడం ద్వారా ఆయన శాసనసభకు అందించిన సేవలను ప్రభుత్వం స్మరించుకుంది. చట్టసభ సంప్రదాయాలు, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచేలా ఈ హాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

**ఒకే భవనంలో రెండు సభలు.. ప్రత్యేక వేదిక**

తెలంగాణ శాసనసభ, శాసనమండలి రెండూ ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధుల మధ్య పరస్పర సమావేశాలు, ముఖ్యమైన కార్యక్రమాలకు ప్రత్యేక వేదిక అవసరమైంది. ఈ నేపథ్యంలో లాబీలు, ఎమ్మెల్యేల లాంజ్ తదితర ప్రాంతాలను ఆధునీకరించి సెంట్రల్ హాల్‌ను నిర్మించారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ నమూనాలో ఏర్పాటు చేయడం దీనికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో రూపొందించిన ఈ హాల్ ఇకపై చట్టసభకు సంబంధించిన ముఖ్యమైన కార్యక్రమాలు, ప్రజాప్రతినిధుల పరస్పర సమావేశాలకు వేదికగా నిలవనుంది. కాగా, వర్షాకాల సమావేశాల తొలిరోజే ఈ హాల్ ప్రారంభం కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో సందడి నెలకొంది.

# గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

వరకు పరిష్కారాలకు సమయం కేటాయించగా, ఇప్పుడు దానిని నవంబర్ 5వ తేదీ వరకు పొడిగించారు. ఈ క్రమంలోనే దరఖాస్తుల స్వీకరణ, విచారణల గడువు పెరిగినందున తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ కూడా ము ముందుకు జరిగింది. గతంలో అక్టోబర్ 19న తుది జాబితాను ప్రచురించాలని నిర్ణయించగా, మారిన నూతన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 9వ తేదీన ఓటర్ల తుది జాబితాను అధికారికంగా వెల్లడించనున్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తున్నామని, సవరించిన ఈ పొడిగించిన గడువును ప్రజలు, రాజకీయ పక్షాలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కొనసాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆర్‌టిసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసేందుకు గత ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 29న జిఒ ఎంఎస్ నంబర్ 41 ద్వారా అధికారుల కమిటీని ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. అయితే ఆ కమిటీ కార్యాచరణలోకి రాలేదని పేర్కొన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ, గుర్తింపు సంఘాల ఎన్నికలపై మంత్రి కీలక వివరాలు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆర్‌టిసి కార్మిక సంఘాలతో చర్చలు జరిపామని మంత్రి చెప్పారు. గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి, ఎన్నికల్లో విజయం సాధించిన సంఘాల ప్రతినిధులను అధికారుల కమిటీలో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో ఆర్‌టిసి విలీనం అనంతరం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందులో భాగంగానే విలీన ప్రక్రియలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. గుర్తింపు సంఘాల ఎన్నికల నిర్వహణకు కార్మికశాఖ మంత్రి ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని, ఎన్నికలు పూర్తయిన అనంతరం విలీన ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లేలా చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు.

**ఆర్‌టిసిలో విలీనం ఎప్పుడు? : నెల్లికంటి**

తెలంగాణ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిలో సమ్మె సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, వివిధ రాజకీయ నాయకులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆర్‌టిసి కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని గతంలో ఇచ్చిన హామీ మేరకు చర్యలు ఎందుకు వేగంగా ముందుకు సాగడంలేదని నెల్లికంటి సత్యం ప్రశ్నించారు. విలీన ప్రక్రియలో జాప్యం కార్మికుల్లో అనిశ్చితికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఆర్‌టిసిని కేవలం రవాణా సంస్థగా కాకుండా ప్రజా సేవా సంస్థగా పరిగణించి దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సంస్థను ఆర్థికంగా పటి ష్టం చేయాలని ఆయన కోరారు.

# ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన 1000 రోజులు పాలన విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'సమరభేరి' పేరుతో గన్‌పార్క్ నుంచి నినాదాలతో కూడిన నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీలోకి వెళ్లేందుకు ర్యాలీగా రావడంతో అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. నల్ల టీషర్టులతో సభలోకి అనుమతించబోమని భద్రతా సిబ్బంది చెప్పడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అక్కడే ఆందోళనకు దిగారు. దీంతో కెటిఆర్, హరీశ్‌రావు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితర మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు దురుసుగా వ్యవహరించారని బిఆర్ఎస్ ఆరోపించారు. ఈ సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత హేయమని కెటిఆర్ విమర్శించారు. రాష్ట్రంలో సిఎం, మంత్రులు దుర్యోధన, దుశ్శాసనుల మాదిరిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని మండిపడ్డారు. సునీతా లక్ష్మారెడ్డి విషయంలో జరిగిన అన్యాయం సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలకు జరిగితే రాహుల్ గాంధీ ఊరుకుంటారా? అని కెటిఆర్ ప్రశ్నించారు. మహిళా నేతల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా పరిగణించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల కన్నీళ్లు ప్రభుత్వాన్ని వెంటాడతాయని కెటిఆర్ హెచ్చరించారు.

**బిజెపి అసెంబ్లీ ముట్టడి**

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల తక్షణ విడుదలను డిమాండ్ చేస్తూ బిజెపి, బిజెవైఎం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అక్కడ కూడా ఉద్రిక్తత నెలకొంది. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందే ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో అసెంబ్లీ వైపు తరలివచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు పలు చోట్ల అడ్డుకున్నారు. పలువురు బిజెపి, బిజెవైఎం నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

లాగుతూ దాడి చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమకు నిరసన తెలిపే హక్కు ఉన్నదని, టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తే పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. ఇదే తరహాలో టీషర్టులు ధరించి, నినాదాలు చేస్తూ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు, రాహుల్‌గాంధీ వెళ్తే వారిని ఎక్కడా అడ్డుకోలేదన్నారు. లోక్‌సభలో ఉన్న నిబంధనలే రాష్ట్ర శాసనసభలోనూ ఉంటాయన్నారు. స్పీకర్ ఆదేశాల మేరకే అడ్డుకుంటున్నామని పోలీసులు తమను అడ్డుకుని, దాడి చేశారని అన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలోని హామీల వైఫల్యాన్ని, పరిపాలనా వైఫల్యాన్ని సభలో ఎండగడతామనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రాకుండా ప్రభుత్వం అడ్డుకున్నదన్నారు. 'రాహుల్ గాంధీకి ఒక రూల్, తమకు మరో రూలా ? దీనిపైన స్పీకర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేయించిన ముఖ్యమంత్రి మంగళవారం సభలో క్షమాపణ చెప్పాలని, దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**జగదీష్ రెడ్డిని పరామర్శించిన కెటిఆర్....**

అసెంబ్లీ వద్ద తోపులాటలో అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కెటిఆర్‌తో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా**

అనని మాటలను అన్నట్టుగా తనకు ఆపాదిస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. తాను మాట్లాడిన వ్యాఖ్యలు స్పీకర్‌ను ఉద్దేశించినట్టుగా భావిస్తే, వాటిని వెనక్కి తీసుకుంటున్నాని తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపైన పోలీసులు దాడి చేశారని, తన డొక్కలో పోలీసులు పిడిగుద్దులు గుద్దారని అన్నారు. మిగిలిన విషయాలపై తాను మంగళవారం కౌన్సిల్‌లో మాట్లాడుతానని స్పష్టం చేశారు.

# ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీ

## ఈస్ట్ జోన్ భారీ స్కోర్



టీమిండియా స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీతో చెలరేగాడు. పరిమిత ఓవర్ల ఫామ్‌ను రెడ్ బాల్ ఫార్మాట్‌లోనూ కొనసాగించాడు. ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ 2026లో భాగంగా సౌత్ జోన్‌తో చెన్నై వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు. దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషాన్‌కు ఇదే తొలి సెంచరీ, డబుల్ సెంచరీ కావడం గమనార్హం. రెండో రోజు ఆట సెకండ్ సెషన్‌లో దేవదత్ పడిక్కల్ బౌలింగ్‌లో బౌండరీ బాది 270 బంతుల్లో ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. తొలి రోజు ఆటలో 122 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ఇషాన్ కిషన్.. రెండో రోజు అదే జోరును కొనసాగించాడు. ఓపికగా ఆడి వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. 204 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేసుకున్న ఇషాన్ కిషన్.. 270 బంతుల్లో ద్విశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. డబుల్ సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన ఇషాన్ కిషన్.. భారీ సిక్సర్లతో సౌత్ జోన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరో 30 బంతుల వ్యవధిలోనే 250 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఆ వెంటనే తొడ కండరాలు పట్టేడయంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఇషాన్ కిషన్ విధ్వంసంతో ఈస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ దిశగా సాగుతోంది. 130 ఓవర్లు పూర్తయ్యేసరికి 5 వికెట్లకు 612 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ (273 బంతుల్లో 26 ఫోర్లు, 2 సిక్సలతో 250)తో పాటు కుమార్ కుశాగ్ర(132 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సలతో 101) సెంచరీతో సత్తా చాటాడు. శిఖర్ మోహన్(120 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సలతో 85), అభిమన్యు ఈశ్వరన్(86 బంతుల్లో 10 ఫోర్లు, సిక్సో 72) హాఫ్ సెంచరీలతో రాణించారు. వైభవ్ సూర్యవంశీ(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్సో 44) దూకుడుగా ఆడాడు. సౌత్ జోన్ బౌలర్లలో త్రిపురణ విజయ్, చామ మిలింద్ రెండేసి వికెట్లు తీయగా.. మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. సిరాజ్ పూర్తిగా తేలిపోయాడు. క్రీజులో అనుకుల్ రాయ్(40 బ్యాటింగ్)తో పాటు ఖురాషి(1 బ్యాటింగ్) ఉన్నాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్(270) రికార్డు ద్విశతకంతో రెచ్చిపోయాడు. తొలి రోజే సెంచరీతో జట్టుకు భారీ స్కోరందించిన ఇషాన్.. రెండో రోజూ విధ్వంసాన్ని కొనసాగించాడు. కుమార కుష్రగ (101)తో రెండొందలకు పైగా భాగస్వామ్యం నెలకొల్పాడు. ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్(72), శిఖర్ మోహన్(85)లు కూడా దంచేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ 708 పరుగులు వద్ద ఆలౌటైంది.



## భారత్.. 20 ఏండ్ల తర్వాత
## ఆసియా కప్ ఫుట్‌బాల్ టోర్నీకి అర్హత

భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు 20 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఏఎఫ్సీ అండర్–20 ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధించింది. క్వాలిఫయర్స్ ఈవెంట్ గ్రూప్‌బీలో రెండో స్థానం దక్కించుకొని మెయిన్ టోర్నీ బెర్తు సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన ఆఖరి పోరులో భారత్ 30తో బంగ్లాదేశ్‌పై ఘనవిజయం సాధించింది. డ్యానీ మైతే (25వ నిమిషంలో), విశాల్ యాదవ్ (60వ ని), మహమ్మద్ అర్బాష్ (79వ ని) తలో గోల్‌తో జట్టును గెలిపించారు. భారత్ మూడు మ్యాచ్లో ఆరు పాయింట్లు అందుకుంది. మరో మ్యాచ్లో ఆతిథ్య ఉజ్బెకిస్థాన్ 20తో సిరియాను ఓడించింది. ఫలితంగా గ్రూప్‌బీలో రెండో స్థానంలో నిలిచిన భారత కుర్రాళ్లు ముందంజ వేశారు. భారత్ చివరగా 2006లో ప్రధాన టోర్నీలో ఆడింది.

## పాకిస్థాన్ కెప్టెన్‌కు షాక్

### టీమిండియాపై అతి చేసినందుకు మ్యాచ్ ఫీజులో కోత

మహిళల ఆసియా కప్‌లో భారత జట్టు దెబ్బకు చిత్తుగా ఓడిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. పాక్ కెప్టెన్ ఫాతిమా సనాకు అంతర్జాతీయ క్రికెట్ మండలి మ్యాచ్ ఫీజులో కోత విధించింది. టీమిండియాతో మ్యాచ్‌లో ఐసిసి నియమావళిని సనా ఉల్లంఘించడమే అందుకు కారణం. సెప్టెంబర్ 5 శనివారం టీమిండియాతో మ్యాచ్లో ఐసిసి నియమ నిబంధనలను ఆమె ఉల్లంఘించింది. ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన ఓపెనర్ షఫాలీ వర్మను రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేసిన అనంతరం.. ఫాతిమా నోరు పారేసుకుంది. షఫాలీ వైపు కోపంగా చూస్తూ.. అదిగో పెవిలియన్ అటు అనే అర్థం వచ్చేలా చేతితో సంజ్ఞ చేసింది. ఆమె ప్రవర్తించిన తీరును మ్యాచ్ రిఫరీ సుప్రియా రాణి దాస్ తీవ్రంగా పరిగణించింది.




## యువతరంగం

# యువతకు ఉపాధి సంక్లిష్టం

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) తాజా నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా యువత ఉపాధి పరిస్థితి సంక్లిష్టంగానూ, ఆందోళనకరంగానూ మారుతోంది. 'గ్లోబల్ ఎంప్లాయిమెంట్ ట్రెండ్స్ ఆఫ్ యూత్ 2026'ను అనుసరించి, 2025లో 15–24 మధ్య వయసుగల యువతలో నిరుద్యోగిత రేటు 12.4 శాతానికి పెరిగింది. అంటే ప్రపంచవ్యాప్తంగా సుమారు 6.7 కోట్ల మంది యువతకు ఉద్యోగాలు లేవు. ఇదే సమయంలో దాదాపు 25.7 కోట్ల మంది యువత ఉద్యోగం చేయడం, చదువుకోవడం లేదా వృత్తి శిక్షణ పొందడం వంటివి లేకుండా, ఖాళీగా ఉంటున్నారు. ఈ పరిస్థితి యువత భవిష్యత్తుపైనే కాకుండా దేశాల ఆర్థికాభివృద్ధిపైనా ప్రభావం చూపుతుందని ఐఎల్ఓ హెచ్చరిస్తోంది. ఇక్కడ ప్రధాన సమస్య నిరుద్యోగం ఒక్కటే కాదు. చదువు పూర్తిచేసుకున్న యువతకు స్థిరమైన, గౌరవప్రదమైన ఉద్యోగం పొందడం మరింత కష్టంగా మారుతోంది. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారడం, ఉద్యోగాల్లో నైపుణ్యాల అవసరం పెరగడం, ఆర్థిక అనిశ్చితి వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. ఫలితంగా యువత తీవ్ర మానసిక వ్యధకు లోనవుతున్నారు. యువతకు ఉద్యోగం దొరకకపోతే వారి ఆదాయం, ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతింటాయి. దీర్ఘకాలంలో సామాజిక అసమానతలు కూడా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల యువతకు నాణ్యమైన విద్య, వృత్తి నైపుణ్య శిక్షణ, తొలి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలకు కీలక సవాలుగా మారింది. అయితే ఈ సంక్షోభాన్ని కేవలం నిరుద్యోగిత గణాంకాలతో అర్థం చేసుకోవడం సరిపోదు. యువతకు 'తొలి ఉద్యోగం ఎందుకు దొరకడం లేదు?' అన్నదే కీలకమైన ప్రశ్న. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారడంతో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఎఐ), ఆటోమేషన్ కారణంగా కొన్ని ప్రారంభ స్థాయి ఉద్యోగాల్లో గతంలో మనుషులు నిర్వహించిన పనులను ఇప్పుడు సాఫ్ట్‌వేర్ చేయగలుగుతోంది. ఫలితంగా అనుభవం లేని కొత్త గ్రాడ్యుయేట్లకు అవకాశాలు తగ్గే పరిస్థితి ఏర్పడుతోంది. విద్యా వ్యవస్థ, ఉద్యోగ మార్కెట్ మధ్య ఉన్న అంతరం మరో సమస్య. డిగ్రీ ఉన్నప్పటికీ పరిశ్రమలకు




అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు, డిజిటల్ సామర్థ్యాలు, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలు చాలామంది యువతలో తగినంతగా ఉండకపోవచ్చు. కంపెనీలు అనుభవం కోరుతున్నాయి. యువత మాత్రం అనుభవం సంపాదించడానికి తొలి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. అనుభవం లేకపోతే ఉద్యోగం రావడం లేదు. ఉద్యోగం లభిస్తేగానీ అనుభవం రాదు. ఈ ఇనుప చక్రాన్ని ఛేదించడం అసాధ్యమవుతున్నది. దీర్ఘకాలం ఉద్యోగం దొరకకపోతే ఆదాయం కోల్పోవడంతో పాటు ఆత్మవిశ్వాసం, వృత్తి ప్రగతి, ఆర్థిక స్వావలంబనపై ప్రభావం పడుతుంది. అందుకే యువ నిరుద్యోగితను తగ్గించడానికి ఉద్యోగాల సృష్టితో పాటు విద్యనైపుణ్యంపరిశ్రమ అవసరాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

## విద్యార్థుల నిరసనలకు కారణం ఏమిటి?



భారతదేశంలో విద్యార్థులు ఎందుకు నిరసనలకు దిగుతున్నారు? ఇటీవలి పరిణామాలను చూస్తే, ఇది ఒకటి రెండు పాఠశాలలకు పరిమితమైన సమస్య కాదు. ఈ ఏడాది జులై, ఆగస్టు నెలల్లో కనీసం 10 రాష్ట్రాలు (25 జిల్లాలు)లో, ఉపాధ్యాయుల కొరత, దెబ్బతిన్న తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఆహారం, రహదారి భద్రత వంటి అంశాలపై పాఠశాల విద్యార్థులు నిరసనలు చేపట్టారు. విద్యార్థుల డిమాండ్లలో ఎక్కువ భాగం అత్యంత ప్రాథమికమైనవే. కొన్ని చోట్ల తగినంత మంది ఉపాధ్యాయులు లేక తరగతులు సక్రమంగా జరగడం లేదు. మరికొన్ని పాఠశాలల్లో భవనాలు దెబ్బతినడంతో విద్యార్థులు ప్రమాదకర పరిస్థితుల్లో చదువుకోవాల్సి వస్తోంది. కొన్ని వసతి పాఠశాలల్లో నాణ్యత లేని ఆహారం, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలు నిరసనలకు కారణమయ్యాయి. ఇటీవల ఒడిశాలోని కేంద్రపాడ జిల్లాలో ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం తీసుకోకుండా, తమకు ఇచ్చిన యూనిఫారాలను తిరిగి ఇచ్చి నిరసన తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా కార్యక్రమాలు దెబ్బతినడంతో పాటు సంక్షేమ పథకాల అమలుపైనా ప్రభావం పడిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామంలో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, నిరసనలు చేస్తున్న వారిలో ఎక్కువమంది 'జెన్ ఆల్ఫా'కు చెందిన పాఠశాల విద్యార్థులు. తమకున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వారు ర్యాలీలు, ధర్నాలు, తరగతుల బహిష్కరణ వంటి మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇటీవలి జెన్ జెడ్ విద్యార్థుల ఉద్యమాలు కూడా వారికి ఒక రకమైన ప్రేరణ ఇచ్చి ఉండవచ్చని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అయితే ఈ కథను పిల్లలు ఆందోళన చేస్తున్నారు అనే కోణంలో మాత్రమే చూడటం సరిపోదు. పాఠశాలకు వెళ్లే హక్కు ఉన్నప్పుడు, సురక్షితమైన భవనం, ఉపాధ్యాయుడు, నీరు, మరుగుదొడ్డి, ఆహారం వంటి కనీస సదుపాయాలను కోరే హక్కు కూడా వారికి ఉంది. అందుకే ఈ నిరసనలు భారత ప్రభుత్వ పాఠశాల వ్యవస్థలో విధానాలకూ, క్షేత్రస్థాయి అమలుకూ మధ్య ఉన్న అంతరాన్ని చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు, నాయకులు, అధికారులు ఈ దిశగా దృష్టి సారించి, సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలి.

# 'బద్లావ్ జరూరీ హై' సభ విజయవంతం

## సిపిఐ కేంద్ర కార్యాలయంలో సంబరాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'బద్లావ్ జరూరీ హై' భారీ బహిరంగ సభ విజయవంతమైన సందర్భంగా సిపిఐ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో సంబరాలు నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఉప్పరి ఎల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఇటి నరసింహ్మ, తక్కలపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పరి ఎల్లేష్ మాట్లాడుతూ.. 'బద్లావ్ జరూరీ హై' సభకు దేశవ్యాప్తంగా ప్రజలు, కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధి, విద్య, వైద్యం, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సమూల మార్పు అవసరమన్నారు. 'బద్లావ్ జరూరీ హై' నినాదం సభకే పరిమితం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు. సభను విజయవంతం చేసిన సిపిఐ జాతీయ నాయకత్వం, పార్టీ శ్రేణులు, ప్రజలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణ శంకర్, హేమంతరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, ఎఐఎస్ఎఫ్ నాయకులు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి ఆశయాల సాధనకు

# కంకణబద్ధులు కావాలి : కూనంనేని



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు రావి నారాయణరెడ్డి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఆయన చిత్రపటానికి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన ముగ్గురు నాయకుల్లో రావి నారాయణ రెడ్డి ఒకరన్నారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజారిటీ ఓట్లతో తొలి నల్లగొండ లోక్‌సభ స్థానానికి రావి నారాయణరెడ్డి ఎన్నిక కావడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. రావి నారాయణరెడ్డి చూపిన ప్రజా పోరాటాల బాటలో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని సాంబశివరావు పిలుపునిచ్చారు.



తెలంగాణ అమరవీరుల ట్రస్టు ఆవరణలో రావి నారాయణరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న రావి మనుమరాలు ప్రతిమ




## శిరిష హంతకులకు

# కఠిన శిక్ష పడాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నర్సు ఊకె శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలని, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే రాజధాని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా హెచ్చరించారు. శిరీష హత్య ఘటనపై సోమవారం కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో రాజకీయ, సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ ప్రభుత్వం కంటితుడుపు చర్యలకు పరిమితం కాకుండా నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మేయర్ మూడ్ గణేష్ కోరారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకుడు కె.బ్రహ్మచారి మహిళల రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు మండ హనుమంతు, టీఆర్ఎస్ నాయకుడు వీరన్న బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఫోన్‌లో మాట్లాడుతూ శిరీష హత్య అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి, బాధిత కుటుంబానికి పరిహారం, ఉద్యోగం అందేలా కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో పలు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలం

### ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని నిరసిస్తూ ఎఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కెయు జంక్షన్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించి, విద్యారంగ సమస్యలపై సమగ్రంగా దృష్టి సారించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు తీ్ర నష్టం కలిగించేలా ఉన్న జిఓ నెం.97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలను విడుదల చేయడంతో పాటు, సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లకు అడ్డుకట్ట వేసేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, అజయ్, శ్రీజ, సురేష్, రాహుల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్సాన్‌ఘాట్ కాలనీవాసులకు

# వసతులు కల్పించాలి : ప్రభాకర్‌రెడ్డి




**ప్రజాపక్షం/మావల :** అర్లీ(బి) సర్వే నంబర్ 38 లోని నిస్సాన్ ఘాట్‌కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో అదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిస్సాన్ ఘాట్ కాలనీలో 12 ఏళ్లుగా 300 కుటుంబాలు నివాసముంటున్నా మౌలిక వసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికయిన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాలనీవాసులకు తాగునీరు, విద్యుత్, రోడ్లతో పాటు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.







కరీంనగర్‌లో జరుగుతున్న ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు ఉజ్జిని రత్నాకర్ రచించిన 'ఎఐటియుసి కార్మికోద్యమ నేతలు'' అనే పుస్తకాన్ని, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి రాసిన 'కరీంనగర్ పిలుస్తోంది.. కార్మిక సోదరులారా!' అనే పాటను ఆవిష్కంచారు. ఆవిష్కరించిన వారిలో ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జీత్ కౌర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణ మూర్తి, పుస్తక రచయిత ఉజ్జిని రత్నాకర్, కార్మిక సంఘాల నేతలు తదితరులు ఉన్నారు.



## ప్రజావాణి సమస్యలకు సత్వరమే పరిష్కారం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం జరుగు ప్రజావాణికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 66 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సిఈఓ శిరీష, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్‌ఓ మోహన్ బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రమోషన్‌తో పాటు బాధ్యత పెరుగుతుంది

### సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నరసింహ్మ



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : ప్రమోషన్‌తో పాటు బాధ్యత కూడా పెరుగుతుందని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. జిల్లా ఆర్మడ్ రిజర్వ్ నందు ఆర్‌ఎస్‌ఐలుగా విధులు నిర్వర్తిస్తున్న టి. రాజశేఖర్, కె. అశోక్‌లు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించి స్టార్స్ ధరింప జేసి ప్రమోషన్ ఉత్తర్వులను అందజేసి మాట్లాడుతూ పోలీసు శాఖకు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రాజశేఖర్, అశోక్‌లు జిల్లాలో ఆర్‌ఎస్‌ఐలుగా విలువైన సేవలు అందించారని వారి సేవలను అభినందించారు. అడ్మిన్ ఆర్‌ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

**ప్రజలు ఫైరవీలు లేకుండా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి**

ప్రజలు ఫైరవీలు లేకుండా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను తీసుకొని అధికారులతో మాట్లాడారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా తమ సమస్యలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా బాధితుల సమస్యలపై తక్షణమే స్పందించాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## గురుకుల సీట్ల పేరుతో నగదు వసూలు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : ప్రభుత్వ గురుకుల విద్యా సంస్థల్లో సీటు ఇప్పిస్తానని చెప్పి ఒక వ్యక్తి తన వద్ద నుండి వేలాది రూపాయలు వసూలు చేసి మోసగించాడని, తిరిగి డబ్బులు అడిగితే దురుసుగా ప్రవర్తిస్తున్నాడంటూ పెన్‌పహాడ్ మండలానికి చెందిన ఒక యువకుడు అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు ప్రకారం పెన్‌పహాడ్ మండలం, గూడెపుకుంట తండ గ్రామానికి చెందిన గిరిజన సామాజిక వర్గానికి చెందిన ధీరావత్ నాగు నాయక్‌కు పిల్లల సీట్ల విషయమై భక్తళాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. గురుకుల పాఠశాలల్లో సీటు ఇప్పిస్తానని నమ్మబలకడంతో, నాగు నాయక్ తన ఫోన్ పే ద్వారా రూ.40వేల సదరు వ్యక్తి ఖాతాకు బదిలీ చేసినట్లు బాధితుడు తెలిపారు. డబ్బులు తీసుకున్నప్పటికి సీటు ఇప్పించకపోవడంతో తన సొమ్మును తిరిగి ఇవ్వమని కోరితే ఇవ్వకపోగా తనపై దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నాడని ఆరోపించాడు. తనలాగే మరికొంతమంది కూడా సదరు వ్యక్తి చేతిలో మోసపోయినట్లు సమాచారం ఉందని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయమై బాధితుడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు డిజిటల్ లావాదేవీల రశీదులతో సహా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## చేనేత సంఘానికి 21 నామినేషన్లు



**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘానికి సోమవారం మొత్తం 21 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల అధికారి యూసుఫ్ అలీ తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన బాల్న వెంకటేశ్వర్లు ప్యానెల్‌లో బాల్ని వెంకటేశ్వర్లు,సామల గౌరయ్య,పున్న యాదగిరి,జెల్లా లక్ష్మీనారాయణ,అలువాల వెంకటేశ్వర్లు,చిలుకూరి వెంకటేశ్వర్లు,బొప్పని శంభులింగం,చిలుకూరి సుజాత,మిర్యాల విమల నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లింగాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, సిల్క్ సహకార సంఘం అధ్యక్షురాలు గోలి పద్మ,మాజీ కౌన్సిలర్ రాచకొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరమే న్యాయం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పోలీస్ గ్రీవెన్స్‌లో వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన దాదాపు 38 మంది బాధితుల సమస్యలను ఎస్‌పి స్వయంగా విని వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు,ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి వివాదాలపై ఫిర్యాదులు చేశారు.ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్‌పి ఎలాంటి జాప్యం లేకుండా వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించి,అవసరమైన చోట కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుదారులకు పరిష్కారంపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

# కొన్ని మిల్లులపైనే చర్యలా?

### మిగితావాటి సంగతేంటి?




**ప్రజాపక్షం/సూర్యాపేట** : రైస్ మిల్లుల్లో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు సిఎంఆర్ కోసం రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని జిల్లాలో దాదాపు 70 మిల్లులకు అప్పగించారు. దీనికి సంబంధించి మిల్లింగ్ చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాల్సి ఉండగా రైస్ మిల్లర్స్ మొండికేశారు. దీనితో జిల్లాలో 2022/23 రబీ సీజన్‌లో మిల్లర్లకు సిఎంఆర్ కోసం అప్పగించిన ధాన్యాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ధాన్యాన్ని టెండర్ వేసింది. ఈ టెండర్ ధాన్యానికి సంబంధించి మిల్లర్లు రూ.812 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా గత మూడు సంవత్సరాలు నుండి జాప్యం చేస్తుండడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీంతోపాటు మిగతా సీజన్‌లో అప్పగించిన ధాన్యానికి కూడా సిఎంఆర్ అప్పగించకుండా మొండిగా వ్యవహరిస్తున్న మిల్లర్ల భరతం పట్టేందుకు స్వయంగా సిఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. దీనిలో భాగంగా నెల రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లా పౌరసరఫరాల అధికారులతో కలిసి మిల్లుల్లో తనిఖీలు చేపట్టారు. జిల్లాలో 70 మిల్లులకు అధికారులు సిఎంఆర్ ధాన్యం అప్పగించగా దాదాపు 25 మిల్లుల్లో అధికారులు తనిఖీలు చేసి 18 రైస్ మిల్లుల్లో ధాన్యం పక్కదారి పట్టించినట్లుగా గుర్తించారు. దీని విలువ దాదా పు రూ.450 కోట్లు ఉంటుందని తేల్చి ఇందులో కొంతమంది కొన్ని మిల్లుల యజమానులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. మరికొంత మంది మిల్లర్లు కొంత బకాయిని చెల్లించి మిగతా దానికి సమయాన్ని కోరి కేసుల నుండి బయటపడ్డారు.

బకాయిలు ఉన్న ప్రతి మిల్లును తనిఖీ చేయాల్సిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లై అధికారులు అన్ని మిల్లులను చేయకుండా కొన్ని మిల్లుల్లోనే తనిఖీలు చేశారు. గత వారం రోజుల నుండి ఈ తనిఖీలకు బ్రేక్ వేయడంతో కొంత మంది మిల్లర్లనే అధికారులు టార్గెట్ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు తనిఖీలు చేయాల్సిన మిల్లులు చాలానే ఉన్నాయి. ఈ మిల్లులకు సంబంధించిన యజమానులు ప్రభుత్వం అప్పగించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అయినా వారు మిల్లుల వైపు అధికారులు కన్నెత్తి చూడలేదు. హుజూర్‌నగర్ నియోజక వర్గంలోని గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో ఉన్న కొన్ని మిల్లులతోపాటు సూర్యాపేట నియోజక వర్గంలోని చివ్వెంల, ఆత్మకూర్(ఎస్), పెన్‌పహాడ్, తుంగతుర్తి నియోజక వర్గంలోని కొన్ని మిల్లుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం చర్చకు దారితీస్తుంది. ధాన్యం పక్కదారి పట్టించి కేసుల పాలైన మిల్లర్లు మేమే దొంగలమా మిగతా మిల్లుల్లో అవకతవకలు జరగలేదా అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. జిల్లాకు చెందిన కొంతమంది పౌరసరఫరాల శాఖలో పనిచేస్తున్న అధికారులు తనిఖీలకు వచ్చే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను వారికి అంటకాగుతూ అక్రమాలకు పాల్పడ్డ మిల్లర్ల మిల్లులపై తనిఖీలు నిర్వహించకుండా అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు తమకు పార్టీకి సంబంధించిన వారి మిల్లులపై తనిఖీలు నిర్వహించకుండా అడ్డుకుంటున్నట్లు కూడా వ్యాపారుల్లో చర్చ పెద్దఎత్తున సాగుతుంది. దీనితోనే గత వారం రోజులుగా జిల్లాలో తనిఖీలకు బ్రేక్ పడ్డట్లు సమాచారం. ఇప్పటికైనా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎవరి మాటలు వినకుండా మిగతా మిల్లులపై తనిఖీలు చేస్తే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం లేకపోలేదు.

# సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా

### నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నిరంతరం కృషి అవసరం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైద్రాబాద్:** నిరుద్యోగం నేడు మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. విద్యావంతులైన యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలు నైపుణ్యాభివృద్ధి సంస్థల సమిష్టి బాధ్యత అని అన్నారు. నిరుద్యోగ సమస్య ఒక్క రోజులో లేదా ఒక్క జాబ్ మేళాలో పూర్తిగా పరిష్కారం కాదని మంత్రి స్పష్టం చేశారు. యువత విద్యార్హతల, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం ప్రణాళికబద్ధమైన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను నియామక సంస్థలతో నేరుగా అనుసంధానం చేయడం ఎంతో ముఖ్యమని అన్నారు. తన 32 ఏళ్ల ప్రజాజీవితంలో ఎమ్మెల్యేగా, ఎంపిగా, మంత్రిగా, టిపిసిసి అధ్యక్షుడిగా సాధ్యమైనంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రయత్నాలను భవిష్యత్‌లో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 19వ తేదీన శనివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కోదాడ పట్టణంలోని సిసిరెడ్డి కాన్వెంట్ స్కూల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన ఆర్థిక సహాయాన్ని సింగరేణి సిఎస్‌ఆర్ నిధుల ద్వారా అందిస్తుందని తెలిపారు. 2025 ఆక్టోబర్‌లో నిర్వహించిన హుజూర్‌నగర్ మెగా జాబ్ మేళాకు దాదాపు 40వేల మంది నమోదు చేసుకోగా, 20,463 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని గుర్తు చేశారు. వారిలో 2041 మంది ఉద్యోగాలుఉ ఎంపిక కాగా, మరో 1533 మంది తదుపరి నియామకాల కోసం షార్ట్‌లిస్టు అయ్యారని తెలిపారు. మొత్తం 3574 మంది యువతకు ప్రత్యక్షంగా లేదా భవిష్యత్‌లో ఉపాధి పొందే అవకాశం లభించిందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కన్వీనర్‌గా జాబ్ మేళా నిర్వహణ కమిటి ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్లగొండ ఎంపి కె. రఘువీర్‌రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహా, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, కందుల కోటేశ్వరరావు, సింగరేణి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అభ్యర్థుల నమోదు కంపెనీల భాగస్వామ్యం, ప్రచారం, ఇంటర్వ్యూ, సదుపాయాలు, రవాణ భద్రత ఆహారం, తాగునీరు పారిశుద్ధ్యం, తదితర ఏర్పాట్లను కమిటి సమన్వయం చేస్తుందని తెలిపారు. నిర్వహణ కమిటి తొలిసమావేశం సెప్టెంబర్ 10న సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని సచివాలయంలో వెల్లడించారు.

# చిత్తడి నేలల సంరక్షణ నోటిఫికేషన్‌పై సమీక్ష

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : జిల్లా చిత్తడి నేలల కమిటి అధికారులతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి చిత్తడి నేల యొక్క క్షేత్రస్థాయి పరిశీలన, సరిహద్దుల నిర్ధారణను పూర్తి చేయాలని సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి చిత్తడి నేలల నోటిఫికేషన్ ప్రక్రియను క్రమబద్దీకరించడానికి, వేగవంతం చేయడానికి జిల్లా కలెక్టర్‌ను చైర్‌పర్సన్‌గా, డిఎఫ్‌ఓను సభ్య కార్యదర్శిగా, సంబంధిత శాఖల అధికారులను సభ్యులుగా నియమించి, జిల్లా చిత్తడి నేలల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని పిసిసిఎఫ్ తెలిపినట్లు తెలిపారు. శాటిలైట్ చిత్రాల నుండి పొందిన చిత్తడి నేలల సరిహద్దుల క్షేత్రస్థాయి ధృవీకరణ, నిర్ధారణ ప్రక్రియను క్రమబద్దీకరించడానికి, వేగవంతం చేయడానికి సంక్షిప్త పత్రం తయారీకి, నోటిఫికేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనల సమర్పణకు జిల్లాస్థాయి చిత్తడి నేలల కమిటిలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 302 చిత్తడి నేల యొక్క క్షేత్రస్థాయి పరిశీలన, సరిహద్దుల నిర్ధారణను సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి చేయాలని కమిటి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ చిత్తడి నేలలు ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, పులిచింతల రిజర్వాయర్, మూసి ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్‌ల చిత్తడి నేలలను కూడా నోటిపై చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటి సభ్యులు అడిషనల్ కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్‌రాజ్, జిల్లా అటవీ అధికారి దామోదర్ రెడ్డి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు భువన్ రిభు పోరాటానికి అంతర్జాతీయ గుర్తింపు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పిల్లల హక్కుల పరిరక్షణ,బాల్య వివాహాల నిర్మూలన కోసం భువన్ రిభు నేతృత్వంలో సాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి హిమ బిందు పేర్కొన్నారు.ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాలల హక్కుల కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు సాగించిన నిరంతర పోరాటానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు. నవంబర్ 27ను అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవంగా గుర్తించే దిశగా ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.బాల్య వివాహాలను కేవలం సామాజిక సమస్యగా కాకుండా బాలల హక్కుల ఉల్లంఘనగా చూడాలని, ప్రతి బాలికకు విద్య, రక్షణ, సమాన అవకాశాలు అందేలా సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని కోరారు.ఆశ్రిత డైరెక్టర్ ఎస్. నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు చట్టపరమైన చర్యలతో పాటు సామాజిక చైతన్యం అవసరమని, జిల్లాలో తమ ఆధ్వర్యంలో జరగబోయే అనేక బాల్య వివాహాలను అడ్డుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, సీడీపీవో వేణు, రిసోర్స్ పర్సన్ డేవిడ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ శోభారాణి,డీసీపీయూ అధికారులు,అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై వారానికోసారి సమీక్షించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశం



**ప్రజాపక్షం/నల్లగొండ** : మండల ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి వారం మండలంలో సమీక్షించి నివేదిక సమర్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు.ఆ నివేదికల ఆధారంగా ప్రతి శుక్రవారం జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 88 మంది దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. వీటిలో వ్యక్తిగత,ఉద్యోగ,ఉపాధి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితా సవరణ నోటీసులు జారీ చేసిన ఓటర్ల విచారణ పురోగతిని పెంచాలని,ప్రతి నోటీసును ఈఆర్‌ఓలు విచారించి, ధృవపత్రాలను పరిశీలించి బిఎల్‌ఓల ద్వారా అప్‌లోడ్ చేయించాలని సూచించారు.డబుల్ బెడ్ రూం ఇళ్లు ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారుల గుర్తింపు పూర్తి చేయాలని,గుడిసెల్లో నివసించే వారి వివరాలను త్వరగా పంపించాలని ఆదేశించారు.ప్రజావాణి ఫిర్యాదులు అన్ని స్థాయిల్లో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.టీబీ ముక్త్ భారత్ జిల్లాలో టీబీ నిర్మూలనకు జిల్లా, మండల స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్‌ఓ డాక్టర్ రాహుల్‌ను ఆదేశించారు. జనవరి నుండి ఇప్పటివరకు 1368 మంది టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి,డీఆర్‌ఓ దశరథ్ పాల్గొన్నారు.

**ఎస్‌ఐఆర్–2026 ప్రక్రియ వేగవంతం: కలెక్టర్ చంద్రశేఖర్**

ఎస్‌ఐఆర్2026 ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి పి.సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్‌ఐఆర్2026 ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్‌ఐఆర్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో నోటీసులు జారీ చేసిన కేసుల తదనంతర ప్రక్రియ కొనసాగుతోందని,ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేస్తామని చెప్పారు.డాక్యుమెంటేషన్ పరిశీలన,విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, డాక్యుమెంట్లు లేని కేసులకు అవసరమైన పత్రాలను త్వరగా సేకరించి ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.



## స్వచ్ఛ వాయు సర్వేక్షణలో జాతీయ స్థాయిలో నల్లగొండకు 2వ ర్యాంకు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** స్వచ్ఛ వాయు సర్వేక్షణలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మక గుర్తింపు పొందింది.కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని ఇందిరా పర్యావరణ భవన్‌లో జరిగిన స్వచ్ఛ వాయు దివస్2026 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 130 పట్టణ స్థానిక సంస్థలు పాల్గొనగా.. కేటగిరి3లో నల్లగొండ కార్పొరేషన్ 2వ ర్యాంకు దక్కించుకుంది. ఈ సందర్భంగా రూ.20 లక్షల నగదు బహుమతితో కూడిన అవార్డును మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కమిషనర్ బి.వంశీ కృష్ణ,16వ డివిజన్ కార్పొరేటర్ పెరిక స్వాతి స్వీకరించారు. గాలి నాణ్యత మెరుగుదల, రహదారి దుమ్ము నియంత్రణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పచ్చదనం పెంపు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకు ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు నల్లగొండ కార్పొరేషన్‌కు గర్వకారణమని,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండను రాష్ట్రంలోనే నంబర్ వన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కమిషనర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారం, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో నల్లగొండ నగరానికి మరింత మెరుగైన పట్టణ మౌలిక వసతులు, ఆధునిక పౌర సౌకర్యాలు, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనం, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అందించే దిశగా చర్యలు కొనసాగిస్తామన్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నల్లగొండ నిర్మాణానికి మరింత సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

## ప్రజావాణికి స్పందన కరువు



**ప్రజాపక్షం/నడిగూడెం:** మంచి లక్ష్యంతో ప్రభుత్వం మండలాల్లో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆచరణలో మాత్రం శూన్యంగా మారిందని పేరుకు మాత్రంప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. నెలరోజుల నుంచి జరుగుతున్న ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం మాత్రం జరగడంలేదని ప్రజలు తెలియజేస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతున్నట్లు తెలవకపోవడం గమనార్హం. గత నెల రోజుల నుండి ప్రజావాణి కార్యక్రమం చేపడుతున్న ఒకటి, రెండు అంతకంటే ఎక్కువ ఫిర్యాదులు రావట్లేదని తెలుస్తోంది. ప్రజావాణి కార్యక్రమంపై అధికారులకు, ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలం చెందారని విమర్శించారు.


అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించింది లేదని, ప్రజావాణి కార్యక్రమం పట్ల అవగాహన కల్పించడంలో కూడా అధికారులు విఫలమయ్యారని ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో 18 గ్రామాలు ఉన్నాయని, ప్రతి గ్రామంలో తాగు నీటి సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. ఇప్పటికైనా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణిలో 13 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 13 ఫిర్యాదులు వచ్చినట్లు కార్యాలయ డీఏఓ జె.శ్రీనివాస్‌శర్మ తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు చెప్పారు. ప్రజావాణిలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి 2 దరఖాస్తులు, ఎస్పీడీవో మిర్యాలగూడకు 1, మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి 1, మాడ్గులపల్లి తహసీల్దార్‌కు 1, తిరుమలగిరి సాగర్ తహసీల్దార్‌కు 1, త్రిపురారం తహసీల్దార్‌కు 1, వేములపల్లి తహసీల్దార్‌కు 1 చొప్పున ఫిర్యాదులు అందినట్లు డీఏఓ జె. శ్రీనివాస్ శర్మ తెలిపారు.కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు 1, మిర్యాలగూడ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు 1, ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజనీర్‌కు 1 దరఖాస్తు వచ్చినట్లు చెప్పారు. ప్రజల నుంచి అందిన వినతులను పరిశీలించి ఆయా శాఖల పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు అందజేసినట్లు తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. జగదీశ్వర్‌రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆదినారాయణ, బిక్షం, ఉద్యానవన శాఖ అధికారి నసీమా మెహ్రిన్, హెచ్‌డబ్ల్యూఓ జానిమియా, నరేష్, విద్యుత్ సబ్ ఇంజనీర్ గోపి, ఎక్సైజ్ ఎస్ఐ షేక్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/నేరడిగొండ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న పలువురు ఉపాధ్యాయులను నేరడిగొండ మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యాబోధనలో అంకితభావం, ప్రతిభ కనబరిచి ఈ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను అభినందించారు. రాబోయే రోజుల్లో వీరు మరింతగా రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పాపన్నపేటలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పార్టీ శ్రేణులు పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హామీలను అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సన్న వడ్లకు బోనస్ విషయంలో ఏడు రకాలకే పరిమితం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి జగన్, పాపన్నపేట మాజీ సర్పంచ్ తిమ్మయ గారి గురుమూర్తి గౌడ్, అరెపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథ్‌రావు, వెంకటేశం, నార్సింగి సర్పంచ్ దారబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ లు బాబాగౌడ్, కిష్టాగౌడ్, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, సిద్దిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో నిప్పంటించుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/రామాయంపేట :** పోలీస్‌స్టేషన్‌లో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం సాయంత్రం రామాయంపేట పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పట్టణానికి చెందిన ఉప్పరి ఇంద్రాల దుర్గాప్రసాద్ (33) ఓ వివాహిత తను ప్రేమించుకుంటున్నామని తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు తనను దూరం పెడ్తుందని తన చావుకు వారే కారణమని వాట్సాప్ గ్రూప్‌లో పెట్టి పోలీస్‌స్టేషన్‌లో నిప్పంటించుకున్నాడు. గమనించిన పోలీసులు మంటలను ఆర్పి ఆసుపత్రికి తరలించారు. అమ్మాయిని గత కొద్ది రోజులుగా దుర్గాప్రసాద్ వేదిస్తున్నాడని గతంలో హైద్రాబాద్‌లోని షీటీంకు ఫిర్యాదు చేశారని, రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో తిరిగి ఫిర్యాదు చేయగా సోమవారం కేసు నమోదు చేసి విచారణకు రావాలని దుర్గాప్రసాద్‌కు ఫోన్ చేయగా అతని తమ్ముడు స్పందించి మధ్యాహ్నం వస్తాడని సమాచారం ఇవ్వడం జరిగిందని వస్తూనే నిప్పంటిచుకోగా మంటలను ఆర్పి ఆసుపత్రికి తరలించినట్లు సిఐ సైదా, ఎస్ఐ బాల్‌రాజులు విలేఖరుల సమావేశంలో తెలిపారు. బాధితుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.



## ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శబాష్‌పల్లి సర్పంచ్ అయ్యగారి యాదగిరి అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ సర్పంచ్ పార్వతి హయంలో శబాష్‌పల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 261లో తూప్రాన్‌నర్సాపూర్ ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న లక్షల రూపాయల విలువైన 6గుంటల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేశారన్నారు. ఈ కబ్జా విషయంపై జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థులతో కలసి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మాజీ సర్పంచ్ కుటుంబం చేసిన అక్రమ భూకబ్జా గురించి అధికారులకు ఫిర్యాదు చేయడంతోనే రంగవల్లి సత్యం మాపై కక్షగట్టి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రధానరహదారిపై ఉన్న ప్రమాద సూచికబోర్డులు కనబడక తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలుపడంతోనే గ్రామపంచాయతీ తీర్మాణంతోనే అక్కడ కొన్ని పూలమొక్కలు తొలగించాల్సి వచ్చిందని ఆయన వివరించారు. ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాలలోకి వచ్చామే తప్పా మాజీ సర్పంచ్ భర్త వ్యవహరించినట్టు కేవలం సంపాదన పెంచుకోవడం కోసం కాదని ఆయన అన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసిన వ్యక్తులపై తక్షణమే అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జోడు సత్యనారాయణ, పానగారి వెంకటేష్, గంట నర్సింలు, జోడు దిలేష్, గుండె యాదగిరి, మస్కూరి భాస్కర్, మార్తామాన్ మహేశ్, పాలట యాదగిరి, కోదండచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 420 హామీలపైన బిఆర్ఎస్ పోరుబాట

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 13,డిక్లరేషన్లు ,ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ కు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ నాయకులు,కార్యకర్తలు విజ్ఞాప పత్రం అందజేసారు. ఈసందర్బంగా ఎమ్మెల్య గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ప్రగల్బాలు ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి నేడు పరిపాలన పగ్గాలు, 1000 రోజులు గడుస్తున్న ఒక్క హామీ అమలు చేయకపోవడంతో పాటు ప్రజా వ్యతిరేక విదానాలు, అవసంబిస్తూ ప్రజలను నరకయాతనకు గురిచేస్తున్నారని వారు విమర్శించారు. ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తూనే ఉంటుందని వారు తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ విమర్శలు

### సునీతా రెడ్డి పై నమ్మకం కోల్పోయిన ప్రజలు
### కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు
### మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే
### కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బి ఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రస్తుత ఎమ్మెల్యే సునీత రెడ్డి నియోజకవర్గంలో ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల ప్రజా పాలన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ వికాస యాత్రలో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనలో చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వారు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అయితే అభివృద్ధిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వాస్తవాలను వివరించేందుకు విజయోత్సవ వికాస యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సునీతారెడ్డికి సొంత పార్టీ నాయకుల నుంచే వ్యతిరేకత ఉందంటూ వారు ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో మళ్ళీ రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల ప్రజా పాలన విజయోత్స వికాస యాత్రను యాత్ర హైదరాబాద్ మార్గంలో ఉన్న శ్రీ మల్లన్న ఆలయం నుండి ప్రారంభమైన విజయోత్సవ వికాస యాత్ర నాయకులు కార్యకర్తలు నృత్యాలు ఆనందోత్సవాలతో బస్టాండ్ రోడ్డు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మచునూరి లక్ష్మి రాజు యాదవ్, జిల్లా నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ సుధీర్ గౌడ్, దావూద్, ఇలియాస్, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్, మాజీ జెడ్పిటిసి కమలా పూల్ సింగ్, అశోక్, నవీన్ గుప్తా, హకీమ్, మాధవ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ఆయన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోరుతూ జైనూర్ మండలం ఊషేగాంకు చెందిన జయ కళాబాయి, కోవ కమలాబాయి, రెబ్బెన మండలం గోలేటి టౌన్‌షిప్‌కు చెందిన గుండేటి స్వరూప దరఖాస్తులు సమర్పించారు. ఒంటరి మహిళ పింఛన్ కోసం కాగజ్‌నగర్ మండలం కోయవాగుకు చెందిన కాంపెల్లి అరుణ, వితంతు పింఛన్ కోసం అంకుశాపూర్‌కు చెందిన నగోషా యమునబాయి అర్జీలు అందజేశారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన జూపాక పోచం తన పట్టా భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, చింతలమానేపల్లి మండలం బూరేపల్లికి చెందిన జాడి భగవాన్ తన భూమి వేరొకరి పేరిట తప్పుగా నమోదైనందున సవరించి పాసుపుస్తకం ఇవ్వాలని కోరారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో స్థానిక సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** ప్రజావాణి కార్యక్రమంతో స్థానిక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని జక్రాన్‌పల్లి తహసీల్దార్ కిరణ్మయి, ఎంపిడిఓ సతీష్ కుమార్‌లు తెలిపారు. సోమవారం నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడిఓ లు మాట్లాడుతూ.. ప్రజావాణిలో 8దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని ఆయా శాఖల అధికారులు పంపామని, వాటిని పరిష్కారానికి కృషి చేయాలని వారికి సూచించామన్నారు. ఇందులో రెవెన్యూకు 4, ఎంపిడివో కార్యాలయానికి రెండు, ఎంపివో కు ఒకటి, హౌసింగ్ బోర్డుకు ఒకటి చొప్పును దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని ఆయా శాఖల అధికారుల ద్వారా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన 21మంది అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజల సమస్యల సత్వర పరిస్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి పిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ, జరిపి బాదితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ,అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన పిర్యాదు దారుల నుండి పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ వారితో ప్రత్యేక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. సంబందిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతి పర్యాదును నిష్పక్షపాతంగా జరిపి భాదితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్బంగ ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ తమ సమస్యకు పరిష్కారం లభించిని పక్షంలో ప్రజలు ఏలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్, కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వారిసమస్యలకు చట్టపరమైన పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణికి 116 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావుతో పాటు ట్రేనీ కలెక్టర్ సురేష్, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధి సిబ్బందికి అందని వేతనాలు

### మూడు నెలలుగా నిలిచిన జీతాలు
### ఆర్థిక ఇబ్బందుల్లో ఉద్యోగుల కుటుంబాలు

**ప్రజాపక్షం/కేరమేరి :** ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేరమేరి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాన్ని అమలు చేస్తూ కూలీలకు పని కల్పిస్తున్న ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు నిలిచిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, నిత్యావసర సరుకులు, వైద్య ఖర్చులు చెల్లించలేక అవస్థలు పడుతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 15 మండలాల్లో కూలీలకు వంద రోజుల పని కల్పించే లక్ష్యంతో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయి. ఈ వ్యవస్థలో సుమారు 148 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, 78 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, 37 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 11 మంది అదనపు కార్యక్రమాల అధికారులు, ఇతర ఔట్సోర్సింగ్ అటెండర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరందరికీ కొందరికి రెండు నెలలు, మరికొందరికి మూడు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ ఫలితం దక్కడం లేదని సిబ్బంది వాపోతున్నారు.

**నిధుల కొరతే కారణమా? :** వేతనాల చెల్లింపులపై అధికారులను వివరణ కోరగా నిధులు రాగానే చెల్లిస్తామనే సమాధానం లభిస్తోందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు తమను వినియోగించుకుంటూ జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం చేయడం వల్ల కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

**ఉద్యోగ భద్రత కల్పించాలి :** ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కేవలం వేతనాల జాప్యమే కాకుండా ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం వంటి సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా ఉన్నాయి. తమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాలకులు మారినా తమ సమస్యలు మారడం లేదని, ప్రస్తుత ప్రభుత్వమైనా స్పందించి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు లేదా ఫిక్స్ టెన్యూర్ విధానం ద్వారా శాశ్వత భరోసా కల్పించాలని కోరుతున్నారు.

**కుటుంబం గడవడం కష్టంగా మారింది: శేఖర్,** ఇజిఎస్ కంప్యూటర్ ఆపరేటర్ మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ తీవ్ర భారంగా మారిందని ఇజిఎస్ ఔట్సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదువుల ఫీజులు, ఇంటి నిత్యావసర ఖర్చులు తీర్చలేక సతమతమవుతున్నామని తెలిపారు. అధికారులను అడిగితే నిధులు రాగానే ఇస్తామని చెబుతున్నారే తప్ప నిర్దిష్ట సమయం పేర్కొనడంలేదని, ఉద్యోగం పైనే ఆధారపడి జీవిస్తున్న తమకు సకాలంలో వేతనం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాలు చెల్లించాలని కోరారు.

**ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం : సురేష్, ఔట్సోర్సింగ్ అటెండర్**
మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో నిత్య జీవితం గడవడం కష్టతరంగా మారిందని కేరమేరి మండల ఔట్సోర్సింగ్ అటెండర్ సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ తిరిగితే నిధులు లేవనే సమాధానం చెబుతున్నారని, ఉద్యోగ భద్రత లేకపోవడంతో పాటు వచ్చే అరకొర వేతనం కూడా సకాలంలో రాకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను అర్థం చేసుకుని పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ పాండు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు వినతిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు జడ్పీ సిఇఒ జానకిరెడ్డి మైనార్టీ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు కలసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబందించిన పిర్యాదులు వినతులను స్వీకరించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ ప్రజావాణి అందిన ప్రతి దరఖాస్తును సంబందిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రధానంగా హాస్టల్స్ హౌసింగ్ ,పౌరసరఫరాలకు సంబందించిన పిర్యాదులు వినతులు, వస్తున్నాయని శాఖల అధికారులు నీటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజావాణిలో ప్రదానంగా రెవెన్యూ,హౌసింగ్,పెన్షన్లు, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి పోలీస్, ఎంప్లాయిమెంట్, ఎస్సీ ,బిసి అభివృద్ధి సహకార సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ,వ్యవసాయం, డీఆర్డీఓ, మిషన్ భగీరథ, నీటీపారుదల, ఆర్‌సిఓ ఎస్సీ, ఎస్టీ, బిసీ అభివృద్ధి సహకార సర్వే అండ్ ల్యాండ్, రికార్డ్స్, వ్యవసాయం డిఆర్డీ మిషన్ భగీరథ, నీటిపారుదల ,ఆర్‌సిఒ మున్సిపల్, విద్య పౌరసరపరాలు, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య వక్స్ బోర్డు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని చైతన్య వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ ఖయ్యూం డిమాండ్ చేశారు. సంఘం సభ్యులతో కలిసి సోమవారం కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ మధుకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వికలాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు. ధ్రువపత్రాల జారీ, పింఛన్లు, ఉపాధి అవకాశాల కల్పనలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వికలాంగులు ప్రవీణ్, గుల్జార్, మహ్మద్, సత్తి పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ నోటీసుల విచారణ పరిశీలించిన సబ్ కలెక్టర్

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న వారు సరైన ధ్రువ పత్రాలను సమర్పించి అధికారులకు సహకరించాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష్ చౌదరి సూచించారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో సోమవారం కొనసాగుతున్న ఎస్ఐఆర్ నోటీసుల హీరింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. హీరింగ్ జరుగుతున్న తీరుపై బిఎల్ఓలను వివరాలు అడిగి తెలుసుకున్న సబ్ కలెక్టర్, హాజరైన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సరైన పత్రాలు అధికారుల పరిశీలనకు అందుబాటులో ఉంచితే నిబంధనల ప్రకారం సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. నోటీసులకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే అధికారుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, బిఎల్ఓలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణిలో అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి,వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.ఒక సమస్య పరిష్కారానికి ఒకటి కంటే ఎక్కువ శాఖల ప్రమేయం ఉన్నప్పుడు ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి విద్య, వైద్యం,ఇందిరమ్మ ఇండ్లు,పింఛన్లు,భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డి.ఆర్.ఓ. రాథోడ్ రమేష్,డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి


### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు,వినతులను స్వయంగా స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదుదారులు తెలిపిన సమస్యలను క్షుణ్ణంగా విన్న జిల్లా ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

# రీల్

‘ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ‘ఎపిక్ – ఫస్ట్ సెమిస్టర్’. ’90s’ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న దర్శకుడు ఆదిత్య హాసన్ ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతుండటం విశేషం. ’


## బాలయ్య కొత్త సినిమా టైటిల్ ‘దాదా’



నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బాలయ్య ‘ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా‘ అనే టైటిల్‌తో గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి భారీ బజ్‌ను క్రియేట్ చేస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం టైటిల్‌ను పోస్టర్, పవర్ ఫుల్ గ్లింప్స్ ద్వారా ప్రకటించారు. ‘దాదా’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. పోస్టర్‌లో బాలకృష్ణ మాస్ అవతార్‌లో కనిపించారు. టైటిల్ గ్లింప్స్ బాలకృష్ణ క్యారెక్టర్ పవర్, ఆరాను ప్రజెంట్ చేస్తూ ఆయనను ‘షేర్’ (సింహం)గా సంబోధించే వాయిస్‌ఓవర్‌తో వీడియో ఓపెన్ అవుతుంది. పోలీస్ అధికారులు ఆయనను చుట్టుముట్టి ఛాతిలో కాల్చేస్తామని హెచ్చరిస్తారు. ‘నాకు గురి పెట్టడానికి ఒంట్లో పొగరు వేలికి ట్రిగ్గర్ ఉంటే సరిపోదు.. బుల్లెట్స్‌కి బలుపు, గన్స్‌కి గట్స్ ఉండాలి’ అని బాలయ్య చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ అదిపోయింది‘దాదా’ డిసెంబరు 24న థియేటర్లలోకి రానుంది.‘దాదా’లో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా అరవింద్ ఎస్. కశ్యప్, మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎస్. థమన్ పనిచేస్తున్నారు. ఏఎస్. ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. రామ్‌లక్ష్మణ్, రవి వర్మ, వెంకట్ యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.

## ఉక్రేన్–రష్యా యుద్ధం నేపథ్యంలో ‘ఆపరేషన్ గంగా’

మలయాళ నటుడు మోహన్‌లాల్ హీరోగా శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ టైటిల్‌ను ప్రకటించారు. ఎల్367గా తెరకెక్కుతున్నఈ చిత్రానికి విష్ణు మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు ‘ఆపరేషన్ గంగా’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. బైజు గోపాలన్, వి.సి. ప్రవీణ్ కో–ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తుండగా, కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. విష్ణు మోహన్ దర్శకత్వం వహిస్తున్న మూడో సినిమా ఇది. ఆయన తొలి చిత్రం ‘మెప్పడియాన్’తోనే నేషనల్ అవార్డు అందుకుని గుర్తింపు తెచ్చుకున్నారు.‘ఆపరేషన్ గంగా’ ఉక్రేన్ రష్యా యుద్ధం నేపథ్యంలో భారత్ చేపట్టిన చారిత్రాత్మక ఎవాక్యుయేషన్ మిషన్. ఈ సినిమా షూటింగ్ జార్జియాలో ప్రారంభమైంది. త్వరలో మోహన్‌లాల్ షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. పోలాండ్, జార్జియా, కజకిస్థాన్, ఢిల్లీ, డెహ్రాడూన్, కొచ్చి ప్రాంతాల్లో మొత్తం 180 రోజుల పాటు షూటింగ్ జరిపేలా ప్లాన్ చేశారు. మోహన్‌లాల్‌తో పాటు బాలీవుడ్ స్టార్ అర్జున్ రాంపాల్, అదిల్ హుస్సేన్, భాగ్యశ్రీ బోర్సే, పార్తిబన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ‘ఆపరేషన్ గంగా’కు మరో ప్రత్యేకత కూడా ఉంది. ‘ధురంధర్’ పాన్ ఇండి యా సినిమా భారీ విజయాన్ని అందుకున్న తర్వా త ప్రముఖ మ్యూజిక్ కంపోజర్ శశ్వత్ సచ్‌దేవ్ ఈ చిత్రానికి సంగీతం అం దిస్తున్నారు. ‘పుష్ప 1’, ‘పుష్ప 2’ సినిమాలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన మిరోస్లావ్ కుబా బ్రోజెక్ ఈ సినిమాకు కెమెరా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ‘ధురంధర్’, ‘కిల్’ చిత్రాలకు యాక్షన్ డైరెక్టర్‌గా పనిచేసిన సే యంగ్ ఓ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.



## ‘గోల్డ్ స్పాట్’ గ్లింప్స్ రిలీజ్



ర్యాడిక్స్ సినిమాస్ బ్యానర్ నిర్మిస్తున్న కొత్త మూవీ ‘గోల్డ్ స్పాట్’. ఈ చిత్రాన్ని విజయకృష్ణ లింగమనేని ప్రెజెంట్ చేస్తున్నారు. ప్రొడ్యూసర్ రవితేజ పచ్చిపాల నిర్మిస్తున్న ఈ చిత్రంలో అభిషేక్, కాజల్ చౌదరి హీరో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ‘అంబాజీపేట మ్యారేజి బ్యాండు‘ చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు దుష్యంత్ కటికనేని ఈ సినిమాకు కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందిస్తున్నారు. శ్రీ చౌదరి ఇనగంటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. దుష్యంత్ దగ్గర వర్క్ చేసిన వేణు కార్తికేయన్ ‘గోల్డ్ స్పాట్’ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. గోల్డ్ స్పాట్ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. హీరోయిన్ తన ప్రాణానికి ప్రాణమైన తన స్నేహితుడు రామ్ గురించి చెబుతూ ఈ టీజర్ ఆసక్తికరంగా మొదలువుతుంది. ’అమ్మను చిన్నప్పుడే తీసుకువెళ్లిపోయిన ఆ దేవుడే, నాకు రామ్ ను పరిచయం చేశాడంటూ.. హీరోయిన్ చెప్పడం ఆమె అతన్ని ఎంతగా ప్రేమిస్తుందో తెలియజేస్తోంది. ’మనకు జీవితంలో ఎంతోమంది పరిచయమవుతుంటారు. కానీ ఒక్కరే జీవితంగా మారిపోతారు..’ అంటూ హీరోయిన్ చెప్పిన డైలాగ్ హార్ట్ టచింగ్ గా ఉంది. ఎమోషనల్ డెప్త్ ఉన్న ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీని ఈ చిత్రంలో చూడబోతున్నట్లు గ్లింప్స్ తో తెలుస్తోంది. అభిషేక్, కాజల్ చౌదరి, తదితరులు నటిస్తున్నారు.

## సెన్సార్ ఇబ్బంది పెట్టడం ధర్మం కాదు

**ఆర్. నారాయణ మూర్తి**

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు పీరియడ్ ఎలిమెంట్స్, హ్యూమర్, రొమాన్స్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ‘కామ్రేడ్ కళ్యాణ్’తో అలరించబోతున్నారు. జానకి రామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 9న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే గ్లింప్స్, పాటలతో ఆసక్తిని పెంచిన మేకర్స్.. తాజాగా సినిమా టీజర్‌ను విడుదల చేశారు.1992లో ఆంధ్రా, ఒడిశా సరిహద్దు నేపథ్యంలో ‘కామ్రేడ కళ్యాణ్’ కథ సాగుతుంది. ఇందులో శ్రీ విష్ణు థియేటర్ ఓనర్‌గా కనిపించారు. విప్లవ చిత్రాల దర్శకుడు ఆర్.నారాయణమూర్తికి ఆయన వీరాభిమాని. ఆయన సినిమాలనే ఎక్కువగా థియేటర్‌లో ప్రదర్శిస్తుంటాడు. ఇలా సంతోషంగా, ఎలాంటి సమస్యలు లేకుండా సాగిపోతున్న అతని జీవితంలోకి ఓ ఒడియా అమ్మాయి వస్తుంది. ఆమెతో ప్రేమలో పడిన తర్వాత పరిస్థితులు అనూహ్యంగా మారుతాయి. చివరికి అతడిని నక్సలిజం వైపు నడిపించే పరిస్థితులు ఏర్పడతాయి. టీజర్ రిలీజ్ సందర్భంగా ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసే వారిని కామ్రేడ్స్ అంటారు. కాకపోతే సెన్సార్ వాళ్లు ‘కామ్రేడ్ అనే పదంపై అభ్యంతరం తెలిపారని విన్నాను. ‘సెన్సార్ ఇబ్బంది పెట్టడం ధర్మం కాదు’. సినిమా అనేది చాలా మంది శ్రమతో కూడుకున్న పరిశ్రమ. దయచేసి ఆ పరిశ్రమని ఇబ్బం ది పెట్టకండి. ఇది భావ ప్రకటన స్వేచ్ఛ. దాన్ని మీరు అడ్డుకోవద్దు. ఇది నా విజ్ఞప్తి అన్నారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీ విష్ణు, రచయిత విజయేంద్ర ప్రసాద్ , డైరెక్టర్ బాబీ, డైరెక్టర్ శివ నిర్వాణ, నందిని రెడ్డి, బివిఎస్ రవి, డైరెక్టర్ వివన్ ఆదిత్య, డైరెక్టర్ జానకిరామ్, నిర్మాత కోన వెంకట్, నిర్మాత వెంకట కృష్ణ పాల్గొన్నారు.





## శ్రీ ఐశ్వర్య లక్ష్మి మూవీస్ కొత్త చిత్రం ప్రారంభం

ఎస్ఆర్ కళ్యాణమండపం‘ చిత్రంతో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి దర్శకుడిగా ప్రతిభ చాటుకున్న డైరెక్టర్ శ్రీధర్ గాదె మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. శ్రీ ఐశ్వర్య లక్ష్మి మూవీస్ బ్యానర్ పై ఆది సాయి కుమార్ తో చుట్టాలబ్బాయ్ వంటి ఫ్యామిలీ మూవీ, ఆనంద్ దేవరకొండతో ‘హైవే‘ నిర్మించిన ప్రొడ్యూసర్ వెంకట్ తలారి తమ ప్రొడక్షన్ నెం.3గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ‘కమిటీ కుర్రోళ్లు‘ మూవీ ఫేమ్ ఈశ్వర్ రాచి రాజు హీరోగా నటిస్తుండగా, నందిత, లిఖిత హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. పూజిత పొన్నాడ, సింధు కాసారం ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సోమవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకులు కోదండ రామిరెడ్డి క్లాప్ ఇచ్చి, దర్శక నిర్మాతలకు స్క్రిప్ట్ అందజేశారు. దర్శకుడు వీరభద్రం చౌదరి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని డైరెక్టర్ కోదండ రామిరెడ్డి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈశ్వర్ రాచి రాజు, నందిత, లిఖిత, పూజిత పొన్నాడ, సింధు కాసారం, సురేష్ గురు, రాయల్ శ్రీ, మట్టా శివకుమార్, విహా దీకొండ, సునీత మనోహర్, అమ్మ రామచంద్రయ్య, తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విప్లవ్.ఎన్, యాక్షన్ దిలీప్, ఎడిటింగ్ శ్రీధర్, వి.బి.జె, మ్యూజిక్ సాయి కార్తీక్, డీవోపీ సతీష్ రెడ్డి మాసం.

## బాలకృష్ణ కొడుకుతో మైత్రీ మూవీ చిత్రం



నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ తేజ తెలుగు చిత్రసీమలో తన తొలి అడుగు వేయడానికి సిద్ధమయ్యారు. తన డెబ్యూ కోసం సరైన కథను ఎంచుకునేందుకు మోక్షజ్ఞ కావాల్సిన సమయం తీసుకున్నారు. పలు కథలను విన్న తర్వాత తనకు నచ్చిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం మెగా స్టార్ చిరంజీవి ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం ‘విశ్వంభర’ చేస్తున్న దర్శకుడు వశిష్ఠ ఈ కథను సిద్ధం చేశారు. ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందులోనూ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనుండటంతో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. చిత్ర బృందం బాలకృష్ణ, మోక్షజ్ఞలను కలుసుకుని, యంగ్ లయన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొన్ని స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ స్టిల్స్ మోక్షజ్ఞ స్టైలిష్‌గా, ఫిట్‌గా, చాలా హ్యాండ్సమ్ కనిపించడం అందరినీ ఆకట్టుకుంది. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు మోక్షజ్ఞ ఇప్పటికే ఇంటెన్స్‌గా ప్రిపేర్ అయ్యారు. కమర్షియల్ హీరోకు అన్ని అంశాల్లో శిక్షణ తీసుకుంటూ ఫిజికాలిటీ, పెర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మిగతా ఇతర నటీనటులు, టెక్నికల్ టీం వివరాలని మేకర్స్ వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్.




## రాష్ట్ర మహాసభలు

(మొదటి పేజీ తరువాయి)

రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేసేందుకు ఈ మహాసభల వేదికగా ఎఐవైఎఫ్ సమర శంఖారావం పూరించనుంది. మహాసభల నిర్వహణతో యాదగిరిగుట్ట పట్టణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. గుండ్లపల్లి నుంచి మల్లాపురం రోడ్డు వరకు ప్రధాన రహదారులన్నీ తోరణాలు, ఎఐవైఎఫ్ జెండాలు, భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలతో ముస్తాబయ్యాయి. ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్రలు యాదగిరిగుట్టలోనే దగ్గర ఉండి మహాసభల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా, జాతీయ ప్రధాన కార్యదర్శి సుఖ్జిందర్ మహేశ్వరి, సిఇపై జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , ప్రముఖ కవి వాగ్గేయకారుడు సుద్దాల అశోక్ తేజ తదితరులు ప్రముఖులు ప్రసంగించనున్నారు.

**నేడు భారీ బహిరంగ సభ :**

మహాసభల సందర్భంగా యాదగిరిగుట్ట బస్టాండ వద్ద వేలాది మంది యువతతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎఐవైఎఫ్ జాతీయ నాయకులు తదితరులు ప్రసంగించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో యాదగిరిగుట్టకు తరలి వచ్చి మంగళవారం నిర్వహించునున్న ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర పిలుపునిచ్చారు.

**సురవరం సుధాకర్ రెడ్డి హాల్ లో 9, 10 ప్రతినిధుల సభ :**

ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ప్రతినిధుల సభకు రాష్ట్రవ్యాప్తంగా 300వందల మంది యువ ప్రతినిధులు తరలిరానున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలోని సురవరం సుధాకర్ రెడ్డి హాల్లో ఈ మహాసభలను జాతీయ ప్రధాన కార్యదర్శి సుఖేంధర్ మహేశరీ ప్రారంభిస్తారు. మహాసభ ప్రతినిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరుద్యోగ వ్యాపార విధానాలు, వైఫల్యాలపై ఈ వేదికగా విస్తృతంగా చర్చించి భావి ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నారు.ఈ ఏర్పాట్లలో ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐవైఎఫ్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు, కార్యదర్శి ప్రణయ్, కంబాల వెంకటేష్, సీపీఐ యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కళ్లేపల్లి మహేందర్, గాదేగాని మాణిక్యం, శెట్టి నర్సింహా, ఆనంతుల నర్సింహా, కంబాల నర్సింహా యువజన, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షోభం తీవ్రతరం

(మొదటి పేజీ తరువాయి)

ఎగురవేశారు. అమరవీరుల స్మారక స్తూపాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభకు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ యూసుఫ్ అధ్యక్షత వహించగా, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం ముఖ్యఅతిధి హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జీత్ కౌర్ మాట్లాడుతూ మోదీ పాలనలో లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, ప్రభుత్వ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు నిధులు కోత విధించారని ఆరోపించారు. కార్పొరేట్లకు, విదేశీ విశ్వవిద్యాలయాలకు ఉచిత భూములు ఇస్తూ, వారు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. దీనివల్ల సాధారణ, పేద కుటుంబాల పిల్లలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే తత్వాన్ని అణచివేయడానికే విద్యావంతులను అర్బన్ నక్సల్స్ అని ముద్ర వేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో దేశ సహజ వనరుల ఆధారంగా పరిశ్రమలు స్థాపించి, పేదరికాన్ని,నిరుద్యోగాన్ని నిర్మూలించాలని భావించగా, ప్రస్తుత ప్రభుత్వం జాతీయ ఆస్తులను అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్లకు, విదేశీ కంపెనీలకు కట్టబెడుతోందని మండిపడ్డారు. దేశంలోని కార్మికులలో మెజారిటీ కార్మికులు అసంఘటిత రంగంలోనే ఉన్నారని, వారికి కనీస వేతనాలు, సామాజిక భద్రత, పెన్షన్ సౌకర్యాలు లేవని తెలిపారు. ఆర్టీసీ వంటి రంగాల్లో ఉద్యోగులు 12 నుండి 14 గంటలు పని చేస్తున్నా కష్టాలు తీరడం లేదని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వ్యవస్థల వల్ల భద్రత కరువైందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు నిరసనగా నోయిడా, మనేసర్, గుర్గావ్ వంటి ప్రాంతాల్లో వీధిలోకి వచ్చిన కార్మికులపై కేసులు బనాయించి జైలుకు పంపడాని ఎఐటియుసి తీవ్రంగా ఖండించిందని పేర్కొన్నారు. కార్మికులందరూ ఏకమై తమ హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.


**మోదీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం : చాడ**

మహసభల చీఫ్ ప్యాట్రన్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి మూడు సార్లు అధికారంలోకి వచ్చిందని,కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేసేందుకు అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని, ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేయడానికి కార్పొరేటు దిగ్గజాలతో చేతులు కలుపుతున్న మోదీ ప్రభుత్వ విధానాలను వామపక్షాలు కార్మిక వర్గాలు చూస్తూ ఊరుకో బోవని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మార్పు కోసం బద్లావ్ జరూరి హై అనే నినాదంతో ఇటీవల ఢిల్లీలో సిపిఐ పెద్ద ఎత్తున సభ నిర్వహించిందని,శ్రమను నమ్ముకొని జీవిస్తున్న కార్మిక వర్గానికి కల్పతరంగా నిలిచేందుకు ఏఐటియూసి నాయకత్వం పనిచేయాలని, 106 సంవత్సరాలుగా అవిశ్రాంత, అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని భవిష్యత్‌లో కార్మిక వర్గానికి అండగా ఉంటామని వెంకటరెడ్డి తెలిపారు.



**లేబర్ కోడ్‌ల రద్దుకు ఐక్యపోరాటాలు : పాలడుగు భాస్కర్**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాసే విధంగా వ్యవహరిస్తుందని సి.ఐ.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదరి పాలడుగు భాస్కర్ ధ్వజమెత్తారు. కార్మికులకు సంబంధించిన చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో తీసుకువచ్చారని, కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ లేబర్ కోడ్లను తిప్పి కొట్టాలంటే ఐక్య పోరాటాలతోనే సాధ్యమవుతుందని అందుకు కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలని, భిన్నాభిప్రాయాలు ఏమున్నా పక్కన పెట్టి రాబోయే రోజుల్లో ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని, ఐక్య పోరాటాలతోనే లేబర్ కోడ్ లను తిప్పి నక్కి కొట్టగలమని అన్నారు. అలాంటి కార్యాచరణని ఈ కరీంనగర్ గడ్డ మీద ఏఐటీయూసీ మహాసభలు ఖరారు చేయాలని, చేసినటువంటి ఐక్య కార్యాచరణకి మేము మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు.




**విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవాలి : వెంకటసుబ్బయ్య**

‘విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు’ అని సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీని ఈరోజు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడానికి కేంద్ర ప్రభు త్వం, నిర్మలా సీతారామన్, మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఆరోజు 32 మంది కమ్యూనిస్టు పార్టీ ఎంపీలు రాజీనామాలు చేసి, 32 మంది ప్రాణ బలిదానాలతో, త్యాగాలతో సాధించుకున్న వి శాఖ ఉక్కు ఫ్యాక్టరీని అప్పనంగా ప్రైవేట్ వ్యక్తులకు, ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఏఐటీయూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య విమర్శించారు. ఎపిలో చంద్రబాబు నాయుడు, ఇక్కడ రేవంత్ రెడ్డి పార్టీలే తేడా, వాళ్ల విధానాలంతా ఒకటేనని, కేంద్రం తీసుకు వచ్చిన లేబర్ కోడ్ లకు అనుగుణంగా 8 గంటల పని గంటలను 10 గంటలు పెంచుతూ అసెంబ్లీలో, చట్టసభల్లో తీర్మానం చేసి ఢిల్లీకి పంపించారని, అదే పద్ధతిలో ఇక్కడ ఉన్న రేవంత్ రెడ్డి కూడా 10 గంటల పనిని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



**కార్పొరేట్లకు అనుకూలంగా మోదీ పాలన : ఉపేందర్, హెఎంఎస్ నాయకుడు**

నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతాంగం మీద గండ్రగొడ్డలిలా ఉన్నటువంటి రైతాంగ చట్టాలను తీసుకొచ్చినప్పుడు, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల రైతులు పెద్ద ఎత్తున నిరవధికంగా పోరాడి ఆ చట్టాలను ఉపసంహరించుకునేలా చేశారని, కానీ కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను తీసివేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చి కార్మిక వర్గం మీద రుద్దుతున్నారని హెఎంఎస్ నాయకుడు ఉపేందర్ అన్నారు. కొన్ని రాష్ట్రాలు వాటి అమలును వ్యతిరేకించినప్పటికీ, మన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకించలేన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాను జాతీయం చేస్తే, ఇప్పుడు మోదీ ప్రభుత్వం మళ్లీ దానిని ప్రైవేటీకరించిందని, బ్యాంకింగ్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల విషయంలోనూ ఇదే తీరు కొనసాగుతోందన్నారు.



**మోదీ పాలనలో జీవన ప్రమాణాలు పడిపోతున్నాయ్ : కె. సూర్యం**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన దేశం జపాన్ దాటిపోతుందని చెబుతున్నారని, కానీ వాస్త వ పరిస్థితులు అందుకు భి న్నంగా ఉన్నయని అన్నా రు. జపాన్‌లో ఒక మనిషి సగటు తలసరి ఆదాయం రూ. 58 లక్షలు ఉందని, మన దేశంలో రూ. 2 లక్షలు అని చెబుతునప్పటికీ, కొన్ని రాష్ట్రాల్లో ఆ రూ.2 లక్షలు కూడా లేదని టియుసిఐ నేత కె.సూర్యం విమర్శించారు. అంగన్‌వాడీలకు, ఆశాలకు, గ్రామ పంచాయతీ కార్మికులకు రూ. 2 లక్షల ఆదాయం ఉందా అని ప్రశ్నించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కా ర్మిక ఉద్యమ చరిత్ర, జిల్లా భౌగోళిక పరిస్థితులు, జిల్లాలో కార్మిక సంఘాల నిర్మాణం,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర,రాష్ట్ర పాలకులు కార్మిక విధానాలు, భవిష్యత్తులో ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్మించబోయే కార్మిక ఉద్యమాలకు ఈ మహాసభ దిక్సూచిగా నిలవాలని,33 జిల్లాల ప్రతినిధులు బలమైన ప్రతిజ్ఞ బూని పోరాటాలకు సమరశంఖం పూరించాలని, మహాసభ నిర్వహించేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పంజాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మహాసభలలో జాతీయ నాయకుడు శ్రీకుమార్, ఆహ్వాన సంఘం ప్యాట్రన్ కలవేన శంకర్, ఎఐటియుసి రాష్ట్ర నిర్మాణ బాధ్యులు వి.ఎస్. బోస్,గౌరవాధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.నర్సింహా,ఉపాధ్యక్షు లు కె.యేసురత్నం, బి.చంద్రయ్య, పి.ప్రేమ్ పావని, రాష్ట్ర కార్యదర్శులు ఎన్.కరుణ కుమారి,ఎస్.విలాస్.సింగు నర్సింహ రావు, బి.వెంకటేష్,పల్లా దేవేందర్ రెడ్డి, టేకుమళ్ళ సమ్మయ్య, వై. ఒమ య్య, నారాటి ప్రసాద్,మేకల శ్రీనివాస్ రావు,ఓరుగంటి యాదయ్య, ఎం.డి.ఇమ్రాన్,సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com